THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204881
UNIVERSAL
LIBRARY

THE

Mohini Rukmangada Natakam

A TELUGU DRAMA IN FIVE ACTS.

COMPOSED BY

The Late D. KRISHNAMACHARLU.

"ANDHRA NATAKA PITHAMAHA"

First Grade Pleader, Bellary.

First Edition.

PUBLISHED BY

D. K. KRISHNAMACHARLU AND Sons

Printed at

Rama Vilas Press, Bellary.

1930

(All Rights Reserved for Publishing, Translating & Staging).

PRICE—RUPEE ONE.

శ్రీ

మోహినీరుక్మాంగద నాటకము.

—— :o: ——

ఇది

బళ్ళారిలోనున్న డిస్ట్రిక్టుకోర్టు వకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము-రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవలన ప్రకటింపబడియె.

మొదటి కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1920

(All Rights Reserved for Publishing, Translating & Staging)

[క్రయము రూ. 1-0-0.]

All Rights Reserved.

This book is registered under the Copyright Act 1912. Copyright by D. K. Krishnamacharlu & Bros., Bellary. This book is fully protected by an Indian and foreign Copyright. No one will be permitted to reproduce this book in whole or in part or translate it into any other language or stage it without permission or offer it for sale. A substantial copy of words ideas contained herein constitutes an infringement of a Copyright and notice is hereby given that a suit will be filed in every case of infringement.

ఈపుస్తకము 1912వ సం॥ కాఫీరైటు ఆక్టుప్రకారం రిజిష్టరుచేయబడినది. బళ్ళారి ధ॥ కె. కృష్ణమాచార్యులవారి తమ్ములు కాఫీరైటు హక్కుదార్లు. ఈపుస్తకము ఇండియా కాఫీరైటుచేతను పరకీయమైన కాఫీరైటుచేతను సురక్షితమైనది. ఎవరుగాని యీపుస్తకము సంపూర్ణముగాంగాని యిందొకభాగముగాని తాము వేఱుప్రకటించుటకును, మఱియు నొకభాషయందు భాషాంతరీకరించి క్రయమునకిచ్చుటకును, తాము వుత్తరవులేకనే ప్రదర్శించుటకును, హక్కుయివ్వబడదు. ఇందుగల పదములుగాని భాగములుగాని, ఏమాత్రమైన కాఫీచేసినయెడల అది కాఫీరైటు నుల్లంఘించినట్లగు అట్టివారు దావాకు పాత్రులగుదురు.

ధ॥ కె. కృష్ణమాచార్యులు,
కాఫీరైటు హక్కుదారుఁడు.

పీఠిక.

ఇదివఱకు లోకులెఱింగిన రుక్మాంగద చరిత్రమునందలి సంవిధానమునకును దీనికిని జాలవ్యత్యాసము గలదు. సంవిధానమున నీవ్యత్యాసము గల్పించినందులకు గ్రంథకర్త గారే కారణముల నుడివియున్నారు. ప్రప్రథమమున నీనాటకము ప్రదర్శింపఁబడి నప్పుడీక్రింది విధమున నాచార్యులవారే కరపత్రములయందుఁ బ్రకటించియుండిరి.

సాధారణముగ రుక్మాంగద నాటకమునాడని నాటక సంఘములే లేవు. కథయు జనులకంతయు దెలిసినదే. అయిన నందలి సంవిధానము మాత్రము కొంచెము చింతనీయము. రుక్మాంగదు నేకాదశీ వ్రతప్రభావమున జీవాత్మలంతయు వైకుంఠము నకు పోవను ప్రారంభించి యమలోకమున నరకములు శూన్యములుకాగా యముడు నారదునితో కన్నులకు నీళ్లుపెట్టుకొని యేడ్చినది చాలక బ్రహ్మతో మొరబెట్టుకొని తన యమాధికారమునకు 'రాజీనామా' యిచ్చెదనని గోడు చెప్పకొనఁగా బ్రహ్మ మిక్కిలి వ్యసనపడి ఈ వ్రతము భంగము చేయుటకు మోహినియను కన్యకను పుట్టించి వ్రతము చెఱచెనని కథ. ఇదియే పలువిధములుగా నాటకకర్తలామోదించియున్నారు. నాటక కర్తలకు కథలోని బీజము మాత్రము వదలక స్వారస్యము కొరకు సంవిధానము కొఱకు కథను మనసునకు వచ్చినంత మార్చుటకు స్వాతంత్ర్యముకలదు. ఈ కథలో తననరకము లకు జీవులు రాకపోయినంతనే కన్నీరుమున్నీరుగా నేడ్వవలసినంత యముని తాత లార్జించినంత గంటేమిపోయెనో? యముడు మొత్తుకొన్నంతనే నిష్పక్షపాత సృష్టి కర్తయగు బ్రహ్మకు రుక్మాంగదు సద్వ్రతము చెఱుప వలసినంత కార్పణ్యము పుట్టుటకు కారణమేమో—అంగకు ఒక స్త్రీపుట్టి రుక్మాంగదునియెడల మోహము లేక మోహించి మోసగించి క్రూరకృత్యముల చేయింప నుద్యమించిన యా నారీతిలక ప్రభావమెట్టిది గనో యుక్తిశాలురందరును నూహింపవచ్చును. ఈనాటకమునగల సంవిధానము మార్పున కీక్రిందిపద్యము మాత్రమే చాలును బ్రహ్మ యమునితో ముచ్చటించుచు "నీకేమైనఁ గొదవగా నున్నదియా" యని యడుగఁగా—

సీ. "సతతంబుసంగీతసాహిత్యవిద్యల గౌరవించుటకేన కాశమబ్బె
నతిశయంబుగమిత్రతతులతోడ వినోద గోష్ఠినుండుటకనుకూలమయ్యె
నెమ్మదిఁగడుభక్తినిండారమిముఁబోలు పెద్దలదర్శింప వేళగలిగె
నరుదారురీతిగా హరినామకీర్తనల్ దమిదీఱ సేయంగసమయమొదవె

నరసిచూడంగరుక్మాంగదావనీశు
సలలితైకాదశీవ్రతసత్ఫలంబు
నాకుమోదంబునకుఁగారణంబుగాక
వారిజాసన! కొదవకుఁగారణంబె".

మల్లనామాత్యకృత రుక్మాంగద చరిత్రమునందలి మనోహర పద్యములు పెక్కు లిందుఁ జేకొనఁబడియున్నవి.

మోహినీరుక్మాంగదనాటకము.

—: కథాసంగ్రహము :—

ప్రథమాఙ్కము.

రం. 1. అజామిళుని చరిత్రము నారదునివలన విని రుక్మాంగదుడు ఏకాదశీ వ్రతము పట్టుట.

రం. 2. ఏకాదశీ వ్రతమును గురించిన ముఖ్యప్రకటన.

రం. 3 పిచ్చిల వలాహకులను నిరువురు సత్రధర్మకర్తలు. పంచాపకేశ శాస్త్రియును మధుర వైపునుండి వచ్చిన యధికారిచే బలవంతపు ఏకాదశి చేయించుట.

ద్వితీయాఙ్కము.

రం 1 యమునకు విరామముగా వైద్యనాథుడను గంధర్వునితో చదరంగమాడుట. వారిసంభాషణము.

రం. 2. నందనవనములో రంభాదులయిన యప్సరసల సంగీత వినోదము. అసందర్భములైన విఘ్నములు.

రం 3. యమ బ్రహ్మల సంవాదము. విష్ణు సేనాధిపుడగు విష్వక్సేనుడు వచ్చి వైకుంఠమును వృద్ధిచేసుకొనుమని చెప్పుట. అప్సరసల మొఱ.

తృతీయాఙ్కము.

రం 1 రుక్మాంగదుని భార్య సంధ్యావళి గర్భముతోనుండుట. ఇష్టకామేశ ప్రభావమున నాయమ జాడ్యము నివర్తించియుండినందున శివస్తుతి.

రం 2 అప్సరసల నిర్ధారణము.

రం. 3 రుక్మాంగదు హరికథా కాలక్షేపము. మోహిని యత్యధిక మోహము. (మనోహరరంగము)

చతుర్థాఙ్కము.

రం 1 వింధ్యపర్వతములో నిష్టకామేశాలయము. మోహిని గానము. రుక్మాంగదు మోహము (శృంగార రసప్రధానమైన రంగము). శివలింగము నుభయులు స్తుతించుట

రం. 2 రుక్మాంగదు భార్యల యాలోచన. వారి నిర్ధారణము. మోహినీ సంధ్యావళుల స్నేహము (పాతివ్రత్యమును ప్రకటించు ధీరరంగము).

పఞ్చమాఙ్కము.

రం. 1 రంభాదుల యాగ్రహము. మోహిని పశ్చాత్తాపము

రం. 2. రుక్మాంగదు నేకాదశీ నియమువలని దుఃఖము. మోహినీ క్రూరకృత్యము. ధర్మాంగదుని మనోదార్ఢ్యము. శ్రీవిష్ణు నాగమనము. స్తవము.

—: మంగళం ఉత్తరరంగము :—

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

—:0:—

ప్రథమాంకము-ప్రసంగరంగము.

—0—

[ప్ర: రుక్మాంగదుఁడు. మంత్రి బలసేనుఁడు. పండితులు.]

(పండితులు శాస్త్రప్రసంగము చేయుదురు.)

రుక్మా—పండితోత్తములారా! మీశాస్త్రసంవాదము మమ్మెల్లర నానందమగ్నులఁగాఁ గావించె. ఇప్పటికిఁ గడుంగడు సంతోషమయ్యె. ఇఁక విరమింపుఁడు. సేవకా! ఈపత్రిక కోశాధ్యక్షునియొద్దకుఁ గొనిపోయి యీపండితోత్తములకు బహుమతు లిప్పింపుము.

(పైన మృదంగధ్వానము. సంగీతరవము. వీణానిస్వనము వినిపించును.)

రుక్మా—ఆహా! ఏమి యీ మనోహరగీతము! కిన్నరగానమున్నట్టులున్నదే! ఎన్నఁడు విని యుండము.

[ప్ర: నారదుఁడు.]

రుక్మా—(నారదునకు నమస్కరించి యుచితాసనమునఁ గూర్చుండఁ జేయును).

నార—రుక్మాంగద రాజేంద్రా! నీకు సుఖము గలుగుఁగాక ?

రుక్మా—మునిశ్రేష్ఠులారా! మీరాక నన్నెంతయు ధన్యుఁ గావించె. కృతార్థుఁడ నైతిని. మునీంద్రా! ఇప్పటికిఁ గొంతసేపటికి యుండు నాకాశమార్గమున నెన్నఁడు వినని మనోహరగానము వినిపించె. ఆగాన మెంతయు వర్ణింపవచ్చును. అదియేమి గంధర్వగానమా? కిన్నరగీతమా? నాకానతీయ వేఁడువాఁడ.

నార—నరేశా! అయ్యది నే వచ్చియుండి నినుదర్శించుకొని పోవు కుతూహలమున నేనిక్కడకు నే నేతెంచితిని. అదియొక చిత్రకథ. కన్యాకుబ్జపురిలోనున్న యామా ముకుందుఁడను బ్రాహ్మణుని కథ వినియున్నావుగదా?

రుక్మా—అహా! వినియున్నాను. అతఁడు కులముచెడెననియుఁ ద్రోవలుదోఁచి గుఱుతింపఁబడి శిక్షితుఁడైవచ్చి, మఱల దొంగలలోఁ జేరుకొని చౌర్యముఁగావించి యధికహింస యొనర్చుచు నారాజ్యమునకే వచ్చియున్నాఁడని మా యారక్షకుల యెఱుకకు వచ్చియున్నందున, నేను నందునకుఁ దగినభంగి రక్షణములొనర్ప నియమించియున్నాను. అదిప్పుడేల ?

నార—అయ్యో! అదియొక పెద్దకథ. అయ్యజామిళునిఁ బోలిన పుణ్యవంతుఁడేకలుగఁడు. అతఁడు మరణముఁజెందినవేళ యమలోకమునకుఁ గొనిపోవలయునని యముఁడును దూతలును, విష్ణువును, సముకట్టివచ్చి యెట్టకేలకు భార్యతో నతని విష్ణులోకమునకేఁ గొనిపోయిరి. ఆకాలమున సంభవించిన కిన్నరగీతము, గంధర్వగానము, నప్సరో నాట్యమును, దేవదుందుభిధ్వానమును అవియే నీవువినినవి.

రుక్మా—అహా! ఏమిచిత్రము ? ఎంతయో పాపాత్ముఁడని యెంచఁబడు నయ్యజామిళునకు విష్ణులోకప్రాప్తియా ? ఇదియెట్లు సంఘటిల్లు ? అతఁడొనర్చిన మహాపుణ్యమదియేమి ?

నార—ధరారమణా! అతనిపూర్వజన్మపాపఫలమువలన నతనికి మహాపాపుఁడని దుష్కీర్తి గలిగెఁగాక, యతనిఁబోలిన నిర్మలమానసులు లభించుటరుదు. అదిగాక యెట్టిపాపము లెన్ని యొనర్చియుండినను, దనయంత్యకాలమందొనర్చిన పుణ్యమువలన సర్వపాపములు కొట్టువడిపోయె.

రుక్మా—మునీంద్రా! అదియేమిపుణ్యము ?

నార—ఎనలేని పుణ్యకార్యము మరణపువేళఁ బూర్ణవ్రతంబుగ, నేకాదశీవ్రతము సలిపి ప్రాణోత్క్రమణసమయమున, నారాయణస్మరణ యొనర్చినాఁడు.

రుక్మా—మునికులతిలకా! నీమాటలవలన నిన్ను మఱల మఱల నడుగవలయునని యెంతయో కుతూహలంబు గలిగెడు. మేమందఱము నేకాదశినాఁ డుపవాసము చేయుచున్నారమేకదా ? ఆయజామిళుఁడొనర్చిన వ్రతవిశేషమేమి ? అనుగ్రహించి యానతిమ్ము.

నార—రాజేంద్రా! ఆయేకాదశీవ్రత మహాత్మ్యమింతని వర్ణింపసాధ్యమా ?

సీ. పుణ్యమూర్తులలోనఁ బురుషోత్తముఁడువోలె
గ్రహములలో దివాకరుఁడువోలె
నంభోనిధులలోన నమృతార్ణవమువోలె
నగములలో మేరునగమువోలె

నాశ్రమంబులలోఁ గృహస్థాశ్రమము వోలెఁ
దరువులలోఁ గల్పతరువు వోలె
నధికదానములలో నన్నదానము వోలె
మణులలోఁ గౌస్తుభమణియుఁ బోలె

తే. గీ. స్వర్గమున భూమియందు రసాతలమునఁ
బతియొనర్పఁగరానిసద్వ్రతము సకల
మంగళాస్పద మఖిలసంపత్కరంబు
క్షితితలేశ్వర! యేకాదశీవ్రతంబు.

అట్టి యేకాదశీవ్రతాచరణమున విధానములు వేలువేలుగా నున్నవి. ఏమనగా.

సీ. దశమినాఁ డేకభుక్తము చేసి మరునాఁడ
హోరాత్రములు భక్తి నుపవసించి
హరిమందిరమున జాగరమొప్పఁ గావించి
వేఁగినద్వాదశీవేళయందు
విప్రోత్తములకు షడ్విధరసోపేతంబు
గా భుజింపఁగఁ బెట్టి కనకనిష్క
తతులు దక్షిణ లిచ్చి తదనంతరము సుహృ
జ్జనులతో నాముషష్ఠాద్రశాక

గీ. విరహితంబుగఁ బారణ వేడ్కఁ జేసి
నిద్ర దివమెల్ల వర్జించి నియమపరత
మాపు భుక్త్యంగనాసంగములు మాని
యుచితగతి నుండుటది యుత్తమోత్తమంబు

ఇది సంపూర్ణమగు నేకాదశీవ్రతము. దీనివలన సర్వపాపములు నశించు. మహాక్షేత్ర దర్శనపుణ్యము లెన్నియో లభించు.

రుక్మాం—మునీంద్రా! ఈదినమె సుదినము. నీవలన నీపుణ్యకథ నాలింపఁగలిగె. అటా మిఁకఁ దేకాదశీవ్రతము సలిపెనంటివే యున్నిసంవత్సరములు లద్వ్రతవిధానము జరుపుచుండెనే? చోరులలోఁ గలసి జాతినీతు లుజ్జగించియున్నవాని కీవ్రతమెట్లు పట్టు పడియే? ఇదియంతయు నుల్లాసముగ విను కుతూహలము నాకుఁ బొడమెను.

నార—రాజేంద్రా! అయ్యాజామిళుండు నియమముగా వ్రతము నుపాసించినవాఁడు కాఁడు. వ్రతోద్దేశము నతనికి నుండలేదు. అయినఁ ఫలమాత్రము కలకాలము వ్రతము ననుసరించి జరుపువారికంటె నెక్కుడుగా లభించినది

రుక్మా—ఆహా! ఇదేమాశ్చర్యము. నిరుద్దేశముగ నతఁడు వ్రతమెట్లుసలిపెను? ఫల మెట్లుగలిగెను? నిందలిరహస్యము నానతిండు.

నార—రాజచంద్రా! ఇప్పుడు నీరాజ్యము చుట్టుపట్టుననున్న రాజ్యముల బాధించుచు మీరును భయము నుప్పతిల్లఁజేయు నాఘుమారిగాద్య మతనికి సోఁకినందున దశమి నాఁడు రాత్రియు నేకాదశినాఁడహోరాత్రములును, నతనికి భోజనము లేదయ్యె. ద్వాదశినాఁ డుదయముననుఁగే ఎంత నాయుస్మాఁణ యొనర్చుచు నసువు బోవె. ఇదియే యాతఁడొనర్చినవ్రతము

రుక్మా—మునీంద్రా! ఏమి చిత్రచరిత్రము వచించితివి. జామ్యుఁడులన వాఁ డుపవాస మున్నంతనే, వ్రతాచరణఫలము లభించునను టచ్చెరువుగదా! దీని రహస్యమెల్ల సవిస్తరముగ వినఁగోరెద

నార—ధరణీవరా! ఇందు రహస్యమేమున్నది. ఆవ్రతవిధానమేయిట్లు.

సీ. హరికార్యభారసంభ్రమమునఁ బెంగకున్నైన
వాఁడుపలేకైన నడుచున్నైన
భామినీవిరహసంప్రాప్తిఁ గొంటైన
వనవనాశ్యాకియైన నలుకనైన
వ్యాధినాయాసనాయద్ది సమిత్రంబునందైన
వ్యసనంబునందైన నకటున్నైన
దొంగలబాలచేపీడ తగిలియుంటైనఁ
గయ్యంబుకోపుకైనఁ గలవునైన

గీ. నంనుహరివాసరమునాఁడహర్నిశంబు
చాలనిష్కోపవాసంబు సంభవించె
నేని యాపుణ్యనరుఁగల్గు సిద్ధమై త
నర్చు శ్రీహరివైకుంఠనగరసుఖము.

రుక్మా—ఆహా! యతీంద్రా! నీయనుగ్రహమువలన నాకెంతయు జ్ఞానోదయముగలిగె. నాకును నావ్రతము సమ్మోదయుక్తముగ నాచరించు కుతూహలముపొడమె. ఆయజామిళుని చరిత్ర మింకను సవిస్తరముగా నాకఱ్ఞింప నుత్సాహమును జనించె.

నార—నాకేంద్రా! ఆయాగామినీ చరిత్రమంతయు సవిస్తరము నింకొకసారి వచించెదు.
ఇప్పటికి వేళయ్యెనది నీకు మంగళము కానిమ్ము నేనుపోయెదను

రుక్మా—ఉ॥ ధన్యుడనైతి మీకృపకుఁ బాత్రుడనైతిని సమస్తరాజరా
జన్యులలోన ధర్మగుణశాస్త్రవిశిష్టుల నెల్లవారికిన్
మాన్యుఁడనైతి మీరు బహుమానముతో నిటు వేగుదెంచి సా
మాన్యులకిట్టి భాగ్యమహిమల్ సమకూరునె మౌనిచంద్రమా.

కం. నారదగాంధర్వులితరు ల
వారిజభవాద్యులెఱుఁగ గానని వరతే
నారాయణుపదపద్మన్
పారాయణముఁ జేయుము నృపతి పాలకవరా.

(నమస్కరించును).

నార—ఐశ్వర్యమస్తు. (నిష్క్రమించును).

రుక్మా—మంత్రిసింహుఁడా! వింటివే యీనారద మహర్షి చూపిన యేకాదశీ వ్రతమహాత్మ్యము! భక్తులకైన, మోక్షకాములకైన వెలయునట్టి వ్రతరాజం డేము, నిక్కముగ మానవులు యాత్మకతో నిది యాచరింపలేకయున్నారము నేఁడే యెల్ల వారికి నేమనమువార్తయుండు నా యాజ్ఞయనుచున్న, నగరమందు జనపదములకెల్లఁ బంపి యేకాదశీవ్రతము నాచరింపవలయునని చెప్ప చాటింపఁ బంపుము. ఈ వ్రతాచరణమునఁ బ్రక్రియ్య జనులెవ్వరైన నతిక్రమించిన వారికి శిక్షయగునని యెల్లఁ జెప్పుడు. బలవంతముననైన సమస్తజనులకు నీవ్రతము గలుగఁజేయుట విహితము కావున వైకుంఠనగరలోకము నా యాదివిష్ణుపదపంకజముల సేవించి సుదర్శనప్రాప్తియను కష్టంచి యే తద్వ్రతాచరణము బలవంతమునైన నెల్లవారలును ఎల్లవారికిని మొదట నొక్కింత కష్టముగానుండినను, సభ్యసనవశమున నీమార్గము సంతోషమున నవలంబింతురు.

మంత్రి—భాగ్యము. రా॥ రాజా! ఇప్పుడే యన్ని యూళ్లకును భటుల్ని వేగముఁ బంపెద.

(నిష్క్రమింతురు.)

———:O:———

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

———:o:———

వీధి.

[ప్ర: రాజసేవకుఁడు (బండిపై నగారవాయించుచు నొకభటునితో) కాగితముచేపట్టి.]

సేవక—ఇదిగో! జనులారా! రుక్మాంగద మహారాజుసభకు ననుగ్రహించి విచ్చేసియున్న మహామహులగు నారద ఋషివర్యులు వ్రతములలోనెల్లఁ బ్రతిలేనిదై యేకాదశీవ్రతము రాజిల్లుననియు నాదివిష్ణులోకనిశ్రేణి యనియు మోక్షసౌఖ్యపేటిక యనియు భవసన్నిపాతబ్రహ్మాస్త్ర మనియుఁ బెక్కువిధముల శ్లాఘించినందున రాజుగారు యోచించి సర్వజనులకు క్షేమమును నాముష్మిక సత్ఫలమును నొదవుటకై తా మొక్కరేకాక తమరాష్ట్రమునఁజేరిన యెల్లజనులు తద్వ్రత సంపూర్ణాచరణము పాటింపవలయునని యాజ్ఞయిచ్చియున్నారు. ఎల్లవారును చాతుర్వర్ణ్యభక్తివర్జితముగా నేకాదశీవ్రతము సల్పవలయు. దశమినాఁ డభ్యంగనము చేసికొని రాత్రిభోజనము మాని యేకాదశిశుద్ధోపవాసము చేసి రాత్రియంతయు శ్రీహరినిలయమున జాగర మొనర్చి ద్వాదశినాఁడుదయమునకే పారణమొనర్చి యారాత్రి మఱల భోజనమును స్త్రీపురుషసంగమునుమాని వ్రతాచరణ మొనర్పవలయునట్లును నిందులకుఁదప్పినవారు శిక్షార్హులగునట్లును, రాజుగారు గట్టికట్టడ మొనర్చియున్నారు. తమరాష్ట్రజనులు విధేయులై పరమరాజ భక్తిపరులై యున్నకారణమున శిక్షవలని యేభయము లేకయే మనఃపూర్తిగ భక్తిమై తమయాజ్ఞనెఱవేర్తురని రాజుగారు మిక్కిలి విశ్వసించి యున్నను విధికొఱకై యాశిక్షమాట వచింపఁబడియున్నది.

సీ. అభ్యంజనస్నానమాచరించి దశమి
నిలనొక్కపొద్దుండవలయుసుండి
హరివాసరము నిరాహారులై జాగర
మొలమిమైనిశిఁజేయవలయుసుండి
ద్వాదశి విప్రసంతర్పణం బొనరించి
యెలమిపారణ సేయవలయుసుండి
తద్దినంబెల్లనిద్రయు రాత్రియన్నంబు
వర్జించి యుండఁగావలయుసుండి

గీ. అందఱికిదేవిధంబు రాజాజ్ఞనుండి
నవ్యకై వల్యఫలసాధనంబుసుండి
తప్పఁగారాదు తప్పినఁ దప్పు సుండి
ఆదినారాయణునకు ప్రియంబుసుండి.

(నగారవాయించుచు నిష్క్రమించును),

(యవనికదిగజాఱును).

———:o:———

ప్రథమాఙ్కము-తృతీయరంగము.

———:o:———

సత్రము. (సత్రము కావలివారిరువురుందురు).

[ప్ర: పిచ్ఛిలుఁడు, వలాహకుఁడు.]

పిచ్ఛిల—వలాహకా! ఈరాత్రి కేశవాలయమున గంగావతరణ కథ కాలక్షేపమఁటనే వినలేదా? శోభనాచార్యులను భాగవతుఁడు మాళవమునుండి వచ్చియున్నాఁడఁట, మిక్కిలి గొప్పవాఁడఁట ?

వలాహ—పిచ్ఛిలా! నేనటు వినలేదే మురభంజనోపాఖ్యానము కాలక్షేపము చేయుదురని వింటినే.

పిచ్ఛిలా—అదియెక్కడ ?

వలాహ—కేశవాలయమునందో లేక పద్మనాభదేవాలయముననో చక్కఁగాఁదెలియదు.

[ప్ర: పథశ్రాంతియైన పంచాపకేశుఁడను నధికారి-చంటిబిడ్డతో,
నతనిభార్య కుముదాంబ-జలంధరుఁ డను సేవకుఁడు.]

అందఱు—(సత్రమున నాయాసమున వచ్చి కూరుచుండుదురు).

పిచ్ఛిల—అయ్యా! మీరెవరు ?

పంచా—ఇదిసత్రమేకదా ?

పిచ్ఛిల—ఆవు! ధర్మసత్రమే. మీరెక్కడనుండి వచ్చినారు? ఎక్కడకుఁ బోవుచున్నారు ?

పంచా—అయ్యా మాది బహుదూరదేశము. దక్షిణ మధురవైపున నుండు వారము. కాశీయాత్రకై వచ్చియున్నారము.

పిచ్చిల—సంతోషము. ఆప్రక్కన రెండుగదులున్నవి అక్కడ మీవస్తువులుంచుకొనుఁడు

(బిడ్డయేడ్చును.)

పంచా—అయ్యా! ఇక్కడ బిడ్డకుఁ బాలెక్కడనైనఁ జిక్కునా?

పిచ్చిల—అయ్యా! ఈనాఁ డామాటాడకుము

పంచా—అదియేమి! ఈనగరపాలు దొరకవా?

పిచ్చిల—తృణజలసమృద్ధి గలిగి యనేక గోధనముచే రాజిల్లుచున్న యీరాజ్యమునఁ బాలకేమి తక్కువ? ఈసత్రముననే బాటసారుల యుపయోగముకొఱకు నిరువది పిదుకుటావులుగలవు.

పంచా—అట్లయిన పాలు లేవంటివేల?

పిచ్చిల—పాలు లేవని యెవరుచెప్పిరి? ఈనాఁడు పాలీఁబడవనియంటిని.

పంచా—అదియేమి?

పిచ్చిల—ఈనాఁ డేకాదశియనుట తెలియదా?

పంచా—ఏకాదశియైన?

పిచ్చిల—అట్లడిగెద వేమి? చిన్నబిడ్డలు మొదలుకొని యేకాదశి నిరాహారమే చేయవలయు

పంచా—ఇదియేమి యసాధ్యమే! ప్రణతార్తిహరా! యీవస్తువులన్నియు నాగదిలో నుంచి యూరిలోనికిఁబోయి యెందైన నిన్ని పాలు తీసుకొనిరమ్ము.

ప్రణత—చిత్తము. (అని పిచ్చిలునితో) అయ్యా! వీరు మధురలో న్యాయాధికారి. పంచాపకేశ శాస్త్రియని పేరు. గొప్పయింటితనము. భార్యతో బిడ్డతో వచ్చియున్నారు నెలకు రెండువేల నిష్కములు వేతనము. ఎక్కడనైన నిన్ని పాలు తెప్పించి యిమ్ము రొక్కము కావలసియున్న నిచ్చెదను.

పిచ్చి—నీకేమి పిచ్చిపట్టెనా. సర్వజనులు నేకాదశి చేయవలయునని రాజాజ్ఞ యున్నది రాజునాజ్ఞ యట్లుండఁగా దైవమునాజ్ఞయు మాకట్టిదయేయగు. నీవు రొక్కమిచ్చినను నేమిచ్చినను పాలేకాదు వంటకుఁ బదార్థములైనను నేఁడు చిక్కవు. (బాలుఁడేడ్చును.)

పంచా—ఏడవకు నాయనా! యేమనెదు సప్తఋషీ! సప్తఋషీ (అనియూరార్చును) (పిచ్చిలునితో) ఇదియేమి న్యాయమయ్యా! యీయూరిలో బిడ్డకుఁ బాలివ్వరన్న బిడ్డలు చచ్చిపోవరా?

పిచ్చిల—అయ్యో! శాస్త్రిగారూ! ఇంతేనా మీ ధర్మశ్రవణము. ఒకనాఁటి కూడు లేమికే మృతిజెందఁగలరా! మృతిజెందెదరో యేకాదశీమరణము. అదిలంఘించుట కెంత పుణ్యముండవలయు.

పంచా—ఛీ! యేమిమాటాడెదవు ఆమాటనకుము ప్రణతార్తిహరా! లెమ్ము పోయి రమ్ము. కావలసిన పదార్థములన్నియుఁ దీసుకొనిరమ్ము వంటచేసికొందము.

పిచ్ఛిల—నీకుచెప్పువాఁడేమి బుద్ధిలేనివాఁడా? ఒక్కపదార్థమును నీయూరిలో నీనాఁడు దొరకదు. కొంచెము నాలుగుగడియలు ప్రాణము బిగఁబట్టుకొనుఁడు. తెల్లవాఱియు వాఱకముందే యమూల్యభక్ష్యములతో వంట కాఁగలదు. మీరువలదన్నను విడువక పిలుచుకొనిపోయి యారగింపఁ బెట్టెదరు. ఒక్కనాఁటికే ప్రాణము పోవునా?

పంచా—అయ్యా! ఈయుపదేశము నిన్నేమియు నడుగలేదు. పోవరా! ప్రణతార్తిహరా! (ప్రణతార్తిహరుఁడు నిష్క్ర)

పంచా—అయ్యా! ఆమూల వంటచేసుకొనవచ్చునా?

పిచ్ఛిల—నీగుడులలోనే వంటకాఁగలదు. పండుకొనుఁడు. రాత్రి కేశవాలయమున నద్భుతరీతిగా హరికథ జరుగఁగలదు. మహానందమున జాగరమొనర్పవచ్చును. తెల్లవాఱకముందే మీరు వంటచేసుకొన నెంచిన సర్వపదార్థముల నిచ్చెదము. సంతర్పణకువచ్చితిరా యింకనునేమి?

పంచా—అయ్యా! ఇంకఁజాలును మాకు మీయేకాదశియేవలదు. మీపదార్థములును వలదు మీపుణ్యమును వలదు. మీయుపచారమును వలదు.

పిచ్ఛిల—అయిన మీయిష్టము.

[పునః ప్రవేశము ప్రణతార్తిహరుఁడు]

ప్రణ—అయ్యా! ఇదిగో [illegible]. అంగళ్లలోఁ గావలసిన పదార్థములున్నవి. ఈ నాఁటే కావలయునని క్రయముచేసికొనుటకు గొల్లవాండ్రు పాలు కుండలకు నింపియున్నారు. రొక్కమునకైన, నుపకారమునకైన చెంబు తెల్లవాఱువఱకు నివ్వరు. వీరలనేమి పుణ్యాత్ములనవలయునో, పాపాత్ములనవలయునో; తెలియదు.

పంచా—అయ్యా! మీయూరివాండ్రు బహుపుణ్యాత్ములుగా నున్నట్టున్నారే? మీరాజెవఁడు?

పిచ్ఛిల—మాయూరు విదిశారాజ్యమునకుఁ జేరియున్నది. అధిక ధర్మాత్ముఁడై సముదంచిత వైష్ణవభక్తిపరుఁడై యఖిలుల నేకాదశీవ్రతము పాలింపుచు మమ్మెల్లఁ గృతార్థులఁ జేయుచున్న రుక్మాంగదుఁడు మాకధీశుఁడు.

పంచా—(స్వ) సరియే మంచియధీశుఁడే! (ప్ర) ప్రణతార్తిహరా! అక్కడనే సరస్సున్నట్టున్నది. పోయి స్నానమొనర్చి యీకడవతో నీరుగొనిరమ్ము.

(ప్రణతార్తిహర నిష్క్రమించును).

కుముదా! యీబాలుని నెత్తికొనిపోయి యాడింపుము. మనయొద్దనున్న పాత్రహస్తిన సిలకాఁచి పాలుగానొనర్పుము.

[పునః ప్రవేశము ప్రణతార్తిహారుఁడు.]

ప్రణ—ఏమన్యాయముకొంప! ఆసరస్సునొద్ద నొకకావలివాఁడున్నాఁడు. కడవ ముంచి తేనీయఁడు. కావలసినన్ని నీళ్లు తీసుకొని గట్టున స్నానము మాత్రముచేసి వినియోగముచేసి పోవలయుఁగాని కడవలో నీరుముంచుకొని పోనివ్వనని నిర్బంధ పెట్టుచున్నాఁడు.

పంచా—(పిచ్ఛిలునితో) ఇదేమన్యాయమయ్యా! మీయూరిలో నీరు తీసుకొననివ్వరఁట?

పిచ్ఛిల—ఎన్నిమాఱులు చెప్పవలయునయ్యా! ఒక్కటే కథగదా? ఏకాదశినాఁడు పగటివేళ నీరు నీరెందులకయ్యా? తెల్లవాఱేఁ జేయవలసినవంటకు రాత్రిజాము పొద్దుమీఱిన పిదపఁ గావలసిన నన్నినీళ్లు తెచ్చుకొనవచ్చును. అభ్యంతరముండదు. కావలసియున్న నాచమనమునకని చిన్న పంచపాత్రతో నీరు తెచ్చుకొనవచ్చును.

పంచా—ఆచిన్న పంచపాత్రనైన నీరు తేరా! ప్రణతార్తిహరా! కొంచెము కాఁచు కొందము.

పిచ్ఛిల—ఎట్లు కాఁచుకొందురు?

పంచా—ఏల? కాఁచుకొనుటకుఁ గట్టెలైనఁ జిక్కవా?

పిచ్ఛిల—ఈనాఁ డర్ధరాత్రిదాఁక పిదపనే యిండ్లలోఁ గట్టెలైనఁ జిక్కవు.

పంచా—ఏమయ్యా! యీసత్రములో కొండవేసినట్లు వేసియున్నారే వంటచెఱకులు. అవి రెండివ్వరాదా?

పిచ్ఛిల—అర్ధరాత్రము మీఱుటవఱకు వాని నిచ్చుటకు మాకాజ్ఞ లేదు.

కుముద—నాథా! బాలుని యీతప్ప నిలుపుటకు సాధ్యమే లేదు. ఈపాడుకొంపలో నేల? ఎంతశ్రమమైనఁగాని బండిగట్టుకొని ముందూరికైనను బోవుదము.

పిచ్ఛిల—పోవచ్చును. అయిన నీనిర్బంధములు తప్పవలయునన్నఁ దూర్పు ముప్పది యామడలు, పశ్చిమమున ముప్పదియామడలు, ఉత్తరమున నిరువదియైదామడలు మాత్రము పోవలసియుండును. అంతవఱకు విదిశానాథుని రాజ్యమే.

పంచా—హా! దైవమా! దేవీ! ఇంకేమి చేయవలయును. బలవన్మాఘస్నానము లని వినియుండుదుముగదా! అట్లనే యిదియు బలవంతపు టేకాదశీవ్రతమనుకొందము.

(లోపల భేరీధ్వని).

పిచ్ఛిల—అయ్యా! తప్పదు లెండు. స్నానభేరి మోగియున్నది. ఏటికిఁబోయి స్నానముచేసి వత్తము. (నిష్క్రమింతురు).

—: ప్రథమాఙ్కము సమాప్తము. :—

—.o.—

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

—:o:—

ద్వితీయాంకము-ప్రథమరంగము.

—o—

సంయమనపురి.

ప్ర: యముఁడు వైద్యనాథుఁడను గంధర్వుఁడును. (చదరంగమాడుచు)

వైద్య—ఓడితినింకఁజాలును. ధర్మరాజా! ఇప్పుడిప్పుడుకదా కొన్ని సంవత్సరముల నుండి నీకవకాశము దొరకుట ఇంతకుఁ బూర్వమీయాటలలో నెక్కుడైన నీవుఁ గలయుండవే? ఇట్లుండియు నింత స్వల్పకాలమున నెట్టిశక్తి యార్జించితివి!

యమ—వైద్యనాథా! ఇంతులకింత ప్రశంసలయేలా! నీ పాండిత్యము నెదుట నా ప్రతిభయెంత? చూచితివా! ఇన్ని దినములు నాకుఁ బొద్దుచాలదేయని యేకరుచుంటివి ఇప్పుడు పొద్దుపోవదేయని వేసరుచున్నాను.

వైద్య—ఏమి! ఒక్కరైన నీపటికి రారా యిప్పుడు?

యమ—ఎప్పుడో యొకప్పుడు వచ్చుచుందురు గాని, నాకవకాశము గలుగుటయే మెండు.

వైద్య—అయిన నాకింక సెలవా? మరల నెప్పుడు గావలయు.

యమ—పొద్దుపోవుటయు నీ విందే యున్న సంతసింతును.

వైద్య—ధర్మరాజా! అవశ్య మాడవచ్చును కాని, నాకింకొక పనియుండుటం జేసి విధిలేకయున్నది.

యమ—చాలదినములయ్యె నీమిత్రుఁడగు చిత్రకేతుని పాటవినక. అతని నింత పంపఁ గలవా?

వైద్య—చెప్పఁగలను కాని వచ్చునను నమ్మకము మాత్రము నాకుఁ గలుగదు. దినమును, రుక్మాంగదు నేకాదశీ ప్రభావమున, భూమిని విడిచిన ప్రాణులు వైకుంఠలోకమున కరుగునప్పుడు గంధర్వులు-కిన్నరులు-కింపురుషులు పాడుచు, నప్సరస్త్రీలాడుచు, దేవదుందుభి ధ్వానమొనర్పవలయునని తప్పని పద్ధతిగానున్నది. కావున నిందఱు గంధర్వులుండియు నొక్కరికైన రెండు గడియలైన నవకాశ మొదవకున్నది. ఎచ్చటైనఁబోయి వేడుకగాఁ గాలము గడపవలయునని కూర్చుండెదరో వెంటనే సేవకులు పిలువవత్తురు.

యమ—అట్లనా! ఇదియే మహాశ్చర్య ప్రక్రియగా నున్నది. పోనీ! దేవేంద్రుఁ డప్పుడప్పుడు నడపుచుండిన యప్సరోవధూమణుల నాట్యములకు నన్నుఁ బిలిపించుచుండెడి. నాకవకాశ మేమాత్రమును జాలక యొక్కనాఁడైనఁ బోవఁజాలకుంటి. ఇప్పుడెంతయో యవకాశము గలదుగదా? పోవలయునన్న, నాట్యములే లేకుండ నయ్యె. ఒక్కమాట నీవిట్లయినఁ జేసి దేవనాథునికిఁ జెప్పి రెండుగడియ లెవ్వరినైన నప్సరులఁ బంపునఁగలవా? కావలసియున్న లేఖవ్రాసియిత్తును.

వైద్య—ఎట్లయిన విశ్వప్రయత్న మొనరించి యెవరినైన గంధర్వుని బంపఁగలను గాని, యప్సరుల మాట విడచిపెట్టుము. గంధర్వులసంఖ్య మిక్కిలియగుటచే నది యెట్లయిన సాధ్యమగు. అప్సరలన్ననో యల్పసంఖ్యాకులు క్షణక్షణమును వారికిఁ బిలుపుదగిలి యొక్కరికైన నవకాశములేమిచే నెంతయుఁ బరితపించుచున్నారు. వారిలోననే వారొక్కరికొక్కరు మాటలాడవలయునన్న, శ్రీవైకుంఠ ప్రయాణోత్సవకాలమునఁ గాక, వేఱుకాలమున వారి కొక్కనిమిషమైన నవకాశమే లేదు. తమ్మెన్ని నిమేషములుగా నిద్రలేకుండ బ్రహ్మ సృష్టించినందులకు వారు మహాసంకటమింతయని చెప్పఁజాలను. మఱియిత నిన్న బ్రహ్మలోకమునకుఁ బోయెదనని చెప్పి యుంటివే? అందలి విశేషము లేమియుఁ జెప్పవైతివి.

యమ—నేఁ బోవలయునని వెడలి యొక్కింత దూరము పోవఁగా దేవగురుఁడగు బృహస్పతి దర్శనము నాకలభించె. అతనితో ధర్మశాస్త్ర విచారమునకుఁ బూనుకొని సంభాషించుచుండఁ బొద్దుపోయినందున విరించి దర్శనము కాలేదు. రేపు మఱల పోవలయునని యున్నాను.

వైద్య—శమనా! నిరంతరము జీవవిచారమున నున్న నీకు నిప్పుడింతమక్కైన పని లేకుండుట విచారమునకుఁ గారణముగా నున్నదా లేక సంతసమునకుఁ గారణముగా నున్నదా?

సీ. అసిపత్రవనములయందుఁ ద్రోయఁగలేదె
విలపింపఁ గన్యకావిక్రయులను
దారుయంత్రములనంతటఁ ద్రిప్పఁగాలేదె
దారుణక్రియ గురుతల్పగులను
కూటశాల్మలులందుఁ గుదియఁ గొట్టఁగలేదె
పాడిఁదప్పినధరాపాలకులను
గాలసూత్రములందు గడియనొంపఁగలేదె
ఘనశక్తి విశ్వాసఘాతకులను

తే. గీ. వహ్నికుండములంబడవైచలేదె
తల్లడంబందఁగా గృహదాహకులను
బెబ్బులులచేతనడిఁగఱపింపలేదె
గరళమన్నములోనిడుకష్టమతుల.

యమ—గంధర్వోత్తమా! నీతో నిదివఱకే చెప్పియుండలేదా? మొదట కొన్ని దినములుమాత్ర మీపనిలేనియునికి మహావిచారమునకుఁ గారణమయ్యె. ఎందఱు జీవులనో, యెన్ని నరకములనో, చెప్పరానిబాధల వారి పాపానుగుణముగాఁ బెట్టుచుండిననాకు నేఁడియుఁబనిలేక యూరక నీఁగలఁదోలుకొనుచుఁ గూర్చుండి యుండవలయునన్నఁ బెన్నిధానము పోయినట్లు చింతకుఁ గారణముగానుండె. తర్వాతఁ గొన్నిదినములకు నాకార్యహీనత యెనలేని సంతోషము నొదవించునట్లయ్యె. నే నదివఱకొనర్చుచుండిన హింసాకార్యముల నేవగించుట కాస్పదమయ్యె. అభ్యాసవశమున నేదియు నిష్టేగదా?

వైద్య—సందేహమేమి?

యమ—అదిగాక యిన్నిదినములు బ్రహ్మదర్శనముగాని, దిక్పాలమిత్ర దర్శనముగాని, నాకులభింపవలయునన్నఁ గష్టసాధ్యముగానుండె. ఇప్పుడెన్నిమాఱులు దర్శనము చేసికొనవలయునన్నను నెంతకాలము సంభాషణచేఁ గడపవలయునన్నను, నభ్యంతరములేదు. ఇది మిక్కిలి మోదకారిగదా?

అనుబంధము 1.

వైద్య—ఔను.

యమ—కానిమ్ము. పొమ్ము. రేపు మఱలఁ గలియుదుము. (నిష్క్ర.)

——:o:——

ద్వితీయాంకము-ద్వితీయరంగము.

---o---

ఇంద్రపురిలో

[ప్ర. రంభ-మేనక-తిలోత్తమ-హారిణి-మోహిని-ఊర్వశి హేమ-సరూపిణి.]

రంభ—ఊర్వశీ! నిన్న సురగురుండు రచించి ప్రకటించియున్న గీతమిదివఱకు మేము విన్నదానికంటె మిక్కిలి మనోహరముగా నుండలేదా? అది నేర్చుకొనుటకే మిక్కిలి కష్టముగానున్నదే. నాకింకను బట్టువడలేదు. నీవేమైన గ్రహించితివా?

ఊర్వశి—ఏమో యొకవిధముగ గ్రహించియున్నాను గాని యింకను నామార్గము ఋజుమార్గముగా నుండినట్టు కనపడలేదు.

రంభ—ఏదీ! ఇంతాలకింతము

ఊర్వ—(ప్రయత్నముచేసి) లేదే! ఇంకను గ్రహముగా రాలేదు. కొంపటికి నేర్వవచ్చును.

హేమ—అక్కలారా! మన మోహిని యిప్పుడే గుణుతించినట్టున్నది. నేఁడుదయము ననే మనోహరముగఁ బాడుచునచ్చె

రంభ—అట్లనా! అట్లయిన నీమోహిని సమగ్రగాతే. ఏదీ మోహినీ! నీకా సురగురు గీతము పట్టువడియున్న నింత విందము.

మోహి—నాకు నింకను జక్కఁగఁ బట్టువడలేదు.

హేమ—నేఁడుదయమున నన్నట్టుకానిమ్ము చాలును.

మోహి—

అనుబంధము 2.

అందఱు—(కరతాళధ్వనులు చేయుదురు).

ఊర్వ—సెబాసు. మోహినీ! నీవు గాన విద్యావిశారద వయ్యెదవు. ఇన్నిదినముల నుండి విద్యావిశారదలని ఖ్యాతిగన్న మాకెవ్వరికిఁగాని రానిమాదిరి నీ వచిరకాలము ననే గ్రహించితివి. ఏదీ! ఇంకొకసారి పాడుము.

మోహి—(పాడును).

హేమ—ఊర్వశీ! ఇదియే యెంతో యందముగానున్నదిగదా? నిన్నరాత్రిఁ గముండు రచియించిన గీతము దీనికంటె శ్లాఘ్యమని నాకుఁ దోఁచుచున్నది.

ఊర్వ—ఏది! వినలేదే.

హేమ— మోహినీ! దానినింత విరదము చెప్పుము.

ఊర్వ— నిన్నరాత్రి యతఁడు రచించియు రచింపకయుండే యీమోహిని గ్రహించెనా? అట్లయిన నీకఁ గొన్ని నాళ్లలో రంభనుగాని, మేనకనుగాని, నన్నుగాని, తిలోత్తమనుగాని పాటించువారే లేకపోవుదురుగదా? (అని చిఱునవ్వునవ్వుచున్)

మోహి— అక్కా! సముద్రములయొకటఁ గాలువలన్నట్లు సముచిత ఖ్యాతిసమేతలగు మీయెదుట నేనొక పదార్థమా?

ఊర్వ— మోహినీ! నేను వేళకుఁ బ్రశంసాపూర్వకముగ మాటలాడితిఁగాక, యనూయచే నన్నుదానను గాను ఏదీ! సంగీత మింత వినిపింపుము.

[ప్రః శీఘ్రగమనమున దేవసేవకుఁడు]

దేవసేవ— రంభాదులారా! మీరందఱిందుఁ జేరియున్నారా? ఇదియేమన్యాయము. అదె వైకుంఠలోకమునకుఁ బోవు జీవాత్మలు నిలిచియున్నారు. వెడలిరండు.

రంబ— ప్రారంభమాయెనా! హరిణీ! నీవుపొమ్ము, ఒక్కింతసేపు.

హరిణి— (స్వ) గానము వినుటకులేదే ఈపాడు జీవాత్మలెక్కడనుండి వచ్చిరి.

దేవసేవక— వెడలివచ్చెదరా— దేవేంద్రునితోఁ జెప్పవలయునా?

హరిణి— ఆర్యా! వచ్చితిని కోపగింపవలదు. (దేవసేవకునితో నిష్క్ర)

ఊర్వ— ఏదీ! మోహినీ. సంగీతము.

మోహి— అనుబంధము 3 (పల్లవిమాత్రము పాడును).

[ప్రః 2వ సేవకుఁడు]

2వ దేవసేవ— ఇంకలెండు ఇక్కడనేల కూర్చుండితిరి. దక్షిణవైపుననుండి జీవాత్మల యుత్సవము వెడలినది. వైకుంఠము వఱకు విడిచి రండు. లెండు. లెండు.

రంభ— పరూధనీ! నీవుపొమ్ము.

వరూ— అక్కలారా! ఎన్నాళ్లకీ యాగ్రహచారము మనకు.

(2వ సేవకునితో నిష్క్రమింపును).

ఊర్వ— మోహినీ! ఈసంగీతము బహుమనోహరముగానున్నది. ముగింపుము.

మోహి— అనుబంధము 3 (ఒక చరణముపాడును.)

[పునః ప్రవేశము 3వ సేవకుఁడు.]

3వ సేవ— లెండు. పడమట వైపువారు వచ్చుచున్నారు. ఇక్కడఁ గూర్చుండిన జరుగదు.

హేమ— నేను పోయివత్తును. (దేవసేవకునితో నిష్క్ర)

మోహి—ఇంకమనము వెడలవలయు.

రంభ—దినదినము నిదేవోదయ్యానే మనకు ఇదివఱకప్సరసలన్న వారినాట్యముతో నెన్నఁడో యొకనాఁడు పనిపడుట. ఇప్పుడు తెల్లవాఱినదిమొదలు విరామము లేకుండ పనియున్నదే? ఎన్నిదినము లిట్లుండఁగలగు.

ఊర్వ—ఈ యేకాదశీవ్రతము లోకమున జరిగినన్నాళ్లు నిదేగతియే యుండఁగలదు.

తిలో—నాకుఁజూడ రుక్మాంగదుఁడు చచ్చువఱకు మనకీ గ్రహచారముండవచ్చునని యే తోఁచుచున్నది. అతని జీవము వైకుంఠమునకుఁ జేర్చినపిదప మనయప్సరల నాట్యముతో నంతపనియుండదు.

రంభ—ఇదేటిమాట! రుక్మాంగదుడు పోయినంతనే యతఁడిన్ని దినములు బహుప్రయాసమున స్థాపించిన యేకాదశీవ్రత మెట్లుడఁగు. ఇంక మనకు కొనవఱకునింతే.

[ప్ర: 4వ దేవసేవకుఁడు]

4వ దేవసే—వెడలిరండు. ఉత్తరమువైపు వారువచ్చుచున్నారు.

రంభ—ఆహా! యేమివిధి.

మోహిని—నేఁబోరయిద.

మేనక—మోహినీ! వలదు. ఆగీతము ముగించి పోవుదము.

తిలో.—ఔను మోహినీ! పాడుము

4వ దేవసేవ—మంచిమాటాయె మీపాటలు-మీ నేగుఁసలు-మీ వినోదములు మీరు లేకున్న నక్కడ పనులెట్లు జరుగవలయు అందఱు నిరీక్షించుచున్నారే?

తిలో—పడియుండని యొకగడియ?

4వ దేవసేవ—ఆగడియలో ఇంకెందఱో మీ—రాఁగలరో లెండు. లెండు.

తిలో—రంభాదులారా! ఆగీతము నేను పిదప వినఁగలను. నేఁబోవుచు పిలువుచున్నాను.

[ప్ర: 2వ సేవకుఁడు]

2వ దేవసేవ—ఎమిరా! ఇక్కడవచ్చి వీరితో సరసములాడుచున్నావే అక్కడ నుత్తరవైపున గంధర్వాదులెల్ల నిరీక్షించి—

4వ దేవసేవ—అదియే వీరితోఁ జెప్పుచున్నాను. వీరలు తెలివిలేక పాటలు పాడుకొనుచున్నారు. తిలోత్తమా! రమ్ము.

(తిలోత్తమ 2వ దేవసేవకునితో నిష్క్రమించును).

రంభ—ఇంకనొక క్షణములో మనమంతు రాఁగలదు. మోహినీ! కానిమ్ము.

మోహిని— అనిబంధము 3 పాడును.

4వ దేవసేవ—బళీ! బళీ! (అని మెచ్చును).

(మోహిని పాట ముగించియు ముగింపకమునుపే)

[పునః ప్ర: శీఘ్రముగ 3వ దేవసేవకుండు.]

3వ దేవసేవ—(నాల్గవ దేవసేవకునితో) ఓహో! వారిపాటలువిని తలయూఁచి మెచ్చుకొనుటకా నీవిందు వచ్చినది? అప్సరలారా! లేచిరండు. మీరంతాలస్యము చేసితిరి. అక్కడ జీవాత్మల సమ్మర్దము గలిగియున్నది. ఉన్న దేవవిమానము లన్నియుఁ జాలకయున్నవి.

ఊర్వ—విమానములు చాలకపోయిన మేము మోసికొని రావలయునా?

4వ దేవసేవ—మోసుకొని రావలసివచ్చిన రావలయు.

రంభ—ఇదేమిబాధ మనకు యేండ్లకొలఁది జరుగఁబోవున్నదే? ఊర్వశీ! ఇందులకేమి చేయవలయు.

4వ దేవసేవ—వైకుంఠమునకుఁ బోవు జీవుల మహోత్సవమునకు నప్సరసో నాట్యముండవలయునని విధించిన బ్రహ్మతో మొఱఁబెట్టుకొనుఁడు ఎవ్వరనడిగిన నేమిప్రయోజనము?

మేనక—రంభా! ఊర్వశీ! ఈ దేవసేవకుఁ డేదో మనదారున నాడినమాట మనకుపదేశప్రాయముగానే యున్నది. మనమందరమును సుముహూర్తమునకు బ్రహ్మయొద్దకే పోవుదము. ఈ బాధలఁ దప్పింపుమని యాతనిఁ బ్రార్థించి వేఁడికొందము.

3వ దేవసేవ—మీరు మాటలలోనే జాగు సేయుదురే? అరుగో మాధవుఁడు మఱియొక దేవకుఁడావైపు నుండి పరుగెత్తి వచ్చుచున్నాఁడు మిమ్ముల నిలుచుటకు. రండు, రెండు

అందఱును గర్భమున నిష్క్రమింతురు.

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

---o---

బ్రహ్మసభ.

[ప్ర: బ్రహ్మ-సరస్వతి-ఋషులు-సనకుఁడు-సనందుఁడు-యముఁడు-నారదుఁడు.]

అనుబంధము 5.

బ్రహ్మ—ధర్మరాజా! మఱేమి వచ్చియుంటివి? నావలనఁ గాఁదగిన కార్య మేమైన నున్నదియా?

యమ—ధాతా! నిను దర్శించుకొనుటకంటె నాకుఁగార్యమేమి? విరామములేక పగలును రాత్రియు జీవవిచారమువలన నున్నకాలమున నిన్ను దర్శింపవలయునన్నఁ దీఱిక యొదవుటయే దుర్లభముగానుండె. ఇప్పుడన్న నో యెడలేని విరామము నాకు లభించియుండుట మున్నే విన్నవించితిఁగదా?

చ. ఒదవినకార్యభారమున నుజ్వలజీవవిచార మెప్పుడుకా
వదలక చేసి బాధ లనివార్యముగా నిఁకు మున్నవానికిణ్
ఇదెయవకాశముప్పు కురహించె భవాదృశులైనవారిస
త్పదములనొల్లవచ్చుటకు భాగ్యముగాదెసరోజసంభవా.

నినుబోలు గొప్పవారి సందర్శనమునకుఁ బుణ్య సంవాదనమునకు నాకిప్పుడింత యా స్పదము కలిగియున్నది.

బ్రహ్మ—సంతోషము. ధర్మరాజా! నీకిప్పుడు పనియేలేకున్నదిగదా?

యమ—బొత్తిగా లేకున్నదని చెప్పుటకులేదు. ఇన్నాళ్లుండిన పనిలో శతాంశమైనలేదు.

బ్రహ్మ—ఇదియంతయు రుక్మాంగదు హరివాసర వ్రతాచరణ మహాత్మ్యమేగదా?

యమ—అన్నిటికిని నీవేకదా కర్తవు? నీవువ్రాసియక వ్రతాచరణమున జీవులకెల్ల వైకుంఠగమనము లభించియుండునా?

బ్రహ్మ—ఐనకేమనా! ఈ కార్యలోపమువలన నీకేమైన మనసునకుఁ గొదవగానున్నదా?

యమ—అయ్యో! కమలాసనా! అట్లెన్నటికైన నుండునా? కార్యమువలన వేసట గొనక చేయుచునే యుంటి. కార్యము లేకున్న మఱియు మేలయ్యె. భగవత్కైంక

కర్యమునకుఁ దన్నామ స్మరణకు నినుబోలు విజ్ఞుల సందర్శించుకొనుటకు నపూర్వ గీతిగా నాకు విరామ మొదవినందులకు మనసున సంతోషము వొడముఁగాక కొదవ జనించుటకుఁ గారణమేమి?

సీ. సతతంబు సంగీత సాహిత్యవిద్యల
గారవించుట కవకాశ మబ్బె
నతిశయంబుగ మిత్రతతులతోడ వినోద
గోష్ఠి సేయుట కనుకూల మయ్యె
నెమ్మదిఁగ శుభకీర్తి నిండారు మిముఁబోలి
పెద్దల దర్శన వేళఁ గలిగె
సగదాగుగీతిగా హరినామకీర్తనల్
తమిదీఱ సేయఁగ సమయ మొదవె

తే. గీ. నరసిమూడంగ రుక్మాంగదావనీశు
సలలితైకాదశీవ్రతసత్ఫలంబు
నాకు మోదంబునకుఁ గారణంబుగాక
వారిజాసన కొదవకుఁ గారణంబె.

బ్రహ్మ — మిక్కిలి సంతసించితిని.

యమ — నేనొకటి విన్నవించెద. నీమనసునకుఁ గొదవగలిగెనాయని నన్నడిగితివే యందునకుఁ గారణము మేమియని యడుగవచ్చునా?

బ్రహ్మ — మరేమియు లేదు. జీవవిచారము లేక నరకములన్నియుఁ బాడుపడియుండినది చూచి నీకు సంతాపము కలిగినదని నే వినుటచే నామాట యడిగితి.

యమ — ఎట్టివారికైన జీవహింస చేయుటకు లేకపోయెనే-నరకములవారి బాధించుటకు లేకపోయెనే యని సంతాపము వొడముట కాస్పదమగునా? ఈ మాట నీ కెవ్వరు చెప్పిరి?

బ్రహ్మ — ఎవరో ప్రస్తావవశమున వచించిరి.

నారద — కృతాంతా! నేనే చెప్పితిని. కొన్ని నాళ్లకుముందు నేను నీలోకమునకు వచ్చి వినోద సంభాషణము జరుపుకాలమున నేకాదశీ వ్రత ప్రభావము ముచ్చటించుచు జీవులు పాపమొనరించినను దత్ప్రభావమున నా లోకమునకు రాకున్నారే యని విచారము జనించెనని నీ వనియుండలేదా? అదియే వచించితి.

యమ—ఆమాటయాగాని నేనన్న వృత్తాంతమేమి నీవుచెప్పిన వృత్తాంతమేమి! కమలాసనా! నేనన్నమాట యిది. జీవులు పాపమొనరించినను, నా పాపమునకుఁ దగిన శాంతివడయక యేకాదశీ వ్రత ప్రభావమున నాపాపముమాఱి పుణ్యముగలిగి వైకుంఠమునకుఁ బోవుచుండుటకోఁగనీయ విషయమనియు, దురాత్ములగువారికి నావ్రతమును మాత్రము నమ్మి యితరవిషయములఁ బాపమొనరించినను బాధకము లేదనియు నెక్కడఁ దోఁచునో యని భీతికాస్పదముగా నున్నదనియు నేనాడితి గాని ననుసంధించి నీపుత్రుండగు నీ నారదుండు జీవవిచారము చేయుటకై నేనమో దుఃఖించుచున్నట్లు వచించియున్నాఁడు అతని స్వభావమేకదా?

నారద—నాస్వభావమేమియు కాదు. నీదురాపమే? నీమనమున నేననుకొంటినో కాని వెలికిమాత్రము జీవులకు నరకబాధలు పొసఁగుటకు లేదయ్యె నేయని నీవు దుఃఖించినట్టు నాకుఁదోఁచెను. ఉన్నమాటయే చెప్పితిని.

[ప్ర: ఒక ఋషి.]

ఋషి—కమలాసనా! విష్ణులోకమునుండి సేనానియగు విష్వక్సేనుఁడు వచ్చియున్నాఁడు.

బ్రహ్మ—(లేచి) మనమందఱము పోయి పిలుచుకొని వత్తము (ఋషులతోఁ గూడ విష్వక్సేనునిఁ బిలుచుకొనివచ్చి పీఠముపైఁ గూర్చుండఁబెట్టును)

విష్వ—ధాతా! మీకెల్లఁగడుంగుశలమా?

బ్రహ్మ—సేనానాయకా! అందఱికిని గుశలమే నీవిందు విచ్చేయుటఁ గూడ మహాస్తు వేయనుగ్రహించినట్టులయ్యె. ఏదో ఘనకార్యము దక్క నలయుఁ దాఁక లేకున్న మహామహుఁడవగు నీవు వచ్చియుందువా? ఆనతిచ్చిన యట్టి కార్యమైనను శిరసావహించి చేసెద.

విష్వ—కమలాసనా! ఘనకార్యమేమియులేదు. ఒకానొక పనికై నీతో నాలోచించి రమ్మని కమలానాథుండంపియుండ వచ్చియున్నాఁడను. రుక్మాంగదు నేకాదశీ వ్రత మాహాత్మ్యమున జీవులెల్ల వైకుంఠమునకే వచ్చుచుండుట నీ వెఱుంగుదువుగదా? ఆ వైకుంఠము వైశాల్యమున లెక్కింప నలవిగాని విరివిగలిగియుండియు నిండుచు వచ్చియున్నది. మిద్దెలు మేడలెల్లఁ గ్రిక్కిఱిసియున్నవి. ఇంకఁ గొన్నినాళ్లు మాత్ర మీరీతిగనే జీవాత్మాగమనము జరుగుచుండెనా? చోటులేకుండెడు. కావున ముందునకు ముందే తగిన ప్రయత్నమును జేసి యాపట్టణము నింకింత పెంచుటయో లేదా మఱియొక వైకుంఠమును గల్పించుటయో యీవిషయమున నిన్నడుగవచ్చితి.

బ్రహ్మ—సూత్రవతీనాథా! సంకల్ప మాత్రమున మాదృశులఁ గోట్లకొలఁది సృజింపఁగల యా వైకుంఠనాథునకు నిదియొక్క యోచనయా? నన్నింత పెద్దచేయుట తలంపతనికిఁ గలిగెఁగాక.

అనుబంధము 6.

ఇ గులకు యోచన యాకింపనుండేన నే చెప్పఁగలనా? ఆమహామహుఁడెట్లొనర్చునని యాజ్ఞయిడిన నట్లొనర్చుటకు సిద్ధముగా నున్నాఁడను.

విష్వ—ధాతా! అందునకుఁగాదు. ఆమహాత్మునకు నెంత సామర్థ్య ముండినను సృష్టిక్రమమంతయు నీవలనే జరుగవలయునుగదా? కావున నీతో నాలోచించుటకు నన్నంపియున్నాఁడు. విశ్వకర్మ యెన్నియో గృహములు సౌధములు నావైకుంఠమునఁ గట్టియున్నాఁడు. ఎన్నికట్టినను జాలకున్నది. ఇప్పటికేమో చాలినంత ప్రదేశమున్నది నిక్కువమే? ఇంకఁ గొన్ని యేండ్లు మాత్రముపోయినఁ జోటుచిక్కదు. నూతనగృహనిర్మాణమునకు నెడముచాలదు.

బ్రహ్మ—నేత్రధరా! అభ్యాదివిష్ణు వేమొనరింప నాజ్ఞయిడిన నాకార్యమొనర్చుటకు సిద్ధముగానున్నాను

విష్వ—ఇప్పటికి మాత్రము విశ్వకర్మకంటెనింకి మఱియొకని సృజింపుమనియు నింకఁ గొన్ని యేండ్లకే వైకుంఠమునకు నిర్మాణ మవశ్యముగా నుండుననియు శ్రీధరుఁడు వచింపు మనినాఁడు.

బ్రహ్మ—భాగ్యము మదినుఁగూడెద.

యమ—అబ్జనాభ! ఇది చిత్రముగదా! నాలోకమెల్ల నివసించువారులేక పాడుపడుటకుఁ గారణమయ్యె అందో మఱియొక్క లోకము నిర్మింపవలసివచ్చె.

[ప్రవేశము: ఋషి.]

విధాతా! దేవలోకమునందున్న యప్సరస్త్రీలందఱు వచ్చియున్నారు.

బ్రహ్మ—మిక్కిలి సేలచ్య. మంచిసమయము. రాక రాక శ్రీధరప్రతినిధియగు నీ సేనాని వచ్చియున్నాఁడు. యముఁడును గార్యాంతరములేక యాసీనుడై యున్నాఁడు. రమ్మనుము వారి నాట్యమో గానమో జరిపింతుము.

(ఋషి నిష్క్రమించును).

[ప్ర: రంభ-ఊర్వశి-మేనక-తిలోత్తమ-మొదలగువారు
బ్రహ్మకు నమస్కరించి]

అనుబంధము 7.

బ్రహ్మ—అప్సరలారా! రండు. మీ లోకరాకయు వచ్చుటకే కష్టముగనుండునే. ఉన్న యప్సరలెల్ల నొక్కసారియే వచ్చియుండుట వింతయగుఁగదా?

మేనక—దేవా! ఒకవిన్నపమొనర్ప వచ్చియున్నారము. ఆనతిచ్చిన విన్నవింతుము.

బ్రహ్మ—ఏమది?

మేనక—స్వామీ! భూలోకమునుండి వైకుంఠమునకుఁ బేరులుగట్టి పోవు జీవాత్ముల వెంట నప్సరో నాట్యముండవలయునని నీవే విధించితివో యింకెవ్వరు విధించిరో తెలియదు కాని నావిధమును మేమిప్పుడు కంటగించుచున్నాము. పగలును రాత్రియు విరామము లేక మాకెల్ల నాట్యకార్యమే యేర్పడినది. మేము మితసంఖ్యవారమే కదా యుండుట? ఆసంఖ్య యెంతమాత్రమును జాలకయున్నది. కావున మావిన్నప మింతయే. వారివెంట నృత్యమునకుఁ బోవుటకు మాయవశ్యకత తప్పించితివా బ్రతుకు కొందుము. ఒండేని యింకను నెక్కువ సంఖ్య యప్సరలనైనను సృజించి పుణ్యముఁ గట్టుకొనుము. ఈ రెండింటిలో నొక్కటి యొనర్పకుంటివా మాకు బ్రతుకు లేదు. మేము నిర్జరులమే యమరలమే నిక్కము. ఐన నింత యలవిలేని వ్యాయామము మాకుఁ గలిగియున్న మానిర్జరత్వమును, మాయమరత్వమును, మాకు లేకుండిన మేలని యనిపించుచున్నవి. అనుగ్రహించి మము రక్షింపుము.

బ్రహ్మ—అప్సరలారా! కూర్చుండుఁడు.

రంభ—ఆర్యా! విధాతా! మేమెక్కడ కూర్చుండఁగలము.

అనుబంధము 8.

ఈ యింత సేపటికి మేము లేనందున నీవైకుంఠయాత్రోత్సవమున నల్లోలకల్లోలమై యుండును. ఎందఱు దేవసేవకులో మాకొఱకు వెదకుచుండురు. మేము నితరాప్సరసల వేఁడికొని కొంతకాలము మాత్ర మవకాశము వడసి వచ్చితిమి. మాకేమి యాజ్ఞ యొసంగెదవు.

బ్రహ్మ—వనితామణులారా! మీకు మిక్కిలి శ్రమగలుగుట నేనొప్పుకొందును. ఐన నిందున నాయత్నమేమియు లేకయున్నది. వైకుంఠమునకుఁ బోవువారికి మీ నాట్యము తప్పక యుండవలయుననుట నే రచించిన విధానముకాదు. ఆదినుండి వేదములతోఁగూడ నుద్భవించిన విధానముగానున్నది. అది మార్చుటకు నెప్పటికిని సాధ్యము కాదు.

అనుబంధము 9.

ఇంక నూతనాప్సరో నిర్మాణమునకా! అది నాకు సాధ్యమా? మీ జననమన్న నెట్టి యసాధ్య కార్యమువలన లభించినది. దేవాసురుల యుద్ధ నెపంబున నెల్ల దేవతలు నెల్లరాక్షసులుఁజేరి యేకమై మంధరమును మోసితెచ్చి విశ్వప్రయత్న మొనరించుచు శ్రీహరికిఁ గూర్మావతారము కలుగునట్లుచేసి యసాధ్య ప్రక్రియగా క్షీరసాగర మథనముఁ గావించి యింత ప్రయత్న మొనరించినఁగదా మీ జననము గలిగె? ఇప్పుడింకెట్లు చేయవలయు. ఈ రెండును నాచేతఁగాని పనులే.

ఊర్వశి—అయిన మాభాగ్య మింతయేకదా ? సంకల్పమాత్రమున జగత్సృష్టి మొనర్పఁగ గలిగి నీవే మా కష్టములకుఁ బ్రతిక్రియ కావింపఁజాలకున్న మా దురదృష్ట విశేషమే కదా ? ఇంకెవ్వరిని వేఁడుకొనఁగలము.

బ్రహ్మ—తరుణీమణులారా ? విధి విధానమున నన్ని కార్యములు జరుగనే వలయుఁ గదా ? దాని కెవరేమి చేయఁగలరు. మీకష్టము నిరంతము నుండఁగలదా? కాలము నిరీక్షించి యుండుఁడు. మీకష్టముల కంత్యము కానేవలయు. ఏవిధానము గాని యెల్లకాలము నొకరీతిగా నుండదు. పోనిండు. శోచింపకుఁడు. నాపై ననుగ్రహమున నిదే విష్ణుసేనాని యీనాఁడు విచ్చేసియున్నాఁడు. శమనుఁడును గార్యాంతర ప్రసక్తి లేమి ననుఁజూడ నరుదెంచి యున్నాఁడు. మీరును యాచింపకయే వచ్చియున్నారు. ఏదీ మా వీనులకు విందు నాట్యముతోఁగూడ గానము నింత వినిపింపుఁడు.

ఊర్వ—దేవా ! మాకెల్లరకు నిరంతర గానమున రాసుగొంతును, నిరంతర నాట్యమునఁ జచ్చు కాళ్లును లభించియున్నవి. ఐనను మహాత్ముఁడవగు నీ వాజ్ఞయిడిన వలదనఁ జాలుదుమా ? శిరసావహించెదము.

అనుబంధము 10.

—: ద్వితీయాఙ్కము సంపూర్ణము :—

—:o:—

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

---:o:---

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

---:o:---

రుక్మాంగదు నగరు.

[ప్ర: గర్భవతియగు రుక్మాంగదు రాణి సంధ్యావళి పడకపై పండియుండ రుక్మాంగదుఁడు ప్రక్కనఁ గూర్చుండియుండును.]

రుక్మా—ఇప్పటికి నేధన్యుఁడ. ఈతన్వి యింత నిద్రించియున్నది. ఏమపాయము కలుగునోయని భీతిల్లియుంటిని. ఆపద్బాంధవుఁడగు వాసుదేవుని నమ్మి తదనుగ్రహమే యల్లవేళలఁ గోరు భక్తులకు నేకీడుఁగలుగునే? అదిగో మెదలుచున్నది.

సంధ్యా—(మెల్లఁగలేచి కూర్చుండి) నాథా! ఎంతసేపైనది నీవువచ్చి?

రుక్మా—దేవీ! కొంతసేపైనది. ఇప్పుఁడు కొంచము లఘువుగా నున్నదిగదా?

సంధ్యా—ఇప్పుడేమియు నున్నట్టులేదు. ఈ నిద్రవలన బాధయంతయుఁ దీఱిపోయి నట్లున్నది.

రుక్మా—తరుణీ! భగవద్భక్తులమగు మనకు నెన్నటికిని జేటుగలుగదు. నేను మిక్కిలి బెగడుపడియుంటి. పూర్ణ గర్భభారము ధరించియున్న నీ వవశ్య కరణీయమగు చతుర్భుక్తివర్జైకాదశీ వ్రతము నాచరించియుండుటచే నించుక యాయాసమునకుఁ గారణమయ్యె. వైద్యుని ప్రభావమున మొన్నటినుండి క్రమక్రమముగా నీకారోగ్య స్థితికున్ముఖమయ్యె. నేఁడు నిద్రయువచ్చె. ఇంకేమియు భీతియులేదు. తరుణీ! మొన్న నీవు మాటలాడిన మాటలు తలఁచుకొన్న నిప్పటికిని నాకన్నులకు నీరు వచ్చుచున్నది.

సంధ్యా—నాథా! నేను బ్రతుకుదునని నిక్కముగా నమ్మియుండలేదుకదా? కావున నాతీరున మాటలాడితి.

రుక్మా—రమణీ! సంతానములేక యన్నిదేవతలఁ గొలిచి తత్ప్రార్థన ఫలముగ నీవాపన్నసత్వవై యుండినందున నీదులేని సంతోషము వహించి నాకెన్నఁడు కుమారుఁడు కలుగునని మితిమీఱిన కాంక్ష నెదురు చూచుచున్న నాకు నీయాయాసముగాంచిన

లోకమే మునిఁగినట్లుండెడి. ఇప్పుడింత దైవానుగ్రహము గలిగినందున నూఱటకుఁ గారణమయ్యె. మనోహారిణీ! వింధ్యాద్రిలోనున్న మనయిలువేల్పగు చంద్రమౌళీశ్వరునకు నయుత కుంభాభిషేక మొనర్చెదనని మ్రొక్కుకొంటిని. ఆమహాత్ముని ప్రభావమువలననే నీకునిరామయత కలుగఁగలదు. ఎక్కువగ మాటలాడిన నీకాయాస మవును. నేనుపోయివత్తును మనకింత సమ్మదము గల్గించిన యీశ్వరు నుపాసింతము.

సీ. కదలిపాఱని తేరు వదలిపాఱని పేరు
    జరుపఁగా మెఱుపఁగా నెఱుఁగరాని
సానవెట్టనియమ్మ మేనఁబుట్టినసొమ్ము
    పట్టఁగాఁ బెట్టఁగాఁ బుట్టరాని
కంతుగందపుఁబూఁత వింతచందపుమేఁత
    పూయఁగా మేయఁగా డాయరాని
మింటఁబుట్టినధార ముంటఁగట్టనిచీర
    తలయందు మొలయందుఁ దాల్పరాని

గీ. మఱపుపిల్లల విలాసంబు నెఱపునిల్లు
    గెలుగ నాతికెక్కసేసి నాకగములెత్తి
మొక్కసటువంటి దనసమూహములనుఁ
    గ్రాభవముఁగ నొప్పు కామీశలింగ.

(నిష్క్రమించును).

తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

అమరావతిలో మేనకయిల్లు.

[ప్ర: రంభ-మేనక-ఊర్వశి-తిలోత్తమ-హారిణి-హేమ-వరూథిని-మోహిని.]

ఊర్వశి—బ్రహ్మపైఁ బెట్టుకొనిన యాశనిన్నయు నిన్ననే తీరెఁగదా? ఇంకేమి చేయుదము.

రంభ—ఏమి చేయుటకు నేమియుఁ దోఁచకున్నది. రుక్మాంగదుఁడు చచ్చువఱకు మన బాధ యిట్లే యుండఁగలదని నేనెంచుచున్నాను.

ఊర్వశి—చచ్చినపిదపమాత్ర మతఁడు విత్తిన యీ వ్రతబీజము పెరిగి వృక్షముగాక నిలుచునా? ఎప్పటికి మన కిదేగతియని యెంచవలయును.

మేనక—అట్లేలగును. రుక్మాంగదుని యాజ్ఞకు భయపడి జనులు విధిలేక యీ వ్రతాచరణ మొనర్చుచున్నారు గాని, అతనిపిదప నెవ్వ రీయాచరణముండఁజాలదని నేనన్నెద.

తిలో—నాకు నట్లె తోఁచుచున్నది నిన్న బ్రహ్మను సందర్శించినపుడు రుక్మాంగదుఁడింకను నెన్నిదినములు మనియుండఁగలఁడో యదియైన విచారింపక పోయితిమి. అదిగో! అప్పుడే జీవయాత్ర మొదలుపెట్టినది. దేవసేవకుఁడు పిలువవచ్చుచున్నాఁడు హారిణీ! నీవుపొమ్ము.

(హారిణి-నిష్క్రమించును).

ప్రవేశము: [హరిభజన మొనర్చుచు] నారదుఁడు.

(అందఱు నమస్కరించి పీఠమిత్తురు.)

మేనక—నారదా! నీయాగమనము మమ్ము ధన్యులఁగాఁ జేసె. ఎక్కడకుఁ బోవుచు వచ్చితిరి? మాయెడ మీ కెంత యనుగ్రహము!

నారద—అప్సరోమణులారా! విమానారూఢుఁడనై యట్లె పోవుచుంటిని. మీ రెల్ల నీ మేడపైఁ జేరియుండ నాకచ్చెరువు జనించి వచ్చితి.

మేనక—అచ్చెరువేల?

నారద—మీరొకరొక రొక్కొక్క లోకమును స్వాధీనమునం దుంచుకొనుటకు సమర్థులు. తపోనాశన మొనరింప వలయునన్న, నాకార్యమున మీ యహంపూర్విక యత్యద్భుతము. మీ రొకరితో నొకరు కలియువారుగారు. ఇట్లు కలసియుండుటచ్చెరువే గదా?

మేనక—ఆమాటకేమి! మాకేమియు నొకరియెడ నొకరికి స్పర్థ లేదు. అసూయయు లేదు. నారదఋషీంద్రా! బ్రహ్మసభలో మేము మొఱపెట్టుకొన్న కాలమున, నీవునుంటివే. ఈ రుక్మాంగదుండు మాకెక్కడ దాపురమాయెనో? అతని యేకాదశీవ్రతము మాపాల మారణ మంత్రముగానున్నది. బ్రహ్మయు మా బాధలం దీర్పంజాలఁడని యొప్పంజెప్పె. ఋషిచంద్రమా! నీవును మాఱట బ్రహ్మయే యగుదువు. దీనికేమైనఁ బ్రతిక్రియ దోఁచియున్న దయచేసి చెప్పరాదా?

నారద—వనితామణులారా! మీకు నేనేమి చెప్పఁగలను? నాసంగతియు సమీపమునకు వచ్చునట్లున్నది. ఈలోపల విష్ణుదూతలు జీవములనూరేగించుకొని పోవునపుడు గొప్పవారి జీవాత్మలకు గంధర్వులు చాలక నన్నును దుంబురుని బిలువ సమకట్టియున్నారు. ఎట్లో యీనాఁటికిఁ దప్పించుకొని యున్నాము.

మేనక—అట్లయిన వనితామణులారా! మన రూప ప్రభావమున నా రుక్మాంగదు నిర్జించి యీ యేకాదశీవ్రతము మాన్పవలయును. ఇది తప్ప నుపాయాంతరము లేదు. నేనే పోయెదను.

ఊర్వశి—మేనకా! నీకేటికింత శ్రమ? నేఁబోయెదను.

తిలో—విశ్వామిత్రుడు మొదలగువారిఁ బోలిన గొప్పవారైన మీవంటివారికి శ్రమ యివ్వవలయును. ఈ రుక్మాంగదునంతవానికి మీరేల? మేమెవ్వరైనఁ బోయెదము.

మోహిని—అక్కలారా! నా విన్నప మొక్కటికలదు. మీరెల్ల జగత్ప్రసిద్ధిఁ గాంచినవారలు. రూపమున నేమి, ప్రభావమున నేమి, మిమ్ముఁ బ్రశంసింపనివారే కలుగరు. నేనన్ననో పేరుమాత్రము మోహినియని యున్నదిగాక, నా సమ్మోహన ప్రభావ మెవ్వరు వినియుండలేదు. ఈ రుక్మాంగదునకు నేనచాలుదు. నన్నంపుఁడు నేఁబోయి మీ కెల్లరకు ఖ్యాతిఁ దెచ్చెద.

మేనక—మోహినీ! నీవంతకుఁ జాలుదువనుటకు సందేహమేమి. ఏదీ! నీ చాతుర్యమైనఁ దిలకింతుము. నీవేమి చేయుదువు? ఎట్లీకార్యము సాధింతువు? వచింపుము.

మోహినీ—వచింపవలసినదేమున్నది? నా మోహవాగురలలో రుక్మాంగదుఁ జిక్కించుకొని నే నాడించు నాట్లాడఁజేసి యీ వ్రతము మాన్పఁ బ్రయత్నించెద.

మేనక—చూద్దుమది కార్యము. ఇంకెక్కువగా నేమిచెప్పవలయును?

రంభ—సఖీ! మోహినీ! ఇదివఱకు దేవేంద్రుఁడు తపస్వులయెడకు మమ్ముఁ బంపుచుండుఁగదా? అతని కార్యముకొఱకు మేము ప్రయత్నించి యతులనెల్ల మాటు

కొలిపి దేవేంద్రునిచే మెప్పులు వడయుచుంటిమి ఇప్పటిపనియన్న నట్లుకాదు. స్వంతకార్యము. రుక్మాంగదు జయించితిమా మన శ్రమలెల్లఁ బరిహారములగు. ఎంత నేర్పరిగాఁ గార్యము సాధించెదవో సుమా?

మోహినీ—అక్కా! అప్సరలలోఁ బుట్టి యింతకార్యము సాధింపలేక మీకందఱికి నపకీర్తి తెచ్చెదనా? మీరేమియు యోచింపకుఁడు ఆరుక్మాంగదుఁడన్న నెంతవాఁడు. వాని ధూర్తార్తి ఇటుఁగాఁ జేయఁజాలకున్న నేనొక యచ్చరనా?

నారద—రంభా! ఈ మోహిని తానన్నంతపట్టునుఁ జేయఁగలదియే మిక్కిలి చాకచక్యమునుగలది. మోహినీ! ఎట్లయినఁ జేసి నీ వీకార్యము సాధింపనేవలయు. నీవు మాకును నుపకారము చేసినదానవగుదువు

మోహినీ—నారదా! నీ యాశీర్వాదమున్న నాకిది యెంతకార్యము?

మేనక—అదిగో పలువురు దేవసేవకులప్పుడే పఱువెత్తుచు వచ్చుచున్నారు. ఈ జీవాత్మల యబ్బగంటంతయు మాయొద్దఁ బూడిచిపెట్టినట్లు మమ్ము బాధించుచున్నారు. ఇంక మేము పోవలసియేయున్నది. మోహినీ! ఇక్కడికార్యములు ఘేమైనఁ జూచికొనుము రుక్మాంగదు మయిల్ప కార్య భారమంతయు నీపైననే మోపియున్నారము. రండు-చెలులారా! పోవుదము

(మోహిని తప్ప నందఱు నిష్క్రమింతురు)

మోహిని—నేనును బ్రఖ్యాతిఁ జెందుట కిదిగదా సమయము! మొదట నతనియూరికి వేషాంతరమునఁ బోయి యతని వృత్తాంతమంతయు నరసెద.

తే. గీ. రంభకును మేనకకును నుర్వశికి ధరణి
నెందు నెనలేని ప్రఖ్యాతి యొసఁగెఁగాక
యూర రుక్మాంగదుని వ్రతం బడఁగఁ జేసి
మోహిని యటన్న విఖ్యాతి నొసయుదాన.

పిదప నందులకుఁదగిన విధాన మాలోచించెద.

(నిష్క్రమించును).

——— o ———

తృతీయాఙ్కము-తృతీయరంగము.

విష్ణుదేవాలయము.

[ప్ర: మోహిని (పురుషవేషమున).]

మోహిని—ఏమి జనులు కలసియున్నారు? పదివేవు రుండవచ్చును. ఈదిన మేకాదశి యగుట జాగరమునకు రుక్మాంగదుఁడే వచ్చునట్లున్నది విష్ణుదేవాలయమునకు. కావున నింత జనసమ్మర్దము కలిగియున్నది ఆహా! రుక్మాంగదుఁడే మీ వేషమున వచ్చుచున్నాఁడు? జాగరము నాఁడిట్లనే కాఁబోలు. అదియేమి హరికథా కాలక్షేపమున కుద్యమించినట్లున్నది. ఔరా! తెలిసె. ఈ రాజేంద్రుఁడు జాగరమునాఁడు తానే హరికథచెప్పుటయుఁ గలదని తోఁచెడు. ఇది యాశ్చర్యకరమైన విషయమే? చూచెదఁగాక యెట్టివేడుక జరుగఁగలదో? (ప్రక్కనఁ గూర్చుండును).

(వెనుక యవనికనెత్తఁగా- మృదంగాది వాద్యములవెంట రుక్మాంగదుఁడు హరికథోద్దేశమున గాన మొనర్చుచుండును జనములునుందురు. రుక్మాంగదుఁడు హరికథా కాలక్షేప విధానముగా నుపన్యసించును. పిదప ముందటి యవనికపడును).

మోహిని—(ముందటికివచ్చి) ఆహా! ఏమి యీ రాజేంద్రుని విష్ణుభక్తియు గానవైశద్యమును, నద్భుతముగా నున్నవియే! తానే యిట్లుపన్యసించుచు జనులకెల్ల ముక్తిమార్గము గఱపుచుండ జనుల యాత్మలు వైకుంఠమున కరుగుటయరుదా? ఈ రాజేంద్రవరేణ్యుఁ జూడ నేను పైవేసికొనియున్న కుహక మోహామంతయుఁదీఱి నిక్కంపు మోహా ముప్పతిల్లుచున్నది. అయినను జూచెద. ఈరాజు నెట్లు మరులుకొల్పవలయునో యావిధానమే తోఁచకున్నది. అతనియింటికి నేనేపోయి కనిపించుకొంటినా, పలుచఁదనమునకుఁ గారణమగు. ఇంకెట్లు చేయవలయు? ఆరాజు నను జూచు విధానమైననెయ్యది? ఇతనికి గానమునందు మిక్కిలి ప్రీతియగుటచే గానమూలముననే యితనిమనసు గరఁగింపవలయు. దైవభక్తి మెండగుటచే నేనును నెక్కుడుగా దైవభక్తి గలిగియున్నట్లు నటించి మదికెక్కవలయు.

[ప్ర: (మాటలాడుకొనుచు) నిరువురు పౌరులు.]

1. పౌర—ఓరీ రాజుగారు మాత్రమే వెడలుదురఁట అమ్మగారు పోవరఁట. వినలేదా?

మోహిని—(స్వగతము) రాజుగారెక్కడకుఁ బోవుదురు. అమ్మగారేలపోరు?

2. పౌర—అమ్మగారును బోయియుండిన మాకేకాక మనయూరువారంద్రకు సహితము వాయనములు లభించుచుండెను.

1 పౌర—ఒక్కొక్క ఘటమున కొక్కమాడచొప్పున దక్షిణలిచ్చెదరు వినలేదా?

2. పౌర—తెలియును లెమ్ము నేడు క్రొత్తగఁ జూచెదమా? ఎప్పటికి నిట్లేకదా?

(మోహిని ముందఱకువచ్చి).

మోహిని—బ్రాహ్మణోత్తములారా! రాజుగారెక్కడకుఁ బోయెదరు? ఎప్పుడు పోయెదరు?

1. పౌర—నీది యేయూరు?

మోహిని—నేను పరస్థలమునుండి వచ్చియున్నవాఁడను.

1. పౌర—ఎంత పరస్థలమైనను మాఘమాసములో శివరాత్రి వచ్చుచుండఁగా, మారాజుగారు వింధ్యాచల ప్రాంతమునఁ జంద్రమౌళీశ్వరుని కయుత ఘటాభిషేకము చేయించుమాట తెలియదన్న నేమనవలయు.

మోహిని—ఔనయ్యా! నేను దూరదేశమునకుఁ బోయియుంటిని గాన వినలేదు శివరాత్రి మూఁడుదినములుమాత్రమున్నదే. ఇంకెప్పుడు వెళ్లెదరు.

1. పౌర—మారాష్ట్రములోనుండి యీ వృత్తాంతము తెలియదన్న నీవెవఁడవు? నీతో మాకేమిమాటలు పొమ్ము.

(పౌరులు నిష్క్రమింతురు).

మోహిని—ఇంతమాత్రము తెలియవచ్చెఁగదా? నేను మున్ముందుగా నక్కడకే పోవుదును. (నిష్క్రమించును).

—:[తృతీయాఙ్కము సమాప్తము.]:—

——:o:——

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

---:0:---

చతుర్థాంకము-ప్రథమరంగము.

---0---

విధ్యపర్వతములోని యిష్టకామేశ్వరాలయము.

[ప్ర: మోహిని.]

మోహిని — మొన్ననే చతుర్దశి. అయుత కుంభాభిషేక మీస్వామికి జరిగినది. పూజా విధానములన్నియు ముగిసినవఁట. ఈనాఁటివఱకు నాకా రాజేంద్రుని జూచుట కాస్పదము కాలేదు. నేఁడీ స్వామియొద్దకు నా మహీశుఁ డేకాంత సేవకు వచ్చునఁట. ఇప్పుడు తప్పిన నింక సంవత్సరమువఱకు సమయము దొరకదు. సంగీతకళానిధియు, భాగవత శిఖామణియు, ధర్మమార్గ ప్రవర్తనాపారీణుఁడును నైన యీ రుక్మాంగదునిపై నాకేల యింత భక్తిపూర్వకమైన మోహము సంభవించినది! కపటమోహము పూని నాలుగుదినములు కార్యము చూచుకొని ప్రతిభంగ మొనర్చుపావ నుద్దేశించి యున్న నాకు నిటు నిక్కంపు మోహమున్ననే నేమి కార్యము చేయఁగలను?

(లోపల రుక్మాంగదునిధ్వని "మీరక్కడనే యుండుఁడు".)

మోహిని — అదిగో! వచ్చుచున్నాఁడు. ఇంక నా కార్యమునకుఁ బ్రారంభింతును.
(అని వీణ పెట్టుకొని).

సీ. అంభోజభవ సురేంద్రార్చితచరణాయ
మరణదూరాయ నమశ్శివాయ
పద్మాప్తకోటిప్రభా దివ్యదేహాయ
మఘసంహారాయ నమశ్శివాయ
డమరుత్రిశూల ఖడ్గ కపాలహస్తాయ
మథితదోషాయ నమశ్శివాయ
గగనకల్లోలినీకలితోత్తమాంగాయ
మౌళిచంద్రాయ నమశ్శివాయ

తే. గీ. మౌనిసంసేవితాయ నమశ్శివాయ
మదనదర్పహరాయ నమశ్శివాయ
మధువిరోధిశరాయ నమశ్శివాయ
మంత్రరూపాత్మకాయ నమశ్శివాయ.

ప్ర॥ రుక్మాంగదుఁడు (దూరమున).

రుక్మాంగ—(గానము నాలకించి) ఏ మీ గానచాతుర్యము! ఇట్టికాలమున, నెవ్వరీ యుమేశపూజకు వచ్చియున్నారు? ప్రత్యక్షముగాఁ గోకిలయే గానము నేర్చి పాడుచున్నట్లున్నదే! ఇంకింత విందును.

మోహిని—

కం॥ శూలిన్ గపాలమస్తక
మాలిన్ నయశాలిఁ జంద్రమహాళిన్ గ్రతుని
ర్మాలిన్ సుగుణాలిన్ శుభ
శీలిన్ సారంగచర్మచేలిన్ గొలుతున్.

రుక్మా—ఆహా! వీనులవిందైన యీ గాన మింతానంద మొసఁగూర్చునే! ఆలోనికిం బోఁగు యెవరో తిలకింతునా? పూజాభంగ మొనర్చితినని యీనారకఁ గోపము గలుగునో?

మోహి—సీ. సీటఁ దేలుశరంబు పాటసోలురసంబు
ధరియింపభరియింపఁ దలఁపఁడేని
ఉబ్బిపాఱెడియుల్లు బెబ్బులిబలుతోలు
జడలంటునని మెలంగుఁ బడయఁడేని
యుగముగాల్చినచేదు జగముగెల్చినజోదుఁ
గడిసేయఁబోడిసేయఁ గలుగఁడేని
అలివేణివలిచంట నెలలేనివలియింట
నుండఁగాఁ బండఁగా నోపఁడేని

గీ. ఈసు వత్తురె మీసాటి కితరమూర్తు
లవనిమండలి దేవవేశ్యాభుజంగ
త్రిపురసంత్రాస జాహ్నవీపీఠవాస
క్లేశభవభంగ యిష్టకామేశలింగ.

రుక్మాంగ—ఆహా! ఏమి యీస్వరవైఖరి! ఎందెందును నేను వినియుండలేదుగదా పూజాభంగమైననుమానె. ఇంకేమైనమానె. పోయి చూచెదను. (మెల్లఁగా లోనికిఁబోయి మోహినినిజూచి, దిగ్భ్రమము నభినయించి యొక్కింతసేపుండి వెలుపలికివచ్చి). అహా! ఎవ్వరీతరుణీలలామ! శచియో! రతియో! ఎవ్వరో యెఱుఁగఁగదా? ఇది యేరాకన్నియయో యప్సరసయో యెఱుఁగలేము. కాకున్న నేను చూచినవెంటనే నాకీతరుణిపై నింతవ్యామోహము పుట్టునా? ఇక్కడనే యుండి యీలలన పూజావిధానమైన పిదప నిక్కడకువచ్చినా నట్లు యునఁజేసి మాటలాడించి చూచెద.

సీ. కందుచెందనిసుధాకరపూర్ణబింబంబు
మోమసిపాఱకయున్న మెఱుపుఁడేఁగె
పంకంబుసందుఁ గీడ్పడసిమ్మ్రగాళమ్ముల్
కవవిచ్చిచననిజక్కవయుగంబు
వికసించిమొగడనివిమలాంబుజాతముల్
కర్కశంబులుగానికరికరములు
చిలుకముక్కంటనివలఁతిబింబఫలంబు
తలకాంతిఁబాయనిదర్పణములు
గీ. అనఁగ నాననంబు నంగంబు హస్తముల్
చన్నుదోయి వాలుగన్ను లూరు
లలఁతిమోవి చెక్కు లలరు నియ్యరవిందగంధి యెచటనుండు కాంతయగునొ.

ఆతరుణి యప్పరవేలఁదియైయున్నఁ బూజావిధానమైన పిదప నట్లే యంతర్ధానముఁ జెందిన గతియేమి? లోనికిఁబోయి యిప్పుడే మాటలాడించెద యేల భయపడవలయు! (లోనికిఁబోవ నుద్యమించి) వలదు. వలదు. అది దుడుకుతనమగు. దేవాలయమున దైవధ్యాన మొనర్చుచున్న యీతరుణీమణి యెవ్వరైనది యెఱుఁగక ప్రార్థనాభంగ మొనర్చి మాటలాడించుట పాడిగాదు. ఈ యెడనేయుండి యాలకించుచుండెద. ప్రార్థన నిలిపినా పోయి ప్రశ్న మొనర్చెద. ఇంతలో నంతర్ధానమయ్యెనా దినదినము నిందేయుండి యన్ని యేండ్లయినను మానక యీతరుణీమణుల సందర్శన మిచ్చుకలుగు మానకుండెద.

మోహి—సీ. గంగానదీజూట కైరవాప్తకిరీట
శమనకవాట పశ్యల్లలాట
వ్యాఘ్రాసురాఖేట వనజాసనకరోట
విబుధపర్వతకూట వేదఘోట
మృత్యువక్త్రచపేట ఖుహిరపాదాశాట
జితకాలకూట యానతవిరాట
దూరీకృతారాట త్రుటితకుంభినిశాట
వరభక్తసంఘాట వజ్రఖేట

గీ. వాఙ్నిరాఘాట దురితపావకకృపీట
ఘనభుజాస్ఫోట భూమిపంకజవరాట
తాపసస్తోత్రవాచాట దక్షశాట
భీమశివలింగ హాటకస్తోమపోట.

(కొంచమూరకుండి) ఆహా! ఆ ధరణీశవరుఁడు నన్ను దిలకించి యట్టె వెలికిఁబోయెను. మరల రాఁడయ్యె. ఏమికారణమో? నేనేపోయి దర్శించుకొందు. (వెలుపలికి రాఁ బ్రయత్నింప)

రుక్మా—(స్వగతము) ఆహా! గానము నిలిపినట్లయ్యె. ఇంకఁబోయి విచారింతును. (లోపలికివచ్చును).

మోహి.—ఎవరుమీరు?

రుక్మా—తరుణీ! నేను రుక్మాంగదుఁ డనుపేరఁబరఁగు ధరావిభుఁడ. ఎండిన చెట్టునైనను జిగిరించి యెలర్చురీతి మనోహరగానమున నీయుమానాథు స్తుతించుచు దిక్కులనెల్ల మిఱుమిట్లు నించుతేజమున విలసిల్లు నీవెవ్వరవు? (స్వగతము) హృదయమా! సంభ్రమింపకుము. అయ్యో! ఈ తరుణీమణి తానెవ్వరని చెప్పుచున్నదోగదా?

మోహి—రాజేంద్రా! నే నెవ్వతెనైనదియు నెఱిఁగి కార్యమేమి? జనసంచారములేని యీ శైలభూమి భాసిల్లు నీయిష్టకామేశుపూజకే తెంచియున్నదాన నిక్కడను జనసంచారముండు భంగి యెఱిఁగితి. రాజేంద్రా! నీ విక్కడకేలవచ్చితివి?

రుక్మా—కామినీ! నేను నేఁడు క్రొత్తగా వచ్చినవాఁడనుగాను. ఇప్పుడు బహుదినములనుండి ప్రతి యయిదు సంవత్సరముల కొకసారి శివరాత్రినాఁడీదేవునకు నయుత

ఘటాభిషేకమును జేయుచుండుటచే మొన్న శివరాత్రి యభిషేకమునకు శివదర్శనమున కేతెంచితి భామామణీ! నీవు దేవవనితవేయగుదువు కాని యితరముకాదు. ఈయెడకు దేవత లెవ్వరును వచ్చినవారి సందర్శించి యెఱుఁగ. అనుగ్రహించి చెప్పుమా నీవెవ్వరవు? ఏల యిక్కడకు వచ్చితివి?

మోహి—రాజచంద్రా! నేను మోహిని యను పేరఁబరఁగు నప్సరసను. నేనును దేవదర్శనమునకై—

రుక్మా—ఆహా! కాంతామణీ! నీవప్సరసవు కాకుండిన నొరులకు నిట్టి రూపవైభవ ముండునే? నీసందర్శనము లభించుటకు నెన్ని యజ్ఞములో యొనర్పవలయుఁగదా? నేనెంత ధన్యుఁడనైతిని. రమణీ! మనసున నున్నమాట నిక్కముగా వచింతునా? నిన్ను జూచినప్పటినుండియు నెనలేని వ్యామోహము నాకుఁగలిగె. నీవనుగ్రహింపకున్న నాజన్మమే నాకువలదని నిస్పృహ జనింపఁగలదు. అనుగ్రహించి నీయాశ్లేష సుఖము నాకు నొసంగుదువా?

మోహి—(స్వగతము) ఒక్కింత వేడుక యొనర్చెద. (ప్రకాశము) రాజేంద్రా! ఇదియా పురుషులమాట? ఎన్నఁడును జూడక యాకస్మికముగఁ జూచినంతనే మోహించుచు, మోహించుటయేకాక మోహించితినని కొంకులేక వచించుచుఁ దారతమ్యము గణింపక యీతీరున సరసపు మాటలాడుట రాజధర్మమా?

రుక్మా—రమణీ! నీయాన నిక్కమువచించెద. నిన్ను మోహింపకుండుటకు నిన్ను దర్శించిన పురుషుల కెవ్వరికైన సాధ్యమగునా? నిన్నుఁ జూచినప్పుడే నాకు దిగ్భ్రమముగలిగి పరవశతప్రాప్తించె.

సీ. చక్రవాకులమించు సవతుగాదనిపించు
వలిగుబ్బచనుదోయి చెలువుచూచి
నిండుచందురుకాంతి నిరసించునల్లంత
మొలకనవ్వులముద్దుమోముచూచి
యింద్రనీలపురంగు నెరపుసేయఁగడంగు
కుటిలకుంతలములకొమరుచూచి
మరుబాణములయేపు నెరపుసేయఁగనోపు
నిడువాలుగన్నుల కడిమిచూచి

గీ. పొలపుమీఱిన నెలవంకబొమలఁ జూచి
రమణిదళుకొత్తు బింబాధరంబు చూచి
తలిరాకులను బోలు మృదుహస్తములను జూచి
వలవకుండంగ నెంతటివాఁడ నబల.

నీవెవ్వరి వనితవో! యెవ్వరి గృహిణివగుదువో యను సంశయము వొడమినంతనే బాప భయమున మేనునఁ దొట్రుపాటుగలిగె. నీవప్సరవై యుండఁగూడదా యని మిక్కిలి కోరితి. నీవప్సరవేయై యుండుట నాభాగ్యమేకదా! పౌండరీకాది యజ్ఞములొనర్చినవారికిని ఘోరయుద్ధమున మరణము జెందినవారికిని గాక నినుబోలు నప్సరల సహవర్తనము లభింపదనుట నేని తెలియఁగుదును. అయినను మదనువాఁడి బాణములదాడి కోర్వఁజాలక యీప్రార్థన మొనరించెద, రమ్ము. నన్ను ధన్యుఁ జేయుము. నాకుఁగల యైశ్వర్యము నెల్ల నీస్వత్వముగా నే భావించి నా కేలిక సానివి గమ్ము. రమణీ! నీవు తడసిన నేనోర్వ

చ. మొగిఁ బిసాళి తుమ్మెదలమూఁకకు గంధపుగాలి రాకకున్
మరుని శరాళికిం గుసుమ మామిడిమొంకకుఁ జంద్రుకాకకున్
శికములచిల్కకున్ సిరులఁ జెచ్చెర నుమ్మనియిచ్చునీకకున్
జకతి వృథాగ నోర్వ నిఁకఁ జాలఁ గృపామతి నాదరింపుమా.

కుసుమకోదండుఁ డేచుచున్నాఁడు. ఏదీ! నీమనోహరాలింగనమిమ్ము.

మోహి—రాజేంద్రా! ఇట్లొనర్చుటవలన నీగౌరవమునకు హానికలుగదా? కన్నవారిని వీడి పిలిచినంతనే కలియఁగల కామిని యగుదు నన్నెంచితివా? ఊరకుండుము. నాకుఁ గోపముగలుగు. నాదారిని బోనిమ్ము.

రుక్మా—మారనారాచములఁ దూలి కడగానని యాపదఁ బ్రాణములఁ ద్యజింపనున్న నన్ను నీయధరామృతపానమునఁ జేసి రక్షించుటకంటె నీకింకొక దారిగలదా? కామినీ! నన్నుఁ దెగడకుము. అరగంటఁ జూడకుము. నిన్నే నమ్మియున్నాను. నీకంటె నితర మెఱుంగను. నాకుఁ గలవన్నియు నీకే యర్పించెద.

మోహి—ధరణీధవా! నన్నిట్లు బాధపెట్టసాగితివి. దేవలోకమున విచ్చలవిడిగాఁ దిరుగాడుచు దేవేంద్రు ననుగ్రహమునకుఁ బాత్రులమైయున్న నన్నుఁ బోలిన యచ్చరలు భూమికిదిగి నీవెంత రాజవైనను నిన్నుఁ బోలిన యొక్కరి వశమున మెలఁగుట దగునా? ఏల తెలివేఁటని కోరికలు? నన్ను విడువుము. నీకు శుభమగును. పోయివచ్చెద.

రుక్మా—తరుణీ జనవతంసమా! నీకిట్టి నిర్దయయుండునే? నీవనుగ్రహింపకున్నఁ బ్రాణములు వాయుగునని చెప్పుమాట యతిశయోక్తి గాదు. ఔపచారికము గాదు. నాయాన నిక్కము. ఏల నన్ను నిరాదరణ మొనర్చి పోవనెంచెదవు.

అనుబంధము 11.

నిన్ను నమ్మిన యొకప్రాణిని ప్రాణాపాయమువలనఁ దప్పించుటకు నింత యుపేక్షయా? నీ చరణములంటి వేఁడెదను. నినుమానను.

మోహి—ఆహా! రాజన్యా! ఇదియేమి నీయపేక్ష. దేవవనితనైన నేను నీతో నెట్లు మెలఁగనేర్తు. అంతఃపురమున నెందఱో నీకుఁ దరుణులున్నవారే వారి కనుచర భావమున నేనెట్లుండనేర్తు. ఇది కానిపని. నీకుఁ దెలియదా? ఊరక దేవదర్శన మొనర్చి నీదారిఁబొమ్ము.

రుక్మా—రమణీమణీ! నీవె నన్నింత కటాక్షించితివా! నాయువతులఁ బుత్రుని నా సర్వస్వమును నీయాధీన మొనర్చువాఁడ. నీమాట జవదాటక మెలఁగువాఁడ.

మోహి—రాజేంద్రా! మోహమునఁ గన్నుగానక కార్యసాధనమునకై యేమేమో వచియింపవచ్చుఁగాని యవియన్నియు జరుపుటకగునా? నీవపేక్షించినది క్షణిక సౌఖ్యము. అది లభించినవెంటనే యభిలాషలన్నియుఁ గడముట్టఁబోవు. తరువాత నొకవిధమగు మోహముండఁగలదా? ఏల తెలివిమాలినభంగి మాటలాడెదవు. అన్న మాటంతయు నీకు జరుపుటకు సాధ్యమగునా?

రుక్మా—కామినీ! నాసదుద్దేశము సంశయించిన మాటలాడి నీవు నాకెంతయుఁ దప్పొనర్చితివి. అదే! అంగన్న యిష్టకామేశు పాదపద్మములాన వచించెద. నీమాట నేజవదాటువాఁడఁగాను. ఏల నన్నింత పరీక్షించెదవు? నను నీకృపకుఁ బాత్రునిగాఁ జేయుమా?

మోహి—ధరణీవరా! నీకెందఱో తరుణులుందురే? పుత్రుఁడును నున్నవాఁడని నీవాడిన మాటవలనఁ దెలిసె. నీదారలతోఁగల యుపభోగము చాలదా? చూచిన వారెల్లను రూపులైన మాత్రమున నేయేమి? ఇటు కలయఁగోరుట ధర్మమా? ఈ యాచరణము నీభార్యలు సమ్మతింతురే? నీకుసుఖమా? నాకుసుఖమా? వదలుము నీకోరిక.

రుక్మా—మోహినీ! నాభార్యలెల్ల నేఁగోరినవెంటనే నీకుఁ జరణదాసులుగా నుండుటకు నామోదింపఁ గలరు. నాపుత్రుఁడు నీపుత్రుఁడేయగుఁగదా? ఇంకేల నీవిషమ పరీక్ష? ఎట్లును నను కృతార్థుఁజేయక నీకుఁ దప్పదు. ఆపరమేశునాన వచించెదను. నిన్నుమానిన వనితాంతరప్రసక్తి నే నిశ్చయింపను.

మోహి—పరమేశా! ఇష్టకామేశా! నినుదర్శించి పూజయొనరింప వచ్చియున్న నాకు నెట్టి తగులము ఘటించితివి?

రుక్మాం—వనితామణీ! ఇంకఁ దామసింపకుము. నన్ననుగ్రహింపుము. పూర్వాభిలాష వశమున వాంఛించిన నీకౌఁగిలి దయచేయుము.

మోహి—అయిన నీవు నన్ను విడువవు?

రుక్మాం—నిన్ను విడుచుటకా యింతసేపునుండి నేనిట్లు ప్రార్థించుట?

మోహి—రాజచంద్రా! అప్సరసలగు మాకు మానవసహవాసము నూతనము కాదు. అయిన నన్ను నీవు గారవించినన్నినాళ్లును వనితాంతర ప్రసక్తి నీవు మానెదవనియు నాయాజ్ఞ నీవుండఁగలవాఁడనియు నీవు నమ్మకమగు ప్రమాణ మొసంగితివా నేను నీమాటకు సమ్మతింతును.

రుక్మా—(మోహిని చేతులుబట్టుకొని) రమణీ! నన్ను కృతార్థుఁజేసితివి. నను ధన్యుఁ జేసితివి. నీ వేరీతిఁ బ్రమాణముచేయుమన్నను జేయుదును. నాపుత్త్రునాన వచించెదను అదే! ఆలయముననున్న యిష్టకామేశునాన బాసఁజేయువాఁడ. నీవు నన్ననుగ్రహించినన్నినాళ్లు పెఱవనితలఁ గాంక్షింప నీవేమిమాటచెప్పినను నించుకంతైన జవదాఁటక జరుపువాఁడ. ఇంకనైనను నన్ను నమ్మితివా? నీయాలింగనము నేయార్జించితనని యెంచవచ్చునా? (ఆలింగనము చేసికొనఁబోవ).

మోహి—(తప్పించుకొని దూరముపోయి) నిలు మింత త్వరయేల? నీవు ప్రమాణవాక్యము నాయిష్టకామేశునొద్దనే వచియింపుము. పిదప నూరికిఁబోయి నీవచనముల కన్నిటికి నామోదించితినని నీపట్టపుమహిషి యెవ్వరో యామెతోడను నీపుత్రవతియగు నీకాంతతోడను బలికింపుము. పిదప నీయిష్టానువర్తనమున నేనుండుదాన.

రుక్మా—రమణీ! సమధిక వ్యామోహమునఁ దల్లడిల్లుచున్న నీ వేమి పరీక్షచేసినను నెట్టి ప్రమాణము గోరినను సమ్మతించువాఁడనే. అయిన మఱల నూరికిఁబోయి పుత్రవతియగు నాయగ్రమహిషి తోడను సమ్మతించినమాట పలికింపుమనుటకు నీయాలింగనమునకు నంతరాయము కల్పించితివే యిదెట్లు సహింతును.

అనుబంధము 12.

మోహి—నీవు నన్ను జూచి చూడకముందే యింత మోహపుమాటలాడితివి. నీ మోహము క్షణభంగురమగు నేమో యనుభీతిచే నీకింతవకాశమిచ్చితి. అదిగాక తత్కాలమున నుద్భవించిన యంధ మోహమున నీవు నను జేపట్టుట నీమహిషి కయిష్టమైన నప్పుడు మానవుడవు నీకెట్టి దుస్థితియు నెట్టి దుఃఖమును గలుగఁగలదో నీవెఱుఁగనేరవా? అది నీకు లేకుండఁజేయుటకును నీసమయము నభిలషించితి.

రుక్మాం—కానిమ్ము. నీయిచ్చచొప్పున నెఱవేర్చెద. ఎట్లును నీయిష్టానువర్తనమున మెలఁగనెంచియున్న నన్ను నీవెట్లేలుకొన్నను విహితమేకదా? పోదముర మ్ము స్వామి దర్శనమునకు. (లోనికిఁబోయి) మోహినీ? ఈపరమేశు నెదుటఁ బ్రమాణము చేయుమన్న నీయపేక్ష నిర్వహించెదను.

మోహి.—నాథా! నాకేమియుఁ బ్రమాణమువలదు. నీమాటకంటె నిదియొక యెక్కు-వయా? ఊరక నీమనసరయఁగోరి యడిగితిఁగాక. నీవు మాటయిచ్చి యుండినఁజాలు.

రుక్మా.—మనోహారిణీ! నీవెట్టి యుదార దయాగుణభూషణవు. నిన్నుఁ జేపట్టుట నాకెంత ధన్యత. నీవు వలదన్న మానితిఁగాక నే నాడిన మాటకంటె నీయెడ నొనర్చు ప్రమాణము నాకెక్కువ యనుపించదు. చెప్పినది చెప్పియేయున్నాను. మనకింత సమ్మదమావహింపఁ జేసిన యీయుమామనోహరు నిష్టకామేశు నుతింతము.

సీ. దంభోళిధరసతీ తాంబూలపేటీషు
 దహనబింబాధరీస్తనభరేషు
శమనశుద్ధాంతయోషాఫాలభాగేషు
 నిఋతిసాధ్వీముఖనీరజేషు
కంధినాయకబాలికాకర్ణపత్రేషు
 గంధవహాంగనాకచభరేషు
రాజరాజాంతఃపురస్త్రీకరాగ్రేషు
 కరకంఠభామినీకటితటేషు

గీ. చంద్రశకలంతి హారంతిచందనంతి
 విశదహాసంతి హీరంతివిచికిలంతి
దర్పణంతి దుకూలంతీ తవయశాంసి
 క్లేశభవభంగ యిష్టకామేశలింగ.

సీ. కోటిమన్మథరూప హాటకాచలచాప
 చటులభాహాటోప శరణుశరణు
శ్రుతిచతుష్టయఘోట శుభ్రగంగాజూట
 జలజాసనకరోట శరణుశరణు
వ్యాఘ్రాసురధ్వంస వర్ణితమీమాంస
 చంద్రఖండవతంస శరణుశరణు
భుజగేంద్రకేయూర భువనత్రయాధార
 సద్భక్తమందార శరణుశరణు

గీ. సతతకరుణాఘనాపాంగ శరణు శరణు
సామజాసురమదభంగ శరణు శరణు
శైలకన్యామనస్సంగ శరణు శరణు
శరణువిశ్వేశశివలింగ శరణు శరణు.

మోహిని—(ముందటికివచ్చి స్వగతము) ఆహా! ఈరాజవరుపై నాకెంత మోహము జనించినది. ఈయనకుఁగల దైవభక్తియు స్తోత్రనైపుణ్యమును జూడఁ నవకాశము కలిగినంతనే నాయెడ మోహమెక్కడ తిరుగునో యను భీతి నాకు జనించుచున్నది. అట్లతఁడు ప్రీతి మరలించిన నే నెట్లోర్వఁగలదానను. ఏమి చేయుదును. (ప్రకాశము) రాజేంద్రా! ఏమేమో దీర్ఘాలోచన చేయుచున్నట్లున్నావు.

రుక్మాం—ఏమియులేదు. నావీనులకు చల్లఁగ నాథా! యని సంభోదించితివి కాని నీకౌఁగిలి యైన నొక ముద్దయిన నాకీక మసలఁ జేసితివేయని చింతించుచుఁ దీఱని యభిలాష వశమున నిన్నడుగుదునా వలదాయని యోచించుకొను చుంటిని.

మోహి—కౌఁగిలికి ముద్దునకు మాత్రము నాథా! నన్నింత యాచింపవలయునా! నీ వపేక్షించిన కార్యమెల్ల నేనును నొనర్పవలసిన దాననేగదా?

రుక్మాం—అట్లయిన నే ధన్యుఁడ. కడుధన్యుఁడ. (అని యాలింగనముచేసి ముద్దిడును.)

(యవనిక పడును.)

———.0 ———

చతుర్థాఙ్కము-ద్వితీయరంగము.

రుక్మాంగదునంతఃపురము.

[ప్ర: కోమల-చంద్రకాంత (రుక్మాంగదుని భార్యలు.)]

చంద్ర—కోమలా! ఇంక మన మెట్లు సహింపఁగలము? ఎన్నఁ డీమోహినిని మన రాజు మఱచి తిరుగువాఁడా? ఆ కాంతను మరులుకొని ఘోరవ్రతము మొదలిడియున్నాఁడు దీనికేమి చేయుదము?

కోమల—చంద్రకాంతా! దీని నూరక యిట్లే పోనిచ్చి బ్రతికియున్నచో మనకు దుఃఖము గలదే! రాజునకు భోగము లెందరితో నుండును గాక యన్యస్త్రీలను నితరుఁ గలియఁగూడదని ప్రమాణము చేయించుకొనునే? దేవాంగనలలోని వెలయాలగు నా కామిని కిట్టి సాహస మదవేఁగాక.

చంద్ర—కోమలా! మనమిప్పుడు మనోదార్ఢ్యముఁ జూపకున్న మన కార్యసంతతియుఁ జెడిపోవు. మన మెల్ల విజృంభించిన మనుష్యమాత్రుఁడు విడువఁగలవాఁడా యీ రాజేంద్రుఁడు? మన కా మోహినియే భీతిఁ జెంది కళవళింప మనవెత్తుగడలు చేయఁగలమా?

కోమల—చంద్రకాంతా! మన మెల్ల నీ రాజేంద్రుని క్రమముగ నిష్టమగు సంధ్యావళిని మున్నిడుకొని ప్రయత్నించితిమా కార్యసాధనము కాఁగలదు. ఆమె యేమి చెప్పునో యాలకింతము. అదే యీ యంతఃపురమున కామెయే వచ్చుచున్నది. పోయి యెదుర్కొందము. (అని యిరువురు రంగము నుండి నిష్క్రమింతురు).

[ప్ర: సంధ్యావళి.]

చంద్ర }
కోమ } అక్కా! నమస్కరించెదము (నమస్కరింతురు)

సంధ్యా—(చేతనిరువురిని నాలింగనముఁ జేసికొని) చెల్లెలారా! సుఖమున్నారా?

కోమల—అక్కా! ఎట్లు సుఖము జనింపఁగలదు?

సంధ్యా—ఏల యిట్లాడెదరు?

చంద్ర—అక్కా! ఏమియు వినలేదా? మన నాథునకు మోహినిపై కాంక్ష గలుగలేదా? వృత్తాంత మేమియు వినలేదా?

సంధ్యా—ఏమి? ఏమి? నాథుని కేమైన నాపద గలిగెనా? సుఖముగ నున్నాఁడని యిప్పుడే వింటినే!

చంద్ర—అక్కా! అట్లయిన నీవెఱుఁగవు. సవిస్తరముగా వివరించెద. మననాథుఁడీ స్త్రీకామేశు సేవకుఁబోయియున్న కాలమున మోహినియను నప్సరను విలోకించెనఁట. మోహించెనఁట. అటుగాఁగ తన్నుమానిన వనితాంతర ప్రసంగము విభునకుఁ గలుగ రాదనియుఁ, దనమాట నెన్నఁడును జవదాఁటరాదనియు, విభునితోఁ బ్రమాణ మొనరింపించి, తన పాణిగ్రహణమునకు నీవు ముఖ్యము సమ్మతింప వలయుననియు, నీసమ్మతి వడసిన పిదపనే పాణిగ్రహణము గావింపఁ వలయుననియు నింతనర్థము జరిపియున్నది. మా ప్రమాణములు మా భాగ్యమంతయు నిప్పుడు నీచేనున్నది. నీవు మాత్రము సమ్మతింపక పోతివా గదా మోహిని చప్పనిముఖమున వచ్చినదారి వట్టుకొని యూరేగిపోవఁగలదు. దృఢమానసమున నీవీ కార్య మొనర్పవలయునని నీచరణములపైఁ బడి వేఁడువారము. (ఇరువురు నమస్కరింతురు).

సంధ్యా—ఎవ్వరుచెప్పిరి మీకింత వృత్తాంతము?

చంద్ర—ఒకరని చెప్పవలెనా? ఊరంతయు నీగలిబిలి నిండినది. నా దాసివలన నీ వృత్తాంతమంతయు నేనెఱిఁగితి.

సంధ్యా—నిక్కమే యుండవచ్చు. [illegible] తరుణులు కాయిచ్చినను, దన శుభస్వప్నము నాతోనైన చెప్పక [illegible] మాత్ర మంతరంగముగఁ బిలిపించుకొని యుండెడి. [illegible] నా చెవిఁగాఁ జెప్పఁగూడని దొక్క పనియుగల యొక కార్యమున్నదనియు నాయనగారు నాకుఁ బినతల్లిగాని చెప్పరనియు నాతోఁ జెప్పె. నా యిష్టము సంతోషము తోడనే రానున్నాఁడని యిప్పుడు తోఁచుచున్నది.

చంద్ర—అక్కా! చెప్పితినే యిదిగదా నీ మనస్సుగని. నేఁడో రేపో నాయకుఁడు నీసమ్మతి యడుగ రాఁగలఁడు. నీవుమాత్ర మొప్పుకొనకుము.

సంధ్యా—చెలులారా! మీరేమనుకొన్న మిట్టిమాటలాడెదరు? నాథుఁడపేక్షించిన కోరిక జరుపుటకంటె సతికింకొక్క పనిగలదా? అందులకై యడిగిన భంగి నడచు కున్నదది పాతివ్రత్యమునకే భంగము గలిగించునుగదా? యోచించుఁడు మీరు చెప్పినట్లొనర్చుట కానిపని. అవశ్యము నా సమ్మతి యొసఁగెద.

కోమల—అయ్యో! సోదరీ! ఎవతెయేకాని తాను విభునకు మెచ్చులాఁడినయెడఁ గావలసిన సొమ్ములు, వేఱభిలాషములన్నియుఁ గలిగించుకొన వచ్చుఁగాని విభుని శరీరమునకుఁదన కంటె హెచ్చగు స్వాతంత్ర్యము గల యితని భార్యల యొద్దకుఁ బోవరాదని ప్రమాణము చేయించుకొనునే. అదియొక్కసతియా? దానియెడఁ గృపఁజూపవచ్చునా?

అనుబంధము 13.

పతివ్రతయగు భామిని ఇట్టి ఘోర ప్రమాణముఁ గోరునే? కన్నవారిఁ గలయు వేశ్య యగుటచేఁగదా! అరింత సాహసమున కుద్యమించినది.

సంధ్యా—చెలులారా! మీరల్లఁ దప్పక పొరపడితిరి. మన నాథుని మోహము నాకర్షించె నేమని యీకాంతయెడఁ గలిగిన యీర్ష్యచే నిట్లాడెదరు గాక యొక్కింతయుక యుక్తాయుక్తములఁ బరిశీలించితిరా మీకుఁ బశ్చాత్తాపబుద్ధి కలుగకపోదు. ఆ తన్వి ప్రమాణము కోరినది యెట్లుండినను మననాథుఁడు ప్రమాణము నిచ్చినదిగదా ముఖ్యము నా సమ్మతి యిప్పించెదనని విభుఁ డెంత గొప్పతో నిచ్చినమాట తప్పఁజేయ నగునా? నాపై నెంత ప్రేమయో నాయెడ నెంత విశ్వాసమో యుండెనన్న నాథుఁ డామాటఁ జెప్పియుండునా? ఆ విశ్వాసమునకు నేనై భంగము దెచ్చుకొందునా? అది యెట్లుండవలెను. ఏవేళయందుఁ గాని యెట్టికార్యము పట్లఁ గాని నాథుఁ డేమభిలషించినను నామాట నడచుపుట పతివ్రతయగు మానినికిఁ దీఱరానిపని. అందువలనఁ దప్పి పాతివ్రత్యమునకు భంగముఁ దెచ్చుకొందునా? నాచేతఁగాదు. నా పరిహారణమునకు నే నవశ్యము సమ్మతించెద. మీరింకొండాడకుఁడు.

రుక్మాం—[illegible]! నీకేమో మాటలాడెదవు గాని, విశ్వాస భంగము గాని పాతివ్రత్య భంగము గాని [illegible] నెట్లు నిర్ధ[illegible] నీవు సమ్మతి బాహ్యము నిచ్చుచున్నను నీ మనసులో [illegible] సాపత్న్యము నీకు లేదా? [illegible] నేను సమ్మతింపనని చెప్పిన, నేమో ప్రియునకు దోషము గలుగదు. నా యనిమాట జరుపలేకపోయిన దోషము సిద్ధించునని నీ వాడ నెంచితివా? కావున ఆ దోషము నీవు సమ్మతింపకుండుటవలన గాఁగల [illegible] ఫలముతోఁ [illegible] ఏమెయుండునో? అసలు మహాపాతకము. [illegible] నిన్నే పతి [illegible] ఘోరంబగు [illegible] అట్టి [illegible] లభింప నున్నప్పుడు పతిమాటచే నీ [illegible] యగునా? అది వైరాగ్యము కంటె [illegible] పతిమాటని నే ననను. అది [illegible] నీతోఁగూడ నా [illegible] ములు [illegible] ఘనత్వము [illegible] లేనైతివే? ఈ కార్యాని యొనర్చెదనా? [illegible] వేశ్య [illegible] మాటపై యుక్తాయుక్తములరయక తత్ప్రమాణము [illegible] నీసమ్మతి యీయఁగవచ్చి నప్పుడు వలదనుటవలనఁ గలిగెడు దోషము [illegible] నగునా? అయ్యో! ఇంతేరయు తేవే? అనుగ్రహించి మామాట పాటింపుము.

సంధ్యా—తరుణీమణులారా! మఱియొకమాట మీరే యోచించుకొనుఁడు. పాతివ్రత్య మట్లుండఁగాక యీ మోహిని [illegible] గాని యభిలాష లేదన్న మననాథుఁ డిట్టి ప్రమాణముఁ జేసియుండునా? నే సమ్మతి యొసంగని కారణమున నయ్యాశ [illegible] తీఱకున్న నతని మనసెంత నొచ్చునో? అతని కెట్టి యాపద గలుగునో? అది

కొంచెము విచారింపఁ బనియుండదా? నాథుని కిష్టమైన నాపదగలిగిన మన మెవ్వరు గాని భరింపఁజాలము ?

అనుబంధము 14.

కోమల — అక్కా! నీవూరక లేనిభీతి తెచ్చిపెట్టుకొనియెదవు. ఏమో సమయ లోపమున నాలా యుత్తరమియ్యకుండె, నప్పటికి కేదో ప్రమాణ మొసంగెఁగాని యా మోహిని లక్షింపక పోయిన నీవిభుని కట్టి యాపదలైన రాఁగారణము లేమి? అది వెడలి పోయినంత నే యొక వళలేక రెండు దినములు కొంచెము మనోవిచారము కలుగవచ్చు నని యెంచుకొన్నను నగినకాలమున నే యదివాఁటిపోయి మరల దిరోగలఁడు. ఇట్టిపనికి సాహసించి సామాన్య స్త్రీ లక్షింపక పోయి నందునే లోకము మునిఁగిపోయెనా?

సంధ్యా — అక్కలారా! మీరింతగ యోచింపకొనుఁడు. ఆమోహిని సామాన్య స్త్రీ యంటిరి. ఎంతటివనితైన సాహసింపఁగలది యంటిరి. ఒకవేళ నాథుని మాటకు నే సమ్మతింపకున్న నాకొంత మనసుత్రిప్పి తన పాణిగ్రహణమునకు నా సమ్మతి లేకున్నను నొప్పుకొని విభుని చెట్టపట్టుటకు భ్యంతర మేమైన నున్నదా? అప్పుడు నే నెట్టిదాన నగుదును? విభునిమాట త్రోసివేయుటగాక విభుని మనసునకు సంజనించు కార్య మొనర్చినదాన నగుటగాక యింకొన్నఁటను విభుని ప్రేమకుఁ బాత్రు లేనిదాన నగుదును. ఆమోహిని నామనసెరుఁగక నా సమ్మతియును లేకయుండిన యుండినను గన్పించి మురిపెమ్ముఁగదా? నా సికె న్నైన దయలేనను చెప్పికొనుదునా? మన నాథుఁ డొకవేళ నేకారణము లేకయే హఠ్ఠిఁగ నన్నెల్లి మాపెక నిరాదరణ మొనర్చిన మన మేమనఁగలవారము? నే సమ్మతి యీకున్నఁ గాపురములేని నిరాదరణమునకుఁ గారణమొకటి కల్పించి యిచ్చినట్లగు. సమ్మతి యిచ్చిన పిదప నెప్పుడైన నా మోహినికే యనుగ్రహము గలిగి మఱల మనవిభుఁడు మిమ్మాదరింపకుండ నాస్పదము కలుగవచ్చును. కాని సమ్మతి యివ్వకున్న నా మోహిని కరుణించినను విభుని యనుగ్రహము వడయుట దుస్తరము. తరుణీమణులారా! యోచింపకొలఁది యూరక సమ్మతించుటకు నెన్నియో కారణములు కనపడుచున్నవి. చూచితిరా! నాథుఁ డిప్పటికివచ్చి రెండుదినములయ్యెండియు నా సమ్మతి వడయుటకైన, నన్నుఁ జూడరాకున్నాఁడు. ఆమాట దుగుటకుఁ గొంకి కర్తవ్యములేక యోచించుచున్నట్లున్నది. నాథునికిట్టి తొందరపాటు కలిగించుట నాకుఁ బాడియా? కాగితము లేఖినియు నిందు (అని యక్కడనున్న కాగితమును లేఖినియు గ్రహించి జాబు వ్రాయును).

కోమల — అక్కా! ఏమి జాబువ్రాసితివి?

సంధ్యా — (జాబు చదువును).

"సీ. అనఘశౌరుక్మాంగదావనీశ్వరులకుఁ
దనుముఖ్యదాసిసంధ్యావళీసతి
చరణంబులకుఁ బ్రమొక్కి సలుపువిజ్ఞప్తులు
ప్రాణేశ మీరువింధ్యాద్రిసీమ
మోహినీకాంతను మోహించుటయు నామె
వనితాంతరాసక్తి వదలుమనియు
దీనికి నాసమ్మతినిఁ బొందుమనియుఁ బ్ర
మాణంబు గైకొన్నమాటవింటి

గీ. సంతసంబు నిండెఁ జాలగౌరవమయ్యె
మీకు మదిసఁ బ్రీతిమీఱ నిదిగొ
లిఖితమూలమన్నలీల నాసమ్మతిఁ
బంపియున్నదానఁ బ్రాణనాథ.

నాథా! ఇష్టకామేశు సన్నిధి నప్సరస్త్రుణియగు మోహినీ కాంతకును నీకును గలిగిన సమయ నియమము నెల్ల వింటిని. ఆ కాంత నిన్నుఁ జేపట్టుటకు నాసమ్మతియొక్క నియమముగాఁ గోరియున్నదని వింటి. ఈ యాచరణము నా కెంతయు గౌరవము గలిగించు నందులకు సంతసించుచు నీవడుగుటకు ముందే నాసమ్మతి యసఁగా నా మోహినీ కాంతఁ దప్ప నీ యితరకాంతలతోఁ సంసర్గ మొనరింపకుండుటకు నే నొప్పుకొంచునను సమ్మతి నోటచెప్పుటకంటె వ్రాఁత మూలమున వచించుటయే యొప్పునని యీకమ్మ వ్రాసియున్నదాన.

నిరతము నిన్ను దైవముగా భజింతు,
సంధ్యావళి."

చంద్రకాంతా! ఈకమ్మ యీక్షణమున నెవ్వరితోడనైన మన నాథు నొద్దకుఁ బంపుము.

చంద్ర—అక్కా! కొంచెము యోచించుకొనుము.

సంధ్యా—అటులైన నేనెవ్వరితోడనైనఁ బంపెదను.

చంద్ర—కోపగింపకుము. ఇట్లిమ్ము (జాబుతీసుకొని లోనికిఁబోవును).

కోసల—అక్కా! నీవూహించినది యుక్తమునియే దీర్ఘాలోచన మొనర్చిన నాకుఁ దోఁచుచున్నది. ఇంకే కారణము కాకుండినను నీవు వచించిన ముఖ్య కారణము కలుగకనా యదియేమున్న మోహిని తిరువాంత నీసమ్మతి నలవని చెప్పఁగల కారణము. అది మిక్కిలి సమర్థమైనదని నాకుఁ దోఁచుచున్నది.

సంధ్యా—అంతకంటె ముఖ్యకారణము నాథునాజ్ఞ జరుపుటయే. సఖియా! పాతివ్రత్య ధర్మాచరణమున నెంత మేలు కలదు. సావిత్రీదేవి తన పాతివ్రత్య ప్రభావమున మృతపతిని బ్రతికించుకొనియె. ఇంక నంతకంటె నెక్కుడగు కార్యముకలదా?

[పునః ప్రవేశము: చంద్రకాంత.]

సంధ్యా—పంపితివా సఖియా! యాజాబును?

చంద్ర—అప్పుడే పంపితిని. నాథుఁడెందుకు వచ్చునేమో యని నిరీక్షించుచు నింటివాకిట మసలితి.

సంధ్యా—నాథుఁడింకేల వచ్చునను కొంటివి?

చంద్ర—వింధ్య ప్రాంతమునుండి మరలివచ్చినపిమ్మట నిన్నుఁ గూర్చుటయును, నీసన్నిధి వదయుటకును మొగములేక యింటివాకిటను దిక్కులోఁచక సంకోచించు నాథునికి నీవాజాబుపంపుట తెలిసియున్నను వానికిఁ బంపు నీవిచ్చినట్లయినట్లగునుగాన కాబట్టి వచ్చునని కొనుచుంటిని.

[ప్ర: మోహిని (తెలుపటి ప్రక్కన జాబు చేఁబట్టి).]

మోహిని—(స్వగతము) ఆహా! ఇదియేమి ఋణానుబంధము. నాకు ప్రియ మోహాస్పదమగు యదార్థ మోహమ్మె పరిణమించెను. రుక్మాంగదు పట్టమహిషి సమ్మతిగోరయుంటిఁగదా? అది యడుగుమనుటకే నాకు నోరెగయకుండెనే! నేనడిగినచ్చోగనని యట్టి రాజేంద్రుఁడు పలుమాఱు చెప్పినను, నామె యొప్పదనియు నప్పుడు శంకయు సన్నిధానమున నొనర్చిన ప్రమాణమునకు భంగముకలిగిన నేనెక్కడ నతని మానిపోవలసి వచ్చునోయను భీతిచే నామనోహరు మంగళాంగ దర్శనమైన నిరంతరము నొనర్చుచుందునని వలదని యూఁకుమ వచ్చితి. ఇప్పుడట్లడుగుటకుముందే సంధ్యావళీదేవి యాజాబు పంపవలయునన్న నెంత మహోదారగుణము? ఎంత పారమార్థికము? ఎంత పరోపకార పరత? ఎంత యాత్మతిరస్కారము? ఇట్టి మహోదారతిలకను దర్శించుకొననే వలయుఁగదా?

(లోపలివైపుఁజూచి)

ఏమంటివి దాసీ! అక్కడనే కూర్చుండియున్నారా? ఈయిర్వురిలో సంధ్యావళి యెవరు? ఓహో! అమ్మయ్యయున్న యామెయా? మోము చూచిననే మహాత్మ్యము తెలియుఁగదా? (సమీపించి) సంధ్యావళీదేవి!

సంధ్యా—(స్వ) ఆహా! ఎవ్వరీ తరుణీమణి. చూడ్కికి మిఱుమిట్లు గొలుపు తేజముఁ గలిగియున్నదే? ఈమె మానవవనిత యగునా? దేవవనితయగునా?

మోహి—అమ్మా! ఈజాబే నీమహోపకారగుణమంతయు నాకుఁ జాటిచెప్పె. మీనాథుఁడు నాయొద్దనుండిన కాలమున మీదాసి తెచ్చియిచ్చె అతఁడు నాచేతికిచ్చె చదివితి. నీపరోపకారపారీణత నెఱిఁగితి. నిన్ను దర్శింపఁగోరు కుతూహలము వొడమి నాథుని యనుమతిపడసి యేతెంచితి నే మోహిని యను నచ్చరచేడియను.

సంధ్యా—(శీఘ్రగతిలేచి) అమ్మా! మోహినీదేవీ! నానాథునికి నంతనురాగము గలిగించిన నీవు నాకెంతయుఁ బూజనీయవు. అక్కా! నీవీయెడకు రావలసియుండెనా? ఒక మాట చెప్పియంపియుండిన నే వచ్చియుందునే? నీయనుగ్రహవిశేషము మమ్ము మా నాథుని భాగ్యరాశియుంగ దేవతలకైన దర్శనీయవైయున్న యప్సరస్తరుణివగు నీవు నాథునిచేపట్టవలయునన్న, నతని భాగ్యవిశేషమే కాదా? ఇంక నీయట్టి దుర్లభ్యకాంతామణితో మాకెల్లరకు సపత్నీత్వము చేయవలయునన్న మాభాగ్యమెంతని వర్ణింపను! కూర్చుండుము.

మోహి—(కూర్చుండి) అక్కా! నిన్ను దర్శించుట నాదు భాగ్యోదయమే. నీవు వ్రాసినపత్రిక చూచినవెంటనే, నీయెడల నాకెంతేని భక్తి పొడమె. నాతప్పులున్న క్షమింపుము. వింధ్యపార్శ్వమునమున్న నిష్టకామేశు భజించు వేళ నీనాథుని సందర్శనము నాకు లభించె. ఎనలేని మోహాబ్ధి మునిఁగితి. ఊరక చెట్టపట్టక వనితాంతరప్రసక్తి మానుటయే కాక యెటుమానుటకు నీసమ్మతిపడయుటయొక సమయముగా నభిలషించి ప్రతిన యొనర్చుకొంటిని. ఒకయెడ మోహాతిరేకమును మఱియొకయెడ నీవు సమ్మతింపకున్నఁ బ్రాణభంగమును నిష్ఠాభంగమును నగునని భీతియు బాధింపఁ దొరకక లాడుచుండియున నీతో నొక ప్రతిజ్ఞయు గట్టుకొంటిని. ఒక సమ్మతి యిచ్చితివి గదా? ఇంకొకసమ్మతి నడుగుచున్న నన్ను నేఁడెట్టైన నేయవచ్చలి. అదియేమన్న—

సంధ్యా—అమ్మా! సమ్మతియని పలుకుము. నీయాజ్ఞయేమైనను నెఱవేర్చెదను. నీవడుగుటకుముందే యెట్టిదయినను నాయంగీకారమున్నదె నమ్ముము.

మోహి—అట్లయిన ధన్యనైతి. నాప్రార్థన వచించెదను. స్వామి సన్నిధిఁ బ్రమాణమొనర్చియున్నందున నీసమ్మతిపడయక నాథుని పాణిపట్టుటకు శక్యము కాకుండెఁ గాక యది నెఱవేర్చినపిదప నాకూర్చిన సమయము నే మానుటకు నాకుఁ బూర్ణస్వాతంత్ర్యము గలదే? కావున నే దండనుండువఱకు వనితాంతర ప్రసక్తి మ్మాన

వలయునన్న సమయము నేనై వదలుకొనెన. నన్ను మీలోఁ జేరినదానిఁగాఁ దలంచి మన యందఱి యెడ నేకరీతిగా మననాథుఁడు వర్తించుటకు నీసమ్మతి కావలయునని ప్రార్థించుదాన.

సోమ } (మోహినికి నమస్కరించి) అమ్మా! మోహినీదేవీ! నీవు మాతల్లివి మమ్ము
చంద్ర } నానంద పయోరాశి ముంచితివి.

సంధ్యా—కాంతాలలామా! నీకెంత మహోదారగుణము! మాయెడ నక్కటికము కలిగి ప్రమాణమునైన మఱలించి యింతనుగ్రహింతువే! ఎంతటి ధీరగుణము! మమ్ము నీ చెల్లెండ్రఁగా దాసులఁగా నేలిన నదియేమాకుఁ బరమార్థము.

అనుబంధము 15.

(యవనికదిగజారును.)

చతుర్థాంకము-తృతీయరంగము.

:o:

ఉద్యానవనము.

[ప్ర: మోహిని-రుక్మాంగదుఁడు.]

రుక్మా—అలివేణీ! చూడు మప్పుడే సాయంకాలమగుచువచ్చె. ఆచక్రవాక దంపతులకు లభింపనున్న వియోగమునకై యవి యప్పుడే తపించునటులున్నది.

మోహి—నాథా! ఇప్పుడు వచ్చినట్లున్నదే మనమీ యుద్యానవనమునకు! మధ్యాహ్నమున వచ్చితిమి. అప్పుడే సాయంకాలమయ్యెనా?

రుక్మా—మోహానుబంధమున్నందున మనకుఁ బ్రొద్దే తెలియదయ్యె. ఈప్రొద్దుచేత మన మోహము మమ్మెంతయు గ్రుడ్డివారిగా నొనర్చినది?

మోహి—అటుగాదు. మన మొక్కయాట యాడితిమిగదా? దానివలనఁ బ్రొద్దు తోఁచకపోయినది.

(లోపల భేరీధ్వని)

నాథా! ఏమి భేరి మ్రోయుచున్నది? ఇదేమి రణభేరియా?

రుక్మా—కామినీ! ఇఁక మూఁడు దినములు నన్ను విడువుము. ఈదినము దశమి. సాయంకాలమైనది గనుక యేకాదశీ వ్రత నియమమును బాటించుచున్నారు. ఇప్పటినుండి విష్ణుధ్యాన మొనర్పవలయును. రాత్రి భోజనములేదు. రేపంతయు నుపవాసము. రాత్రి జాగరము. మఱునాఁడు సూర్యోదయమునకే పారణ. పగలంతయు నిద్ర లేకుండ నుండవలయును. మఱల రాత్రిభోజనము వర్జింపవలయును. ఈ మూఁడు రాత్రులును నీవిరహము నాకెంత చింత ఘటిల్లఁజేసినను హరివాసర వ్రత నిష్ఠ మానని నాకు విధిలేదు. ఇప్పటికిదియే కడముద్దుగా నుండుఁగాక (అని యాలింగనము చేసికొని ముద్దిడఁబోవ.)

మోహి—(దూరముపోయి) నాథా! ఇదియేమి పిడుగుపాటు తెచ్చితివి. ఇట్టివ్రతమెందైనఁగలదా? నీవేమో సులభముగ మూఁడుదినములంటివి. అవి నాకు మూఁడు యుగము లౌట విచారింపవైతివే? సర్వసుఖము లనుభవింప నాస్పదము గలిగించునట్టి వయసున్నకాలమున నిదియేమేకాదశి? విడువుము. ముసలితనము వచ్చినప్పు డేకాదశి నియమము లన్నియు నింక రెండునాళ్లెక్కువగా నుపవాసము నుండియైన నడిపింతువుఁట? ఇప్పుడేటికి వదలుము. నాకౌఁగిటికిరమ్ము.

రుక్మా—మోహినీ! నేనెట్టి మాటకైనఁ దాళుదుఁగాక, యీవ్రతమును మాత్రము నీవు చులుకనగ మాటలాడితివా నేనోర్వను.

మోహి—ఇదియా నీసరసము? సుఖరీతి దేవలోకమున మెలఁగుచున్న నాకు లేని యాశలు గల్పించి, లెక్కలేని ప్రమాణములుచేసి యిటు కొనివచ్చినది నీ వేకాదశీ వ్రత మొనర్చి నీ శరీరము శుష్కింపఁ జేసికొని నామోహము శుష్కింపఁ జేయుటకా? ఇది నేనుమాత్ర మెట్లోర్తును? నాథా! ఏల యీ భ్రాంతి? వదలుము. అలపూఁ బాన్పుపై వినోదక్రీడల మెలఁగుదము రమ్ము.

రుక్మా—మోహినీ! ఇంకొండనకుము. ఇది నాచేతఁ గానిపని.

మోహి—రాజేంద్రా! నామాట లించుకైన జవదాఁటనని నాచెట్టపట్టితివే? ప్రమాణ మొనర్చితివే? పురుషులయొక్క మాటనిలుకడ నిప్పుఁడుగదా నాకుఁ దెలిసినది? ఘోరప్రమాణ మొనర్చి పదిదినము లైనఁ గాలేదే?

రుక్మా—మనోహారిణీ! నీచరణములపైఁబడి వేఁడికొందు నన్ను మసలింపకుమా? నీమాట యెట్టిదైన నొనర్తునని ప్రమాణ మొనర్చినది నిక్కమే. ఆ ప్రమాణమునకై నా ప్రాణమైన నాకంటె నెక్కువగు నేపదార్థమైన నొసంగెదఁగాని యీ యేకాదశీ వ్రతము మాత్ర ముజ్జగింపను. అనుగ్రహించి యీ యుద్దేశము మానుమా?

మోహి—నాథా! ఒక పనికిరాని యేకాదశినాఁ డుపవాసముచేసి సగము చచ్చుట మానుమని వేఁడి నందులకు నీప్రాణమే యొసఁగెదనంటివి. ప్రమాణమైనఁ దప్పెద నంటివి?

లయగ్రాహి.

ఆలయమునందుఁగల బాలురు కుటుంబినియు
జాలిఁబడుచుండఁ జని శైలగుహలందున్
చేలవలెనుండియుఁ గపాలముగళాసమును
గేలనొకదండమును వ్రేలితుదదర్భల్
పోలధరియించి మృగజాలములఁగూడిఫల
మూలములుపర్ణములు గాలిభుజియింపన్
జాలిచరియించుమునిలీల నుపవాసముల
నేలమదిఁగోరెదు నృపాలకులచంద్రా.

ఇంతన్యాయ మెందైనఁగలదా? విడువరాని ప్రాణమే విడుచుట కొప్పువాఁడ వింక నన్నవలీలగా విడువఁగలవుగదా? ఇంక నే నేల యుందుండవలయు.

రుక్మా—(కోపమున) తరుణీ! అప్పుడే చీఁకటివడియె. నేను హరిభజన మొనర్ప వలయు. ఇంకఁజాలు నీ మోహప్రసంగము, ఇంతజ్ఞానమా? భగవద్విషయమున భక్తిగలవారి నెట్లయిన నింకింత భక్తి వెలయునట్లు చేయుటమాని చెడుమార్గమునకుఁ ద్రిప్పఁ జూచుట పాడియా? ఇంకూరకుండుము. నీమాట జవదాఁటువాఁడఁ గానని నేనొనర్చిన ప్రతిజ్ఞ కర్థమిదికాదు.

మోహి—(స్వగతము) ఆహా! నేఁ గడుదూరము పోవనిచ్చితి. ఈవిభునెడ నాకుఁ గల మోహ మగ్గలముగదా? ఎట్లు మానిపోవఁజాలుదు? (లేవఁబోవ).

రుక్మా—ఏమి లేచెదవు? (చేయివట్టి నిలిపి) నీవును నాతోఁగూడ నేకాదశీ వ్రతము నాచరింపుమా? పోయి స్నాన మొనర్చిరమ్ము. భగవద్ధ్యాన మొనర్తము.

(యవనికపడును.)

—: చతుర్థాఙ్కము సమాప్తము :—

———:O:———

శ్రీ

మోహినీ రుక్మాంగద నాటకము.

:o:

పఞ్చమాఙ్కము-ప్రథమరంగము.

o

పర్వతసానుదేశము.

[ప్ర: రంభ-ఊర్వశి-మేనక-తిలోత్తమ.]

రంభ—చెలులారా! కొంచమైనను దాక్షిణ్యముచూపక మనము బుద్ధిచెప్పవలయును.

ఊర్వశి—రానిమ్ము. దానిఁబట్టిన దయ్యము నేవిడిపించెదను.

[ప్ర: మోహినిని బిలిచికొని వరూధిని.]

వరూ—అక్కలారా! ఇదిగో యీ మోహినిని బిలిచికొనివచ్చియున్నాను. రుక్మాంగదు నిద్రపుచ్చి వచ్చియున్నది.

(మోహిని యందఱికిని నమస్కరించును).

ఊర్వశి—చాలును నిలుపుము నీనమస్కారములు. నీ విక్కడినుండిపోయి యెన్నిదినము లైనది చెప్పుము? ఆశ్లీల తలపంచుకొని యున్నావు? ఏలపలుకకున్నావు?

రంభ—ఏమే మోహినీ! సిగ్గులేదా? చెప్పుము మూఁడు నెలలు కాలేదా?

మేనక—ఇంకనైన రుక్మాంగదుని పొందు తృప్తిడెనా-లేదా!

తిలో—అక్కడ నెవ్వరు విటులు దొరకక యిక్కడకుఁ బరుగెత్తివచ్చితివా? లేక నీ ముద్దుమోము చూచి నీపనియంతయు నేనే చేయుచు నీకు సెలవిచ్చితినా?

రంభ—కాదే మోహినీ! నీతలదన్నిన వాండ్రెందఱోయుండఁ బదిదినముల లోపల రుక్మాంగదు వ్రతము చెఱుపు యుక్తిశాలిను లెందఱోయుండ నేనే నీ కార్యము చేయుదునని ముందుఁబడి వచ్చితివే. ఇందులకా?

మేనక—దేవేంద్ర భోగముకంటె-సోమయాజుల భోగముకంటె-యుద్ధహత వీరుల భోగముకంటె రుక్మాంగదు భోగము నీకంత మెచ్చునకు వచ్చినదియా?

ఊర్వశి—దానితో నేమిమాటలే? ముద్దుముండ. పోదము రండు. దీని బిలుచుకొని

పోయి దేవేంద్రునకుఁ జెప్పి యిదియొనర్చిన యపరాధమునకుఁ గొన్నినాళ్లు యమ యాతనల కొప్పఁ జెప్పెదము.

మోహి—అక్కలారా! నను క్షమింపుఁడు. నిక్కముగా నాకు బుద్ధిమాంద్యము గలిగెను. ఇంక మసలను. ఇదే యిఁక మూఁడుదినములలోనే యేకాదశి గాఁగలదు. ఎట్లయినను కార్య సాధనము గలిగించుకొని వచ్చెద. నన్ను మన్నించి విడిచిపొండు.

ఊర్వశి—ఇంక నీమాటలపై మాకు నమ్మకము గలుగఁగలదా? ఆ రుక్మాంగదుఁ జూచిన వెంటనే నీ కెదలేచి అంగలార్పఁ గలవు నీకుఁ దగినది యమలోకమే! నీ వొనరింప నున్న కార్యమునకు వేఱొకరిని నియమింతముఁట లెమ్ము. కొన్నినాళ్లు నీవు యమ లోకమునందుండి వచ్చిన నీభోగాపేక్ష శాంతమగును.

మోహి—మీకు నమస్కరించి వేఁడికొందును. నామాటపైనఁ జూడుఁడు ఇన్నినా ళ్లనుండి నే మసలిన నేర మొప్పుకొందును. ఇంక మూఁడు నాళ్లకదా! నే గడువు గోరుట? అనుగ్రహించి నాకొసంగుఁడు.

మేనక—ఊర్వశీ! ఏమో మిక్కిలి చెప్పుకొనుచున్నది ఈమూఁడు దినములు గడువు నిత్తము. మోహినీ! ఈసారిమాత్రము నీవు కార్యసాధనము గావింపక కామోన్మా దము మాపితివా నిన్ను యమయాతనలకు నప్పగించుట నిశ్చయముగా మేమంద ఱము గలసి నికొసంగఁగల యవమానమును బాధలును నీ వూహించుకొనఁజాలవు.

రంభ—రంకుమొండి. మేమందఱము దీన వైకుంఠోత్సవమునఁ దనపని సహితము చేసి బాధపడుచుండఁగా సిగ్గులేక తానొక మానవుని ప్రక్కనఁ బరుండి యానందపడు చున్నది. దీనికేటికు నేఁ? ఈ మూఁడు దినములు విడిచిన సాధింపఁగలదనుకొంటివా? చెప్పనఁగొట్టఁ బిలుచుకొని పోవుదము మానవరూపిణిని రుక్మాంగద జయమునకై పంపుదము.

తిలో—(మోహినిఁ గాలదన్ని) అవును. దీనిం గృపఁజూడరాదు గడువేమిగడువు? దాని పిండము. ఈ మూఁడునెలలు పనిపాటలులేక సౌఖ్య మనుభవించినది యింక వచ్చునా? పోదము పిలుచుకొని దేవేంద్రు నొద్దను.

మోహి—(నమస్కరించి) అక్కలారా! నామాటనైనఁ జూడుఁడు. మూఁడు మా సములు బాధపడితిరిగదా? ఇంక మూఁడు దినములకేల కక్కసించెదరు. తప్పక కార్యసాధన మొనరించి మీబాధలు మాన్పెద.

ఊర్వ—చెలులారా! పోవనిండు. ఈ మూఁడు దినములలో నేమి చెడఁగలదు. మోహినీ! అందఱి పాదములు ముట్టి యింక రుక్మాంగదునిపై మరులునఁ గార్యహాని గావింపనని ప్రమాణము చేయుము.

మోహి—(అందఱి పాదములుముట్టి నమస్కరించి).

ఆ. వె. కోపగింపవలదు మీపాదములయాన
మూఁడునాళ్లలోన ముదముమీఱఁ
గార్యసాధనంబుఁ గావింతు మన్నింపుఁ
డరసితప్పులన్ని యక్కలార.

(ముందు యవనిక పడును.)

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

మోహిని పడకటిల్లు.

మోహిని పండుకొనియుండును.

[ప్ర: తిలోత్తమ.]

తిలో—(లేపి) మోహినీ! ఈ నాఁ డేకాదశి. రంభాదులగు మనవారు నిన్ను హెచ్చరించుటకై నన్ను బంపియున్నారు. అప్పుడే సాయంకాలము కావచ్చె. ఈరాత్రి లోపల నీవొనరింపఁదగిన కార్యము నొనరింపక పోయితివా తత్ఫలమును గుఱించి చెప్పఁ బనియే లేదుగదా? మహోత్సాహమున మేమందఱము విమానములపైనుండి నీకార్యము నిరీక్షించుచుందుమని వచింపుమనిరి. రేపు సాయంకాలమునకు ముందే నీవేతెంచి మమ్ముఁ గలిసికొనవలయునని చెప్పుమనిరి. హెచ్చరిక!

(నిష్క్రమించును).

[ప్ర: రుక్మాంగదుఁడు.]

రుక్మా—(స్వగతము) ఏమికారణమో తెలియకున్నది. హరిభజన మొనర్చుచు జాగరము సేయుటకై వచ్చుచుండిన మోహిని యీనాఁడు రాదయ్యె. పోయి విచారింతుఁగాక (మోహిని యొద్దకువచ్చి) మోహినీ! అదేల శయనించియున్నావు. పద్మనాభ దేవాలయమునకుఁ బోవలసి యున్నదిగదా? ఏకాదశినాఁడు పడకపై శయనింతువే? నీకేమి బాధకలిగె?

మోహి—మనోహరా! నాకుఁ గలిగియున్న బాధ యింతంతనఁజాలుదునా. అదితీర్ప నీ చే నున్నది.

రుక్మా—ఆహా! మోహినీ! నేఁడేమి క్రొత్తమాటవింటిని? నీకుబాధగలిగి నేతీర్ప సాధ్యమున్న యోచింపవలయునా? నీవింత యాజ్ఞాపించినఁ జాలుఁగదా!

మోహి—నాథా! నీవనుటకేమి. ఉపచారమునకిట్లాడెదవు గాక నిశ్చయముగా నీవొనరించుటకు సంశయింతువని బాధపడుచున్నాను.

రుక్మా—తరుణీరత్నమా! నీవిట్లన్న నేనేమన నేర్తును? నీయెడ నాకుఁగల పూర్ణమోహము నెంత సంశయించినట్టులయ్యె. అది యటుండుఁగాక. ఇష్టకామేశు సన్నిధానమున నీమాట యేదియున్నను జవదాఁటువాఁడఁ గానని ఘోరప్రమాణము నొనర్చితినే? దానినెట్లు మఱవసాధ్యము?

మోహి—మోహమునకేమి? ప్రశంసనీయమగు నీదక్షిణ నాయకత్వము నినుఁజేపట్టిన యందఱి యెడను నేకరీతిగా మోహ చాతుర్యమే గావించు. ఇంకఁ బ్రమాణమన్ననో పురుషులు రాజులును నగువారికి లక్ష్యముండఁగలదా? మీరెల్ల వారి జాతకములందును వైవాహికములందును ప్రాణవిత్తమానములభంగమందును జకితగోకులాగ్రజన్మగతులయందును బొంకినను నఘము పొందదని కుదుర్చుకొని యున్నారే? మీకు బొంకఁగూడని విషయమే లేదు. అన్నియు నిందులోనే యణఁగియున్నవి.

రుక్మా—దేవీ! ఇదియేమి యీనాఁడిట్లు పరీక్ష చేయసాగితివి. అప్పుడె పదిగడియల రాత్రియయ్యె. ఏకాదశీ పుణ్యకథ వేళ మీఱనయ్యె. చెప్పుము నీయభీష్టమైన దేమి? నాకు సాధ్యమున్న నవశ్యము నెఱవేర్చెద. దేవాలయమునకుఁ బోవు వేళయయ్యె.

మోహి—ఇప్పటికైన నిది ప్రమాణమేనా? నమ్మవచ్చునా?

రుక్మా—నమ్ముము నీయాన-నాయాన, యీయామేశునాన నెఱవేర్చెదను. ఎట్టి ఘనకార్యమైన నొనరింపఁ బ్రయత్నించెద.

మోహి—ఘనకార్యమొక్కటి కాదు. అఘటన మేమియులేదు, నాథా! చెఱకువిలుకాని బాధకు సహింపఁజాలక యన్యథా శరణముఁ గానక నిను వేఁడవలసి వచ్చియున్నది.

అనుబంధము 16.

రుక్మా—(చెవులు మూసికొని) హా! నారాయణ! నారాయణ! పాపము శాంతమగుఁగాక, పాపముశాంతమగుఁగాక. మోహినీ! ఇదేమి మొఱకుఁదనము? ఈనాఁ

దేకాదశి యగుట మఱచితివా? దినదినము కాలముగలదే? నేఁడును తీఱె ద్వాదశియుఁ బోనిమ్ము. ఇష్టవిధానమున ననంగ క్రీడలఁ దేలుదముగాక. తప్పాడతి ననుము. ఈమాట యుజ్జగింపుము.

మోహిని—ఆహా! దైవమా! నేనెంత నమ్మియుంటిని? ఇష్టకామేశు నాలయమున నాన యొనర్చినందున కిదిఫలమా? నిమిషమునకుముందు నాయభీష్టమెట్టిదైనను జెల్లింతునని వచించిన సత్యమున కిదిఫలమా? పనికిరాని యొక యేకాదశీ వ్రతమునకే యింత యసత్య మాడవలయునన్న నింక నాయభీష్టము నీవెట్లు చెల్లింపఁగలవు? ఎట్టి ప్రమాణ మొనర్చినను సత్యభాషణము నిలుపఁజాలవని నిన్ను సంశయించినది నిర్హేతుకము కాదుకదా? అయ్యో! నేనెంత నమ్మితిని! ఆ యిష్టకామేశుని దర్శించుకొను బుద్ధి నాకు నాఁడేల పొడమె? పొడమెఁగాక వచ్చినదాన నీరాజన్యు నేల చూచితి? చూచితిఁగాక నాకీ పృథివీపతిపై మోహము జనింపనేల? జనించినంత నే యూఁచుకొని నేసమ్మతింప నంటినే? ఆపట్టె పూర్ణముగాఁ గొనసఱకు సాధింపక యతని ప్రార్థన నియ్యకొంటినేల? ఇయ్యకొన్నను నామాట పాటించునని నమ్మితినేల? పురాణవరుల వృత్తాంతమంతయుఁ బూర్ణముగా నెఱిఁగియుండియు నీ భూవిభుఁడొనర్చిన ప్రమాణమును విశ్వసించితినేల? అకటా! ఎంత బేలనైతిని? ఎంత యాపదకు గుఱినైతిని. ఎంత క్రుంగిపోయితిని? సరివారిలో నెంత పలుచఁదనము దెచ్చుకొంటిని. ఎన్నియో యాగము లెన్నియో ఘనకార్యములు ప్రకటించిన మానవులకుఁగాక చిక్కని నాయట్టి యప్సరస యొకరాజ మాత్రునికి సశరీర సుఖమియ్యఁ దలపడి వచ్చినందునకు నాకుఁ దగిన శిక్షయేకదా? రాజేంద్రా! ఇంకానతిమ్ము. నీప్రమాణము నమ్మిన వివేక శూన్యతకు నాకుఁ దగినశిక్ష యొసంగితివి. నీపూర్వ జన్మమున నొనర్చిన తపఃఫలమున నీమాటలకు బేలుపోయి నీకిన్ని నాళ్లు చిక్కియుంటి. ఇంక నే వెడలిపోయెద. నీమాట నీకొప్పఁ జెప్పెద. మాయప్సరస్తరుణులకెల్ల నీయసాధు సత్యనియమము వచించి నాయొక్కదాని చేటువలన వారి నందఱి నిట్లు మోసపోవకుండ నొనర్చెద. (లేచును).

రుక్మాం—తరుణీజనవతంసమా! నీవిట్లాడుట పాడియా? నాల్గుమాసములనుండి ననుఁ బాలింపుచువచ్చితివే? ఒక్కనాఁడైన నాయెడ నపరాధమునకుఁ గారణముండెనే? మీఱరాని యేకాదశీ వ్రతముగాక, నీయభీష్టము చెల్లించకుందునే? నీకుఁ గన్నీ రేల కలిగె? నన్ను మన్నింపుము. నాయపరాధముల క్షమింపుము. ఇది నాకు సాధ్యము కానిపని. చూచితివా! నీకిట్టి ప్రణయకోపము కలిగినవేళ నిన్ను గౌఁగిలించుటకును, నీకన్నీరు ముద్దాడుటకును, నీచెక్కులంటి-చేతులంటి-చరణములంటి వేఁడుకొని యూఱడార్చుటను నీ యేకాదశీ వ్రతమే యభ్యంతర పఱచుచున్నదిగదా?

సీ. ఘనవేణి నీ చెక్కు గవనంటినా మోహ
మొగిఁ దెలుపంగ లేకున్నవాఁడ
వనజాయతాక్షి నీ ప్రణయకోపము దీఱ
నిన్ను గౌఁగిటఁ జేర్పకున్నవాఁడఁ
దరళాక్షి నీ మోహపరితాపమారని
కన్నీరు ముద్దాడకున్నవాఁడ
మానినీమణి నన్ను మన్నింపుమని కాళ్ల
నొరఁగి వేఁడఁగఁ జాలకున్నవాఁడ

గీ. వదలరాని యేకాదశీవ్రతముగాక
కారణంబొండు గలుగదు సారసాక్షి
బాసఁ జేసెద నింతైన మోసమెఱుఁగ
నన్ను మన్నింపవే మదనాగయాన.

మోహి—నరేంద్రా! నీవు గ, నీ యేకాదశియు సౌఖ్యముగా నుండుఁడు. నాకేల యింక నీ గొడవ? నీ వేకాదశినే పెండ్లి యాడితివి గాక, నా చెట్టపట్టితివా? ఎల్లను బోయెడిఁ గదా? నాకేమియుఁ గొదవ గలుగదు కాని నిను జూచిన, నత్యంతమగు దుఃఖము గలిగెను. భూరమణా! మీపూర్వికులు సత్యరక్షణమునకై యెన్నియో కార్యము లొనర్చిరి. తమప్రాణముల నైతమిచ్చిరి. లోకమున నెందఱు రాజులుండలేదు? ఎందఱు చక్రవర్తు లుండలేదు? ఎంతపాటుపడి, యెన్ని దుఃఖములకోర్చి, వారు సత్యధర్మమును రక్షించిరి. నీవు మూఢుఁడవై, యరకాసు చేయని యేకాదశివ్రతమునకని విడువరాని సత్యవ్రతము నని నేఁటికై విడిచెదవే యని పరితాప పడుచున్నదాన. ఇది రేఁగుబండ్లు కొనుటకు ముత్యములు పోసినట్లయ్యెఁ గదా? నీకర్మమునకు నేనేమి చేయుదాన? అసత్యపాపము నొప్పుకొంటివా? ప్రమాణభిక్ష కియ్యకొంటివా? వచింపుము కడమాట. నేఁబోయెద.

రుక్మాం—ఇది నా దుష్ప్రాప్తి యనవలయునా? లేక నీ దుశ్చరిత మనవలయునా? నా ప్రాణములైనఁ దృణప్రాయముగ మానుదుఁ గాక, యసత్యపాపమునకు నే నియ్యకొందునా?

మోహిని—మాటలాడితివి గాక, కార్యమున నేమి చూపితివి?

రుక్మాం—తరుణీ! ఇంకూరకుండుము. నాకుఁ గోపము వచ్చును. సభక్తితో నప్పయ్యమున విష్ణుసేవ యొనర్చుచుఁ దిరుగరాని మానసముతో నిశ్చలనిష్ఠ నేకాదశీ వ్రతము జరుపుచున్న

నాకు వ్రతభంగ మొనర్చురీతి నిట్టికోరిక గోరెదవా? అడివలదనిన నాకుసత్యభంగమా? చాలునీచాతుర్యము. నేనసత్యవాదినైన హరివాసరమున నీతో రమింప సత్యవ్రతుండగు పతినే కోరుకొనుము ఇంకనైననేమి?

మోహిని—రాజేంద్రా! నీసాహసమును, నీవాచాలత్వమును నెంతనవలెను. అసత్యమాడియు, నందునకుఁ గుందుటమాని నాపైననే తిరుగుబడి ప్రమాణములు సరకుగొనక, యసత్యముకాదని వాదించెదవే? ఇంకనాపై- నన్నే కోపగించెదవే? ఇదిజాణతనము కాదా? పోనిమ్ము. ఇదిప్రమాణమైనదియు నప్రమాణమైనదియు, దీర్చువారెవ్వరు లేకుందురా? అదితరువాత విచారింతమఁట. ఇప్పుడైనవచింపుము. నామాట యెట్టిదైనను, జవదాఁటనని స్వామికోవెలయందుఁ జేసినప్రమాణమును బట్టిసాధించెద. నేను నేఁ డేకాదశినైనను, నేమైనను నిన్ను విడువను,

రుక్మాం—మోహినీ! నావ్రతనైష్ఠికత నిన్ని దినములు మాచియు, నీ వెఱుఁగవైతివా. ఇదినాకుసాధ్యమగునా?

అనుబంధము 17.

కలసియున్న నా రాజ్యమంతయు నీకొసంగి యడవులఁ జేరుమనుము. నాభార్యలనెల్ల నీకు దాసులుగానొనర్చి యూడిగము చేయింపుము నాకుత్తుకనైనను, నాకొమారుకుత్తుకనైనను, ఖండించి నీయెదుటఁ బెట్టుమనుము. ఏదైననొనర్తుఁగాక, యీ వ్రతోపసంహారము మాత్రము నాచేతఁ గాదు.

మోహిని—నిక్కమా? ఇదితప్ప నీవింకేమైననునడిగిన నీయఁగలవా? ఇత్తువా? ఇదిగ్గునాఁ బ్రమాణవచనమేనా?

రుక్మాం—నీ వేప్రమాణము చేయుమన్నను జేసి తప్పక యొసంగుదును.

మోహిని—అట్లయినకానిమ్ము. నీవు నీకొడుకు తలకోసి యిచ్చెదనని వచించితివికదా? ఆకార్య మొనరింపుము.

రుక్మాం—హా! దైవమా! (అనిమూర్ఛిల్లును)

మోహిని—(రుక్మాంగదునకు శిశిరోపచారములు చేయుచు) రాజేంద్రా! రాజేంద్రా! అహా! ఎంతకార్యమాయెను. సేవకా!

[ప్ర: సేవకుఁడు.]

నీవీక్షణమునఁబోయి రాజుగారు మూర్ఛిల్లియున్నారనిచెప్పి తగినయౌషధములు తీసుకొని రాజవైద్యుని రమ్మనుము. అహా! నేనెంత క్రూరకృత్య మొనర్చితి. నామనోనాథునకెంత యాపదగలుగునట్లొనర్చితి. అచ్చరలలో నెందటోయుండిరి గదా! నేనేల యీవ్రతభంగ కార్యమునకుఁబూనితి.

[ప్ర: తిలోత్తమ (పైనుండివచ్చి)]

తిలో—మోహినీ! పైనుండి మేమంతయు వినుచున్నారము. మంచిమార్గముఁబట్టితివి. మన కార్య సాధనమునకు నిదియేసమయము. ఇదియేదారి. తిరిగితివా! పనితప్పును. భద్రము. భద్రముసుమా? (నిష్క్రమించును.)

[ప్ర: (శ్రీఘ్రగమనమున) రాజవైద్యుఁడు సంధ్యావళి-కోమల చంద్రకాంత-ధర్మాంగదుఁడు.]

సంధ్యా—అమ్మా! మోహినీదేవీ! ఏల యీరాజన్యున కీమూర్ఛగలిగె?

మోహిని—వైద్యచంద్రమా! ఏదేనిచికిత్సయొనర్పుము. తెలివిగలిగింపుము. అమ్మా సంధ్యావళీ! దాఁపనేలచెప్పెదను. నేనీరాజన్యు నొకస్వల్పకార్యమపేక్షించితి. అదితన యేకాదశీవ్రతమునకు భంగముకలిగించునని యొసఁగఁడయ్యె. నామాటమీఱఁ డని యతఁడొనర్చిన ప్రమాణమును నిర్బంధించితి ఏమన్ననుమానక తనకొడుకు కుత్తుక నైనఁగోసియిత్తుఁగాక యీకార్యము నేఁ జేయనని మనస్వియై నను గోపగించుకొని మాటాలాడె నేనును నీకొడుకు కుత్తుకయేకోసి యిమ్మంటి మూర్ఛిల్లియున్నాఁడు.

కోమల చంద్రి } ఓసి! దురాత్మురాలా! ఓసిగయ్యాళి ఇదెట్టికోరికయే? సుకుమారు కంఠ చ్ఛేదనమొనర్పుటకు రాజేంద్రుఁడెట్లోర్వఁగలఁడు ఇంతదౌరాత్మ్య మెందైన వింటిమే?

(వైద్యుఁ డుపచారము చేయఁగా రాజునకుఁ దెలివిగలిగి లేచి కూర్చుండును).

రుక్మాం—హా! మోహినీ! నాకెంతటిపిడుగుపాటు గలిగించితివి. సతీమణులారా! మీయువచ్చినదెంత సేపైనది? మోహినీ! నీక్రూరకృత్యము మానితిననుము. తప్పాడితి ననుము. నిర్బంధము మానుము. నాపైఁగరుణ రానిమ్ము.

సంధ్యా—మోహినీదేవీ! చేయరాని కార్యములు చేయుమనిపతిని నిర్బంధపెట్టుట పాతివ్రత్యమునకే భంగము కలిగించునదికదా?

సీ. కామినీమణికి మంగళసూత్రమేచాలు
శృంగారముల కెల్లఁ జెలువుచూప
ధవళలోచనకు నైదువతనంబె చాలు
వైభవంబుల కెల్ల వన్నెఁబెట్ట
నంబుజాననకుఁబుణ్యాంగనాత్వమే చాలు
రాజసంబుల కెల్లఁ దేజమొసఁగ
సతికి నాథుఁడు దృఢస్థితినుండుటేచాలు
భాగ్యలక్ష్ముల కెల్లఁ బ్రభఁదనర్ప

గీ. నెన్నిజన్మములందుఁ బద్మేక్షణాలకుఁ
బతిహితంబునకంటె శోభనముగలదె
యిహపరములిచ్చు హృదయేశుమహిమఁదెలియ
కధిపుమదినొవ్వఁజేయుట యుక్తమగునె

మోహిని—నీసదుపదేశము నాకు ననపేక్షితము. పాతివ్రత్యమంతయు నీవేయొసఁగిన దానవనుకొంటివో! రాజేంద్రా! ఏదైననొకటి నీవొనర్పకున్నఁ దీఱదు. వ్రతము మానెదవా? కొడుకుం జంపెదవా?

కోమల—నాథా! దీనికేలయిట్టియున్నతి? దీనిమాటజరుపకున్న జగత్ప్రళయము కాఁగలదా? తొలఁగింపుము నీయింటినుండి? ఇట్టిక్రూరచింతయొనర్చుదాని నాదరింపవచ్చునా?

చంద్రిక—ఇదికోరినకోరిక జరుపనేవలయుననంత నిర్బంధమేమి? ఎవతెయైనను, గొడుకుం జంపుమని నిర్బంధపెట్టుదుర్జాతి గలుగునే?

మోహిని—సవతులారా! మీకేమి కావరము హెచ్చినదా? నోటికడ్డులేక మాటలాడుచున్నారు? మిమ్మున్యాయము తీర్పఁడనియెవ్వరైనఁ బిలిచిరా? పిలువని పేరంటముగావచ్చి, కాలులువల్క సాగితిరా? ఊరకనాలుక బిగఁబట్టి పడి యుండుఁడు. మిమ్మెవ్వరునీతులడుగలేదు.

కోమల—వేశ్యా! ఇది నీకులము తప్పితముకాని నీతప్పితముకాదు కన్నవారిఁగలపి మోహా మన్నమాట మూలఁబెట్టి మనఁగలసామాన్యకు నక్రటికముగలదా? సదసద్వివేకము గలదా?

మోహిని—ఔసే! సిగ్గులేక పతియెదుటనే వేశ్యతోసరిగట్టుకొని నాట్యమొనర్చునట్లు మాటలాడితివే? నీవుప్రచ్ఛన్నవేశ్యవుగావా?

సంధ్యా—అమ్మలారా! మీరేలవాదించుకొనియెదరు. నిలువుఁడు.

మోహిని—రాజచంద్రా! నాకుఁ బ్రత్యుత్తరమిచ్చుటకుఁ జేతఁగాక నాసవతులఁగ్రమ్మించి నను దిట్టింపసాగితివా? నాకేమియువలదు. సత్యముజరుపలేక పోయితిననుము. మాటయిచ్చి తప్పితిననుము. ఆమాటాడుము. నాకింకేమియువలదు. ఇట్లే వెడలి పోయెద.

ధర్మాంగ—జనకా! నీవేలయోచించెదవు? వ్రతభంగమైన నాప్రాణమైనఁగదా మాపిన్న తల్లిమోహినీదేవికోరికొనుట? ఎన్నిదినములనుండియో, యాచరించుచుండిన యీ వ్రతముమానుటకగునా? చెప్పరానిదోషము సిద్ధించుఁగదా? ఇంకనాలోటకా? నీవేల యోచింతువు. క్షణభంగురమైన యీప్రాణమును వ్రతమునిలుపుటకై త్యజించి పరమ పావనమగు హరివాసరమునాఁడు నారాయణచరణసన్నిధికిఁ బోవనెంచుటకు, నాకు

జన్మజన్మాంతరగతపుణ్యఫలముకదా? అదియెట్లులభింపవలయును?, నేనంతసమునన్నుసం
జెందెద. నీవింకను యోచింపకుము. ఎత్తుము నీకరవాలము! నన్ను ఖండించి నాకుం బుణ్యగతి నొసంగి, వ్రతము స్థాపింపుము. మాతల్లులును నీవును సుఖముననున్న నాయట్టిపుత్రులు నీకెందఱో గలుగవచ్చు. సంశయింపకుము.

రుక్మాం—హా! దైవమా!

మోహిని—కుమారా! అరకాసు చేయని వ్రతమునకై, నీప్రాణములు పోఁగొట్టుకొన నుద్యమించితివా?

అనుబంధము 18.

ఇదెట్టి వివేకము?

సంధ్యా—రాజచంద్రా! ఈ మోహినీదేవిమాట యెట్టిదైనను, జవదాటనని ప్రమాణ మొసంగియుంటివి. ఏమి దైవప్రేరణమో యామె నీవు వ్రతభంగ మొనర్ప నభిలషించినది. దానికొప్పక నీకొడుకునైనఁ దలకోయుదు ననివచించితివి. అదియేపట్టుగా నామె నిర్బంధింపఁదొడఁగె నిందు ధర్మసూక్ష్మ మేదియు లేదు. నీవు సత్యము పరిపాలింపనే వలయు.

చ. తనువులు సోదరాప్తుతుదఁ దామరసాక్షుల శాశ్వతల్ గరుల్
ధనములు రాజ్యసౌఖ్యము వృథా సహజన్ములు బంధుమిత్రులున్
దనయులు మిథ్య యెంతయు ముదంబునఁ జేసిన ధర్మ మొక్కటే
మనుజవరేణ్య నిల్చునది మానవకోటికి నెల్లకాలమున్.

ఈకుమారుఁడును ధీరమానసమునఁ దానొప్పగించుకొను మ వ్రతమును గాపాడుమని నిండుయోచనతోఁ బలికె. కావున సత్యపాలనమునకై పుత్రమారణకృత్యమైనఁ జేయఁదగియేయున్నది. (ధర్మాంగదుని కౌఁగిలించి) తనూజా! నీవు గదా సత్పుత్రుఁడవు. పుణ్యదినమగు హరివాసరవ్రతము భంగములేకుండ నిలిపి పుణ్యలోకగతి వడయుటకు నీవుద్యమించితివి. ఇంతకంటె భాగ్యము కలదా? చిఱుతవాఁడవయ్యు జ్ఞానాధికత గలిగి తలిదండ్రులకింత ప్రీతియొనరుతువే! నీయట్టిసుతుఁగనుటచే, నేవీరమాతనైతి. ధన్యనైతి. అయిన నీకుఁ బెండ్లి మొదలగు కార్యములు గావించి, పెద్దవాఁడవై, కొడుకులఁ గాంచి సుఖించుచుండునది చూచి, యానందింపలేక పోయితినేయని యంతమాత్రము పొక్కుచున్నదాన. (కన్నీరునించి ముద్దాడును).

రుక్మాం—హా! దైవమా! నాకెట్టిపాపిష్ఠిఁ దెచ్చితివి.

ధర్మాంగ—జనకా! నీవుపాపకృత్యమని భంగి నిట్లు యోచింతువేల? లోకమున నెల్లధర్మములు సత్యమునకంటె నెక్కుడు కాదు? ఎన్నికష్టము లనుభవించియైనను, నెన్నికష్టములు

పడియైనను సత్యము కాపాడకున్న ఫలమేమి? నేనెన్నిదినములు బ్రతికినను హరిప్రీతిగాఁ బ్రాణము లొసంగునంత పుణ్యము నాకుఁ గలుగ నేర్చునే? జనకా! ఇంతైన నాలోచింపకుము. నిగ్రహముఁగలిగి సత్యము పాలించి, నన్ను వధించి నాకును మాపినతల్లికిని సంతసము నింపుము.

మోహిని—

క. కలిమికి రాజ్యవిభూతికి
నిల వ్రతములు సేయుటెల్ల నీగతిఁ జావన్
వలవదు ప్రాణము గల్గిన
బలుసాకులు దినియు నైన బ్రదుకఁగవచ్చున్.

చచ్చినపిదప నేటిసద్గతి? నీవు పసివాఁడవు. అరయ నేరవు. మేఘములనమ్మి చెఱువు నీటిని జల్లించుకొను వారుందురా?

ధర్మాంగ—మాతా! దేవవనితవై సర్వశాస్త్రములెఱిఁగిననీ వీమాట యాడవచ్చునా?

అనుబంధము 19.

జనకా! లెమ్ము.

మోహిని—సంధ్యావళీదేవీ! నీవైనను జెప్పుము.

కం. అర్కాస్తకంబును జేయని
హరివాసరమునకు నైన నిజాత్మజుఁ దునుమన్
గరవాలంబును బూనెడు
కరణి యినుప మొలకు మేడఁ గాల్చుట కాదే.

ఈ వ్రతము మిమ్ముద్ధరించునదేమి?

సంధ్యా—మమ్ముద్ధరించుటటుండనిమ్ము. ఆవ్రతము నీకొనర్పనక్కైననేమి? ఇంతదానిపైఁ బగఁబట్టితివి? ఈవ్రతము భంగపఱచుటకే నీవు కంకణముకట్టి యిందువచ్చినట్లు తోఁచుచున్నది. నాథా! వ్రతమును, సత్యమును రెండును నిలుపుము.

రుక్మాం—ఆహా! నాకిప్పుడు జ్ఞప్తికివచ్చె. ఈమోహిని వచ్చిన యెనిమిది పదిదినములకే, యేకాదశివచ్చె. ఆనాఁడు నన్నెంతో నిర్బంధపెట్టె. అప్పటికొకరీతిఁ జాలించి యిప్పుడింతనిక్కచ్చియొనర్పుటకుఁ బ్రారంభించియున్నది. ఇందేమోయున్నది. నాదుర్విధియే యీమార్గమున, నాకు వ్రతభంగము ఘటించి కీడెంచినట్లున్నది. కానిమ్ము మోహినీ! నీవూఱడిల్లుము. నేసత్యవాదినగుటయుఁ గాకుండుటయు నీవెఱుఁగఁగలవు. కుమారా! రమ్ము.

ధర్మాంగ—(చేతులుజోడించికొని తండ్రియొద్దకుఁబోయి నిలిచి) పరమేశా! నన్ను నీ సన్నిధికింగొమ్ము. మాతండ్రికట్టిపాపమును గలుగకుండ వ్రతస్థాపనము చేయింపుము. స్వామీ! ఇదె నమస్కరించువాఁడ. (నమస్కరించి) అమ్మలారా! మీరెల్ల ధైర్యము వహింపుఁడు. మీ పుత్రునికి సద్గతిగలుగనున్నదే యనియానందింపుఁడు.

అనుబంధము 20.

(బోరగిలఁబండఁగొనును.)

రుక్మాం—(ఖడ్గము చేబట్టిలేచి) రమారమణా! ఇదే నేఁబ్రతినచెల్లించువాఁడ వ్రతభంగమునకు మనసొప్పక యసత్యపాపమునకు గోసి, నాసుతుని ఖండించువాఁడ. ఇదెంత క్రూరకృత్యమైనను, సత్యభంగమునకంటె మించినది కాదని నమ్మి, యీ కార్యమొనర్పువాఁడ. పరమేశా! నాకు ధైర్యము ఘటిల్లఁజేయుము. తిరుగుఁబాటు జనించునట్లొనర్పకుము. నీపాదముల నే సభక్తితాత్పర్యమునఁ బూజించువాఁడనేని, నిశ్చలమానసమున నీకుఁ బ్రీతిగా నీయేకాదశీవ్రతము నే సలుపుదునేని, యెల్లవేళల నసత్యమన్నఁ గంటగించువాఁడనేని, మానసమున నెపుడును బరోపకారము చింతించువాఁడనేని, కృత్రిమవిధానము లేక నిక్కంపుదైవభక్తి కలవాఁడనేని, యనవరతము భూతదయ నాకుఁ గలదేని, వెలలేని నీయనుగ్రహము నేఁ బడసినవాఁడనేని, నాకేమియుఁ బాపము గలుగకుండ సత్యము నిలిపి వ్రతభంగము లేకుండ నను గాపాడుము (కత్తియెత్తి) ఆహా! హస్తమా! నీవు నాకెంతయుపయోగకారివై యున్నావు. హరిపాదసరోజపూజ యొనర్చుటకు నీవేకదా నాకాధారము? ఆశ్రితతృప్తిగా సర్వదానములొనర్చుటకు నీవేకదా మూలము? గోబ్రాహ్మణసంరక్షణార్థ మరినిధన మొనర్చుటకు నీవేకదా నాకుఁ దోడు? అతిగుణులఁ బెద్దల శుశ్రూషలొనర్చుటకు నీవేకదా నాకు సహాయము? నీతో నెన్ని తపములో, యెన్ని యజ్ఞములో, యెన్ని దేవపూజలో, యొనర్చి లేక లేక, పడసిన నాయేకపుత్రుని సంహారమొనరింపింతునని నే కలనైనఁ దలంపనైతిఁగదా? ఇప్పుడా కార్యమొనర్ప నంకించితిని ఇదియంతయు సత్యమునకై యొనర్చుట కావున నీవు శంకింపకుము. ఎన్నిదురవస్థలో, యెన్ని మనఃక్లేశములో, యెన్ని శరీరకష్టములకైన నోర్చి సత్యము పరిపాలింపవలయుఁగదా? ఆసత్యపరిపాలనానంద మేకపుత్రమరణదుఃఖమునకంటెను నూఱుమడుంగు లెక్కువయగుఁగదా? కానిమ్ము. నీపని యొనర్పుము. హృదయమా! నీవించుకైనఁ గళవళింపకుము. పూర్ణభావమున సత్యస్థాపనమునకై కడఁగుము. భ్రాంతిమై దారాపుత్రులని సంబంధము లేనివారియెడ మోహమునించి ప్రవర్తింతుముగాక ఇవియంతయుఁ గలలోని నటనములని యెఱుఁగఁజాలక యున్నాము. పుత్రుఁడెక్కడ? జనకుఁడెవ్వఁడు? ఒకరు నిలుచువారు కారు. సత్యమొక్కటియే నిలుచునది. సత్యమొక్కటియే ప్రజ్వలించి ప్రకాశించునది. ధర్మమొక్కటియే తోడమాపునది. కావున నీవింతైన వెనుదీయక నాచేత నీకార్యమొనరింపఁజేయుము.

కన్నులారా! మీరు నీరు నింపకుఁడు. జితేంద్రియత్వమున ధర్మస్థాపన మొనర్చుటకై యెట్టిసంకటములు నించుకార్యమయినఁ జేయఁగల సమయముగాని శోకమునకు సమయముకాదు. మనోహరైక పుత్రసంహార మొనర్చు కార్యమే మేమెట్లు చూడఁగలమని మీ రాలోచింపకుఁడు. నశ్వరమైన యైహికఫలము లభింపకున్న మానెఁగాక యీ కార్యమున ననశ్వరమైన యాముష్మికఫలముతప్పక లభింపనున్నది కావున మీరు జాగరూకతమై యశ్రునిర్బంధము లేక మాచి కార్యమొనర్పుఁడు, ఇదే యింకఁ గార్య మొనర్చెద. (ధ్యాన మొనర్చి భగవంతుని బేర్కొని) శ్రీహరీ! (అని యఱచి ఖడ్గ మెత్తును).

[పైనుండి ప్ర: విష్ణువు-లక్ష్మి.]

విష్ణు—ఆహా! రుక్మాంగదా! మెచ్చితి. మెచ్చితి. నిలువుము.

మ॥ అరరే మెచ్చితిమెచ్చితిఁ దలఁపఁగా నత్యద్భుతంబయ్యె నీ
చరితం బీగతిసద్వ్రతాచరణముఁ సాధించువారుందురే
కరుణఁ బూనక దానికై నిజసుతుఁ ఖండింప నుంకించితే
సరిమీ రెంగదసాహసోద్యమమికఁ జాలింపురుక్మాంగదా.

(అందఱు సాష్టాంగ నమస్కృతు లొనర్చెదరు)

విష్ణు—రుక్మాంగదా! నీమహిమ మసమానము ఎవరును నీయట్టి సనోదార్ఢ్యముగలవారుం డుటరిది. వ్రతమునకై యిన్ని నియమములు జరిపితివి; పైనిఁ బలినొసంగ నుద్యమించితివి మాయురే! నీయట్టి సత్యశీలుఁడున్నె? మీ యెల్లరయెడ నా కత్యంతానుగ్రహము గలిగె. కొన్ని దినములలో నిను నాలోకమునకుంగొని యున్నత పదవి యొసంగెద. ఏడేనిమిదేఁడుల బాలుఁడయ్యు నీకుమారుఁ డొనర్చిన యాత్మత్యాగ స్వీకార మెంతయుఁ గొండాడఁదగియున్నది. ఎబ్బది యేండ్లవారికైన నిట్టి తృణీకృత దేహత్వము సిద్ధించునా? ఇతఁడును బహు సంవత్సరములు రాజ్యమేలి నాయెడ కేతెంచి నీతో నుండఁగలవాఁడు. నీపట్టమహిషి సంధ్యావళి యుదారగుణమును నా పతిభక్తియు వ్రతభక్తియు సత్యాభిలాషమును నింకను గొండాడఁదగియున్నది. కాకున్న తనయొక పుత్రు-ముద్దుపట్టి నెనిమిదేఁడుల పాపనిదానికై పోకార్చుకొనుట కొప్పియుండునా? ఆమెకు సద్గతియే కలుఁగఁగలదు. ఈమోహినియు నొకకారణమున నీకు వ్రతభంగముకలిగించు నుద్దేశమున నిట్టిరూపిక చూపినదిగాక క్రూర మానసము వహించినదికాదు. నీసంసర్గము కలిగియుండుటఁజేసి యీతన్వికిఁ బుణ్యము లభింపవలసియే యున్నది. అమరవనితయై నందున నీచెలువకు నా లోకమునకు

సశరీరముగా వచ్చుట కొక్కొక్కవేళ లభించుఁగాన నీసంసర్గమున నీపుణ్యఃప్రాప్తి చే నొసంగెద. ఏకాదశీవ్రతము సాంతముగా జరిపినవారు ద్వాదశి పగటివేళ నిద్రించిన వారికిఁ దద్వ్రతఫలము లభింపకుండుఁగదా? ఆఫలమెల్ల నీ మోహినీ సతికి లభింప ననుగ్రహించెద. తన్మూలమున నాలోకమునకు నిరాటంకముగా వచ్చుటకును నప్పుడప్పుడు నాదర్శనము లభించుటకును స్వాతంత్ర్యము గలియుండుఁగాక. రాజేంద్రా! నీకు శుభమగుఁగాక.

అందఱు—(సాష్టాంగనమస్కార మొనర్చెదరు.)

లక్ష్మి— అనుబంధము 21.

రుక్మా—దండకము:—జయజయజయలోకనాథా! బుధారాధ్యవేధో నిలింపాదినాథాదివంద్యా-పరబ్రహ్మవీవే-జగత్కర్తవీవే-పరేశుండ వీవే-గిరీశుండవీవే-సురేశుండవీవే-దిగీశుండవీవే-జగత్సాక్షివీవే-త్రికాలుండవీవే-త్రిలోకుండవీవే-త్రిరూపుండవీవే-త్రివాచ్యుండవీవే-త్రివంద్యుండవీవే-త్రిదూరుండవీవే-చరాత్ముండవీవే-స్థిరాత్ముండవీవే-సమస్తప్రపంచంబులందున్న జంతుప్రకాండంబులందున్న తేజోవిలాసుండ వీవే-జగద్గర్భ నిన్నున్నుతింపంగ నేనెంతవాఁడన్, గుణంబెన్నఁజాలన్, విలోకింపఁజాలన్-నుతింపంగఁజాలన్-

రుక్మా—మునీశాన సందోహ ప్రేమావలోకా,
మోహి—ఘనశౌర్యచంచన్మహాధైర్యరేఖా,
సంధ్యా—సునిద్రోద్భవాధీశ దివ్యత్తురంగా,
చంద్ర—అనాయాస నిర్ధూతదైతేయసంఘా,
శోభ—ధనుర్మాత్తంస కాసమ్యాసిధ్యాతశార్ఙ్గా,
ధర్మ—మనోమాత్రసంసృష్టలోకప్రపంచా,
రుక్మా—మనోజ్ఞప్రకారాత్తమాయారభించా,
మోహి—దినాధీశమిత్రాది దేవేశపూజా,
సంధ్యా—జనాలోకదుర్గమ్య మహాత్మ్యజంఘా,
చంద్ర—అనాధారలోకాధికాధారవిజ్ఞా,

కోమ—దినేశానతేజోతిగమ్యప్రభేటా,
ధర్మ—అనూచానసేవావసన్నిలకంఠా,
రుక్మా—అనాధేయగర్భస్థబ్రహ్మాండభాండా,
మోహి—క్షణాగమ్యవృత్తిప్రకృష్టప్రగాఢా,
సంధ్యా—అనార్ద్రప్రధారావిరాజత్కృపాణా,
చంద్ర—సునిలా ధరత్రీ రమాసత్సమేతా,
కోమ—ఖనీభూతకారుణ్యభంగీసనాథా,
ధర్మ—అనాయత్తమాహాత్మ్య వేదాంతపాదా,
రుక్మా—సునాభీసరోజాతసంభూతవేధా,
మోహి—అనాఖ్యాతదుర్జ్ఞేయలీలావిధానా,
సంధా—సునామప్రభాజాలనిర్ధూతపాపా,
చంద్ర—సునాశీరచేతస్సరోజద్విరేఫా,
కోమ—సునాకద్విషత్కుంభిహర్యక్షశాబా,
ధర్మ—వినాయత్నసివృత్తసల్లోకగర్భా,
రుక్మా—సనాథప్రభోపేతవైకుంఠధామా,
మోహి—మనీషావిచారప్రనిర్దగ్ధమాయా,
సంధ్యా—వినీలాంచదుత్తుంగదీప్యచ్ఛరీరా,
చంద్ర—అనాదిప్రకారస్వసంబోధలీలా,
కోమ—సునారాయణా కేశవా వాసుదేవా,
ధర్మ—దినాధీశమధ్యప్రకాంతప్రకాశా,
రుక్మా—గుణాతీతవాఙ్మానసాతీతవేషా,
మోహి—ఘనానంతసానందశశ్వద్విలాసా,
సంధ్యా—మనోబుద్ధికర్మేంద్రియాతీతదేహా,
చంద్ర—వినాశప్రభాపూరకల్పాంతవేళా,
కోమ—సునిడాయతాకల్పచక్రప్రదక్షా,
ధర్మ—సురారాతిశిక్షా, సురేశానపక్షా,
రుక్మా—మదేభేంద్రరక్షా, సదాదివ్యమోక్షా, నమస్తే నమస్తేనమః

(మంగళం. యవనికపడును).

—: మోహినీ రుక్మాంగద నాటకము సమాప్తము :—

ఉత్తరరంగము.

—— :o: ——

[ఒకానొక నటుఁడు ప్రవేశించి]

ద్వి॥ అనఘాత్ములార రుక్మాంగదుచరితఁ
గనుఁగొన్న నాశ్చర్యకరమగుఁగాదె
ఘననిష్ఠ సలిపి యేకాశీవ్రతము
వనజాక్షుసత్కృపఁబడసె నీఘనుఁడు
నిత్యమహావ్రతనిష్ఠఁ జెన్నారి
సత్యవ్రతమునిల్పుసరణికై యకట
జగతీజనంబులాశ్చర్యంబుజెందఁ
దగఁగుమారునినైనఁ దలఁగోయఁగడఁగె
నెట్టిసత్యవ్రతంబిదిజనులార
పుట్టెఁజంపుటకోర్పుభంగియద్భుతము
ఏనిష్ఠయైన మహీజనుల్ జరుప
మానకయడరించు మహితమాయశము
ఎల్లనిష్ఠలలోన నిలసత్యనిష్ఠ
విల్లసిల్లెముకీర్తివెలయించుసుండి
అదియుండుఁగాక మహాజనులార
మదినెంచియొక్కసూక్ష్మమునింతకనుఁడు
సత్యవ్రతంబుల సరిలేనిమహిమ
స్తుత్యుఁడై యున్న యీక్షోణివిభునకుఁ
బట్టినైనఁ దెగించివధియింపఁగడఁగు
నిట్టిమహాపదకేమికారణమొ
మతినెంతచూచిన మఱివేఱులేదు
అతికృత్యమొక్కటేయగుఁగారణంబు
వడి "నతిసర్వత్రవర్జయేత్త" నెడి
నుడియింత తలఁపనెందునుదప్పనదియె

అక్కటమంచికార్యం బైనఁగాని
మిక్కిలిచేయుట మేలుగాదరయఁ

జెలువార నేకాదశీవ్రతం బెంత
వెలలేనిదని తాను వినియున్న నేమి

తానావ్రతముసల్పఁదగు నిందుభక్తిఁ
గాని లోకముపట్టుగా బలవంత

పెట్టంగఁదగునె యీనృత్తం బటన్న
నష్టనికష్టంబుగా నతినిష్ఠురమయ్యె

భావింపఁజనులకుఫలమయ్యెఁగాని
దేవవేశ్యలకు నెత్తినదుఃఖమయ్యె

నెంతమేలైననా నెవరికో కీడు
ఎంతకీడైననా నెవరికో మేలు

జాడగానటుమేలొసంగనికీడు
కీడొసంగనిమేలు క్షితినుండఁబోదు

మితిమీఱఁగీడైన మేలైనఁగాని
యతిమాత్రముగఁ జేయుటదివిరోధంబు

దాననేకాదె యీధరణీవరునకుఁ
గాననియెడనుండిఘనదుఃఖమడరె

హితమారజనులార యెన్నఁడుగాని
యతికార్యమొనరించుటదికీడుసుండి

విరిబోణులార సాధ్వీమణులార
యరయరే యిందుసంధ్యావళిచరిత

మిట్టిపతివ్రతలెందైనఁగలరె
యుట్టివిచారింప హరిణాక్షులార

తెలియంగనీసాధ్వీధీరగుణంబు
వెలయాలికిని నించెవెసనద్భుతంబు

తానింతవలదన్నఁదనపతిమోహి
నీనారిఁగలయుటనిలుచుచునుండెఁ

బాడిగాదంచునొప్పకుమన్నయుంచుఁ
దోడియాండ్రెల్ల నెంతో వేఁడికొనిరి
యొప్పులాడి నిజేశుఁ డొనరించువాంఛ
తప్పకతీర్చుటే తనధర్మమనుచు

ధీరమానసమునఁదీపారివిభుఁడు
కోరినవెలఁదాలిఁ గాంగ్రఁదేయకట
యిదియెంతసతిధర్మ మిదియెంతసుగుణ
మిదియెంతయుపకార మిదియెంతఖ్యాతి

యింతటిమాహాత్మ్యమెవయుటఁ జేసి
కాంతసంతసమారఁగాంచె శ్రీధరుని
మంచిపతివ్రతామహిమకు నెందు
నెంచిచూడఁగసాటియిలలేదటుండి

బహుసునేయుతులార బాలకులార
మహితంబుగాదె ధర్మాంగదుమహిమ
తనతండ్రిసత్యంబు తగనినిల్పుకొనుటకు
తనతలఁదెగఁగోయఁ దానొడంబడునె

యీపసిబాలునకెంతటిత్యాగ
మేపారునే యెందునింత వైరాగ్య
మహహాసుగుణ మహోదారతయెంత
రహిమించునాత్మతిరస్కారమెంత

విలసిల్లుసరిలేనిపితృభక్తియెంత
వెలలేనిపరమార్థవిజ్ఞానమెంత
యరుదారియున్నయాహరిభక్తియెంత
పరఁగినయుపకారపరతయదెంత

శీలమెంత మహార్థసిద్ధియదెంత
మేలెంత తత్త్వసమ్మితబుద్ధియెంత
బాలకులకునెల్లభక్తియటన్న
వాలారు పితృభక్తివరరాజభక్తి

ఘనసత్యభక్తియుఁగడుదేవభక్తి
దనరారనివియెకాదాభక్తులవని
కర్తలౌ బాలకశ్రేష్ఠులార
ధర్మాంగదుని మహోదారసద్గుణము

లెల్లఁజేకూఱనీకేదియసాధ్య
మెల్లందుఁగీర్తియునేపారుముదము
గలిగిభూజనులెల్లఁగనివిష్ణుఁబొగడ
నలఘుదేశక్షేమములరారుసుండి

———:o:———

అనుబంధములు.

———:0:———

అనుబంధములు.

1 యమ—రాగము-బిలహరి తాళము.

మేలుగానాకు-నను-కూలమెంత
గగ్గైనహా పోలఁగమటి-చాలసుఖము
లీలనించేఁగాదే-సఖా ‖పల్లవి‖
పొందుగామిత్రతతి-నందమూలఁజూడఁగా
నిందుగనర-విందనయను-చందమెందుపాడఁగా‖ ౧

2 అందఱు—రాగము-మోహన రూపక తాళము.

పాలనసేయవేయోకరి-వరదాకరుణాలవాల ‖పల్లవి‖
ఎనలేని-కరుణజూడు-మనిపిమముఁ-గాపాడు-మనుచువేడు
వారముశ్రీ-వనజభవా దినుతశౌరీ‖పాలన‖
సురజాలావనకరుణా-కరసుగుణామాధవనీ
చరణసారసములపూజలె-మరువకచే-సెదముదేవా‖పాలన‖

3 మోహినీ—రాగము-హిందూస్తాని బెహాగ్ ఏకతాళము.

వర-నీరజనేత్రకరుణింపవే-నానేరములనుమదిమన్నింపవే
మదిమన్నింపవే-దయనింపవే ‖పల్లవి‖
నీమదినెంతోయాదరము-న్నింపఁగనీవఁటుకుఁ బ్రేమ పెలంగఁగ
నాయెడఁ-బెంచితిమోహాముఁ‖వర-సామాజయానదయ
పోనాడకె-నను-నిమాడ్కి-సరగంటఁ-జూడఁగనేనెటు
కామబారికిని-దాళుదునే-హాకామినీ ‖వర‖
చాలుననాపైఁగోపమునీ-సమ్మతిఁజూపఁగదే
బాలరోనాయపరాధముఁ-వారకకావవె‖

వరళినాస్త్రీకముఖినే-నీదాసుఁడనీ-కేలంటికాలంటి
వేడెదఁగానను-బాలించికౌఁగిలియీఁగదవె నీలాలకా ‖౨‖

4 మోహిని—రాగము-బెహాగ్ ఏకతాళము.

నా-మోహన-రారానాకు-మోదము-నింప
నామోహనరారా-నాప్రాణేశ రారా నాకు ‖పల్లవి‖
తాళగలనె కడుదయతో-తగదేనన్గలసి
యేలరార-బాళిదీర-యిదెంత వింతచలమో
యెలానీ-కేలాగు-శ్రీలోల-తాళనురా
చాలఁగనె-బాలనురా నామోహన‖ ‖౧‖
చిన్నతనమున నెనియడ-జెలఁగినమోహమునఁ
జెన్నుమీఱి-యున్ననాఁడె-సిలుగుబెట్టఁదరమా
యున్నతి చెన్నారగ-నన్నేలక-యున్నావుగా
యెన్నాళ్ళునా-విన్నపము‖నామోహన‖ ‖౨‖

5 అందలు—రాగము-పీలు ఆదితాళము.

వాణీనాయక-వైభవదాయక
వరజగత్సృష్టివిధాయకా ‖పల్లవి‖
తుంగవిలాస-మంగళవేషా
సంగతసజ్జనపోషణా‖ ౧
శ్రీమహనీయా-ప్రేమామేయా
కామితఫలసంధాయకా‖ ౨
పాపవిభంగా-తపసంగా
దీపితహంసతురంగమా

6 బ్రహ్మ—రాగము-బిలహరి రూపకతాళము.

ఇందిరావిభుఁడు-నందననెడ
నందంబగు-చందముదయ-చెందెనుగా ‖పల్లవి‖

అనుబంధములు.

వనరుహాలోచనునకుఁదెలి
యనియోచననాకున్నదె
ఘనమగునను రాగముచేఁ
మనసారగ-నను జూచుట
కనికాదె-నినుపంపెను॥ఇంది॥ ౧

7 అప్పనసలు—రాగము-సురటి రూపకతాళము.

శారదామనోజ్ఞ-భృంగవారిజాననా॥
దేవపాలనందనా-శ్రీవరనందనా
పావనమౌనీంద్రవినుత-పాదపంకజా॥ ౧

8 అప్పదసలు—రాగము మాంఝీన్ రూపకతాళము.

ఆహాధాతమాకౌనే-కూర్చుండగా
మహాకష్టగతిగల్గె-నేమందుము॥
నిరంతరవైకుంఠ-గమనంబున
దురంతంబుగామాకు-దుఃఖంబగుచేఁ॥ ౧
పగల్ రాత్రియెడలేని-నాట్యంబునఁ
దిగంబారె-బల్లమెల్లనేట్లోరుము॥ ౨
గతులోప్పెనిదియేమియేకాదశీ
వ్రతంబయ్యెయో-యెంతవర్ణింతుము॥

బ్రహ్మ—రాగము-కాంబోజి రూపకతాళము.

ఇదినాకుదరమే-తరుణీ
ఇంతటి-కార్యము-సాధ్యమెరమణీ॥
వింతగనను-నింతయడుగ-స్వాంతమునకు
చింతగదా-తలపఁగ-కాంతరో-యింతటి
వంతల-జింతిలి-మెంతకాల మింతదాళసంతోషమా॥

అనుబంధములు.

10 అప్సరసలు—కామకల్యాణి. ఆదితాళము.

మాకు-వారనిముదమలరారెను
చేకొనిసరసము-లాడుదము॥ ॥పల్లవి॥
విలాస-ములాయె-బలామ-నలాగిది॥
తరుణులకిదెయిా-వెరవునమదిలో
తెరసినముదమిం-పరయగగదిరే ॥
సురు-చిర-విధమున-గర-మరు-దగునగద॥మాకు॥ ౨
విలసితగతిమా-కలరెనుదగ-నేడలవిగనన
సొం-పలరెనుగదనే-భళి-భళి
విధమున-సలలిత-గతినిటు॥మాకు॥ 3

11 రాగము-కేదార. ఆదితాళము.

ఉక్మా—నాగవేణిరమణీ-తరుణీనమదయగనవే-మనుపవెుటు ॥పల్లవి॥
మోహి—భూమిపాలతిలకా-తగునే-పురుషులమనుచుం-
బలుకఁగనిటు ॥పల్లవి॥
ఉక్మా—నీ-వీకరణిందయఁగనవే వేకటకోటననునీ
నాకులపెట్టఁగఁదరుణీ-భీకరమదనుని-దాళనుసఖ॥ ౧
మోహి—భూ-మీవరచూడవలదెనే-దేవలతాంగినిగానా
నావిధమంతయుఁగనకే-యీావగనీమదిఁదలపోయవె॥ ౧
ఉక్మా—లేమనీవెల-లేనిరూపము-నామనంబున-నిల్చెగా
ప్రేమతో-విన్నపం-బెన్నుచు-కాముబారిదోలంగగా॥ ౨
మోహి—ధారుణీధవనీకు-జెల్లునే-తారతమ్యముచూడక
వారకీ-దారిదే-వాంగనగ-గోరుసరసతధర్మమె॥ 3

12 రాగము-హిందుస్తాని జంజాటి ఏకతాళము.

ఉక్మా—వరసరోజనయనా-మరాళసుందరగమనా
ఇదికరాళగతితలపఁగదే॥ ॥పల్లవి॥

అనుబంధములు.

మోహి—వర-ధరాధిరమణా-సరోజదళసమవదనా
నిను-వరింపగలదే-దడయగదె॥ ॥పల్లవి॥
రుక్మా—కడు-గృపాపరతమన్నింపవే-వర-జపాకు
సుమసామ్యాధరా-నాపైన-గోపము-మానవె కామినీ॥ ౧
మోహి—నామనోరమణాయిటులడయక-గను-వినోదమని
మదిగనక-జానార-నీనారిగా-నెంచినిల్వవే॥ ౧

13 కోమల— రాగము-చక్రవాకము త్రిపుటతాళము.

మనసునదయలేక-వనజాక్షియిట్లుచేసెనేడు
మనుజేసుకొన్నదయ్యో-ఘనపాపకర్మమాయెగా వె॥ పల్లవి॥
వెరతారనిట్టిరీతి-ధరలోననెందునైన-విన్నారమె
తరళాక్షిపైననేడు-దయజూపనౌనెనికుకాంతామణి ౧

14 సంధ్యా— రాగము-ధన్యాసి ఆదితాళము.

పరికింపరే-విరిబోడులారా
ధరణీశవరుని-నిరసింపనౌనె
తరళాక్షులారా-తరమానె-విభుగలపగ॥ ॥పల్లవి॥
మననాథుడింత-మదినొచ్చెనేని
వనజాక్షులారా-తనవున్ననేమిఫలము॥ ౧

15 రాగము-కాంబోజి ఏకతాళము.

సంధ్యా—మోహినీసతీ-మోదంబగునీచరితకు॥ ॥పల్లవి॥
మోహి—మానినీమణీ-నానేరము-కరుణింపవే॥ ॥పల్లవి॥
సంధ్యా—నీ-కరుణా-లో-కమునకు-మా-కొదువల్
షోకార్చితిగదకామిని॥మోహిని॥ ౧
మోహి—భామినిరో-నీ-మహిమల్ నా-మదిలో
నేమంచునుగొనియాడుదు॥మానిని॥ ౧

అనుబంధములు.

సంధ్యా—ఎంతో-దయగలుగఁ-కాంతో-మముమనుపఁ

వింతో-ఘనగతిగా-సంతోషముమదిలోఁ జెందితిమిటు॥ ౨

మోహి—బాలా-నీమహిమల్ -చాలా-ఘనములుగా

పేలా-ననుబొగడఁ-మేలా-పలుకగనీవిధమున॥ ౨

సంధ్యా—సా-రసదళసమనయనా-రజనిపవదనా

బిసరుహనేత్రా-యసమముగాదే యసుగుల-బెంపఁ

నీదయనిటు॥మోహినీ॥ 3

మోహి—కా-మినిననుదయగనుమా-మనవినివినుమా

ఘనమగునేరం-బౌనరెనునాకుఁ-గొనకొనివేగఁ-

వచ్చితినిటు॥ 3

16 మోహి—రాగము-సీలు ఏకతాళము.

భూరమణా-రతిగోరుదాన॥ ॥పల్లవి॥

వాడిశరమ్ముల-వంచననేయుచున్నాము

బ్రదుకఁగా-నీవుమారుఁడు॥ ౧

17 రాగము-కాంబోజి ఏకతాళము.

రుక్మాం—మానగఁజాలుదునే-నాగవేణీ

కానకవిమలై-కాదశివ్రతము॥ ॥పల్లవి॥

మోహి—తాళఁగజాలుదునే-ప్రాణనాథా

చాలునేకాదశి-యేలుమురమణా॥ ॥పల్లవి॥

రుక్మాం—కీడును మేలును-జూడకయాలాగున

వేడగనీకును-బాడియెరమణీ ౧

మోహి—మంచియొచెడ్డయొ-మించెనుమోహము

ఎంచివదలగా-వంచనగాదె॥ ౧

18 రాగము-జంజూటి తాళము.

మోహి—కుమార్హా-యిదేలయీచరిత

చూడవే-చూడవే-ప్రమాదగుఁ ॥పల్లవి॥

అనుబంధములు.

ధర్మ—అసారం-బిదెంతయీతనువు-తల్లిరో
తల్లిరో-తల్లిరో-అసత్యముగుత-అసత్యమేసెలుగుచ ||పల్లవి||
మోహి—ప్రాణంబులని-పగిదిం బాయ
నానందంబగునో కో-కుమారా||
ధర్మ—శ్రీహరివాసర-సిద్ధితలపనీ
దేహంబెక్కువయే-యసారం||కుమారా||
మోహి—ఏకాదశియన-యెంతటిదయ్యా
పోకార్పంగనసువుల్ -కుమారా||

19 ధర్మ—రాగము-నాగసావేరి ఆది తాళము.

ఈమాటదగదుగనే-జననిరో
భూమిధర్మములువలదే-కడు-బ్రేమ
నించుచునుగనుమా|| ||పల్లవి||
ఈకాయంబదియెంత-జననిరో
హింతప్పుచూచికనుమా-నాకు
నీ-స్మృతియే భాగ్యము ౧
ఘనమగుపుణ్యముగలుగుచ
జనకుని-కనృతముకొలగంగఁజేయఁగ
తనువునుగణనము సేయక||

20 ధర్మ—రాగము-ఆనందభైరవి ఏక తాళము.

హరినారాయణ-మాధవశౌరి
సురనాథాదర-చక్రిమురారీ|| ||పల్లవి||
గరుడాంచితబహురమ్యతురంగా ౧
పరిపాలిత-సారంగమురారీ||

21 లక్ష్మి—రాగము-కమాచు ఆది తాళము.

అహహలాలక-మెచ్చితిక|| ||పల్లవి||
భళి-భళియనరె-సంధ్యావళిధరణి|| ||అను||
నిమగని-నేమమును-బ్రేమగని-క్షేమతము
వేమారుమెచ్చితి-భామామణిరో|| ౧
భామిని-నీరమణు-ధీరమతి-నారయుచు
బ్రేమమునించితి-భామామణిరో|| ౨

———:౦:———

[illegible]

పాదుకాపట్టాభిషేకము

పాంచాలిస్వయంవరం

విషాదసారంగధర

సావిత్రీచిత్రాశ్వము

ప్రమీలార్జునీయము

చిత్రనళీయము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]